

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

9-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 159, పేజీలు : 10+4 వెల : 8.00


**కేదార్‌నాథ్‌లో ఇక మొబైల్స్ బంద్** 5లో

**అలసిపోను.. వెనకడుగు వేయను: శరద్ పవార్**



శనివారం హన్మకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి గడ్కరీ, కిషన్ రెడ్డి ఉన్నారు.

# కెసిఆర్‌పై 'నిఘా' గురి

## ● తొమ్మిదేళ్లుగా నియంత పాలనలో మగ్గుతున్న తెలంగాణ ● బిఆర్‌ఎస్, కాంగ్రెస్ జూటా పార్టీలు ● దళితులకు మూడెకరాల భూమి ఏదీ? ● రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ ఇళ్లు.. అన్నీ హుళక్కి ● వరంగల్లు విజయోత్సవ సంకల్ప సభలో ప్రధాని మోడీ

**హన్మకొండ, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు గురిపెట్టాయని ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. చేసిన స్కాంల నుండి బయటపడేందుకే కెసిఆర్ కొత్త నాటకాలను తెరపైకి తెస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతిపై తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ పర్యటనలో భాగంగా శనివారం హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభ వేదికగా రూ.6100 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని అనంతరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో కెసిఆర్ టార్గెట్‌గా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మోడీని తిట్టడం.. కుటుంబ పార్టీని పోషించడం.. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడం.. రాష్ట్రాన్ని అవినీతిలో కూరుకుపోయేలా చేయడమే నాలుగు ప్రధాన పనులని విమర్శించారు. దేశంలో అందరికంటే అతిపెద్ద అవినీతి సర్కార్ కెసిఆర్‌దేనని దుయ్యబట్టారు. తెలంగాణలో ఆరంభమైన బిఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతి ఢిల్లీ వరకు చేరిందన్న ఆయన అందుకే కేంద్ర నిఘా సంస్థలు తెలంగాణపై గురిపెట్టాయని అన్నారు.

చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన వీరవనితలు సమ్మక్క, సారక్కలు ఏలిన, కాకతీయ వంశీయులైన రాణిరుద్రమదేవి పరిపాలించిన ప్రాంతాన్ని సందర్శించడం గొప్పవరంగా ఆ అవకాశాన్ని కల్పించిన ఓరుగల్లు ప్రజానీకానికి మొదటగా అభినందనలు తెలుపుతున్నానని ప్రధాని మోడీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను ప్రస్తుత బిఆర్‌ఎస్ పార్టీ విస్మరించిందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం దగా చేసిందని, కేసీఆర్ తన కుటుంబానికి మాత్రం ఉపాధి కల్పించుకున్నారని ఎద్దేవా చేశారు. మిగులు రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ ≫2



శనివారం హర్యానాలోని సోనిపట్‌లో దుక్కిదున్ని నాట్లువేస్తున్న రాహుల్ 2లో

## ట్రాక్టర్‌తో దుక్కి దున్ని.. నాట్లు వేసిన రాహుల్

# వచ్చేది కురుక్షేత్ర యుద్ధమే



శనివారం కళ్యాణదుర్గంలో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నగదును జమచేస్తున్న సిఎం జగన్

## ప్రజలంతా సైనికులు కావాలి

## ప్రపంచానికే ఆదర్శంగా ఆర్‌బికెల రూపకల్పన

## రైతు సంక్షేమమే సర్కార్ లక్ష్యం

## వైఎస్సార్ రైతు దినోత్సవ సభలో సిఎం జగన్

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో :** రానున్నది మహాకురుక్షేత్ర సంగ్రామం అని మీ బిడ్డమీకు మేలు చేసిఉంటే సైనికుల్లా మీరే అండగా నిలబడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్‌ఆర్ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలో నిర్వహించిన వైఎస్‌ఆర్ రైతు దినోత్సవంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శనివారం పాల్గొన్నారు. తొలుత వేదికపై దివంగత నేత వైఎస్‌ఆర్ విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతులందరికీ మేలు చేయాలన్నదే వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానం అన్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రైతుల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. నాన్న గుర్తుకువస్తే రైతులు గుర్తుకు వస్తారని, ఉచిత విద్యుత్ గుర్తుకు వస్తుందని, జలయజ్ఞం గుర్తుకు వస్తుందని, ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇళ్ల నిర్మాణాలు వంటి ప్రతి పథకంలోనూ మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గుర్తుకు వస్తారన్నారు. దివంగతనేత వైఎస్‌ఆర్ భౌతికంగా లేకున్నప్పటికీ ఆయన కొనసాగించిన సంక్షేమ పథకాలు ఎప్పటికీ ప్రజలు మర్చిపోరని, మహానేత జ్ఞాపకార్థమై నేడు అనేక పథకాలకు వైఎస్‌ఆర్ పేరును పెడుతున్నామన్నారు. రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో ఏ సీజన్‌లో నష్టపోయిన పంటలకు ఆసీజన్‌లోనే భీమాపరిహారాన్ని అందిస్తున్నామన్నారు. గత ఏడాది నష్టపోయిన పంటకు నేడు రూ.1117 కోట్లు భీమా పరిహారాన్ని 10.2 లక్షల మంది రైతులకు అందించడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా గతనాలుగేళ్లలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీపాలనలో మీబిడ్డ రూ.7802 కోట్లు రైతుసంక్షేమానికిభీమాను అందిస్తే.. ≫6

# సంక్షేమానికి ప్రతిరూపం వైఎస్

## సిఎం జగన్‌లో ప్రజలు వైఎస్‌ను చూస్తున్నారు..

## రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ 74వ జయంతి వేడుకలు

## డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించిన కార్యకర్తలు



శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సభలో ప్రసంగిస్తున్న సజ్జల

**విజయవాడ, జులై8, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం జగన్‌లో రాష్ట్ర ప్రజలు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని చూసుకుంటున్నారన్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. తండ్రి ఆశించిన ప్రజాసంక్షేమాన్ని సిఎం జగన్ అమలుచేస్తున్నారన్నారు. సంక్షేమానికి పర్యాయపదంగా నిలిచిన నాయకుడు దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి అన్నారు. తెలుగు ప్రజలకు ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు.ఉభయ తెలుగురాష్ట్రాల చరిత్రలో నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ప్రజల మధ్య నుంచి వచ్చిన నాయకునిగా రాబోయే తరాలుకూడా వైఎస్సార్‌స్మరించుకుంటూనే ఉంటారన్నారు. ఆయన హయాంలో రైతులకు అనేక సంక్షేమ ఫలాలు అందాయి. రైతులకు వ్యవసాయాన్ని పండుగ చేసిన మహానేత వైయస్‌ఆర్. వైయస్‌ఆర్ జయంతిని రైతు దినోత్సవంగా సిఎం జగన్ ప్రకటించారన్నారు.తండ్రి స్ఫూర్తితోనే సిఎం జగన్ రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారన్నారు.

గత నాలుగేళ్ల సిఎం జగన్ తన పరిపాలనలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు.ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సిఎం జగన్ పాలనకు నిదర్శనంగా జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పూర్తి సంతృప్తి స్థాయిలో ఉన్నారన్నారు. సిఎం జగన్ పరిపాలనను ప్రకృతి కూడా దీవించడంతో సకాలంలో వర్షాలు పడుతున్నాయి. దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మెరుగ నాగర్జున, ఎంపీ నందిగం సురేష్,శాసనమండలి చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు తదితరులతోకలిసి భారీకేక్‌ను కట్ చేసారు.అనంతరం ≫2



## రోజుకో ఘోరం ప్రతిచోట ప్రభుత్వ

# టెర్రరిజం

## ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం: చంద్రబాబు

**అమరావతి, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** బకాయిలు చెల్లించాలని కోరినందుకు ధర్మవరంకు చెందిన చేనేతల వర్గ వస్త్ర వ్యాపారులపై విజయవాడలో వైఎస్సార్సీ గూండాలు అమానుష దాడికి పాల్పడ్డారని, బాధితులను నగ్నంగా వీడియోలు తీసి వికృతానందం పొందరని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రోడ్డువేయమని డిప్యూటీ సిఎంను అడిగిన దానికి చిత్తూరు జిల్లాలో దళిత వర్గానికి చెందిన కానిస్టేబుల్‌పై కేసు పెట్టి, సస్పెండ్ చేశారన్నారు. ప్రకాశం జిల్లాలో పింఛన్ డబ్బు అడిగిన వితంతు మహిళపై కేసు పెట్టారన్నారు. రోజుకో ఘోరం, ప్రతి చోటా ప్రభుత్వ టెర్రరిజం ఇదీ రాష్ట్రంలో ≫2



# 10 నుంచి ఫీవర్ సర్వే

## డెంగ్యూ, మలేరియా, ఇతర విషజ్వరాల నియంత్రణకు చర్యలు: మంత్రి రజని

**విజయవాడ, జులై8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తరుణ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు.ఈ నెల 10 నుంచి ఫీవర్ సర్వే ప్రారంభించే విధంగా అధికార యంత్రంగాన్ని సంసిద్ధం చేసామన్నారు. డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల నియంత్రణకు ఇప్పటికి కార్యాచరణ చేపట్టామన్నారు. గతంలో జ్వరాలు ప్రబలిన ప్రాంతాలను హాట్‌స్పాట్లుగా గుర్తించి, నియంత్రణ చర్యలు ప్రాంభించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. రాష్ట్రంలో తరుణం(సీజన్) మారుతున్న పరిస్థితి అన్నారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో పారిశుధ్య నియంత్రణ చర్యలను తీసుకుంటామన్నారు.దోమలు నివారణకు ఫాగింగ్, దోమ తెరల పంపిణీ కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. మందుల కొరత రానీయకూడదన్నారు. డెంగీ, మలేరియా జ్వరాల నిర్ధారణ కిట్లు సబ్ ≫2

# జెసి, కేతిరెడ్డి మధ్య సవాళ్ల పర్వం

## తాడిపత్రిలో వేడెక్కిన వాతావరణం

## జెసి వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యేలు

**తాడిపత్రి,జులై8,ప్రభాతవార్త:** తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డిల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు తీవ్రస్థాయికి చేరుకోవడంతో వాతావరణం వేడెక్కింది. తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని ఉచిత పంట బీమా విషయంలోనూ, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని ఆహార్యం, శుభోదయం విషయంలోనూ జెసి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం విమర్శించడంతో వారిద్దరూ శనివారం ఘాటుగా స్పందించారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని పెన్నానది వంతెన సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భారీ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఎమ్మెల్యే అయినంత మాత్రాన వ్యవసాయం చేయకూడదని చట్టం లేదని, అందరి రైతుల్లాగా మా కుటుంబ సభ్యులకు కూడా పంటల బీమా మంజూరైందని ఆయన తెలిపారు. మార్కెట్ ధరలకు తక్కువకాకుండా తాము ఇతరులతో భూములు కొనుగోలు చేశామని, జెసి కుటుంబంలా ఇతరుల భూములను దౌర్జన్యంగా లాక్కునే సంస్కృతి మాది కాదని ఆయన అన్నారు. గత రెండు నెలలుగా జెసి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్సీ నాయకులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడని, తన వద్ద ఉన్న సాధారణ వ్యక్తులతో పనికిరాని విమర్శలు చేయిస్తూ తన ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. రాజకీయంగా తన ఉనికిని కోల్పోతున్నాననే భయంతో ఏది పడితే అది మాట్లాడుతున్నాడని, వ్యవసాయంపై నాకున్న మక్కువతోనే పండ్లతోటలను పెంచుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయంలేని జేసీకి ఎలా వ్యవసాయం చేయాలో నేర్పిస్తానని, ప్రజలపై పడి దోచుకుంటూ, వారిని మభ్యపెడుతూ మళ్లీ అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నాడని ఎద్దేవా చేశారు. మున్సిపల్ అభివృద్ధికి తాము పనిచేస్తుంటే అడ్డుకునేది జెసియేనని, పోలీసు అధికారులను ఎదిరించే బెదిరించే సంస్కృతి జెసిదేనని ఎమ్మెల్యే విమర్శించారు. దమ్ముంటే నీవు గాని, నీకు చెందిన వ్యక్తులు గాని నా తోటలో అడుగుపెట్టి చూడాలని, వైఎస్ జగన్ పెట్టిన బిక్షగా భావిస్తున్న ఎమ్మెల్యే పదవి లేకపోతే నీ కారుకూతలకు తాడిపత్రి వీధుల్లో మెట్టుతో కొడుతూ తిప్పేవాడినని ఎమ్మెల్యే ఘాటుగా మాట్లాడారు.

నేను పెద్దపప్పూరుకు వచ్చి ఒకసారి మాట్లాడితేనే ఏడుస్తున్నావ్, రెండోసారి వచ్చి మాట్లాడితే రక్తం కక్కుకొని చస్తావంటూ జెసి ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఘాటుగా విమర్శించారు.తన కటింగ్ గురించి, వాడే వాహనం గురించి మాట్లాడిన జెసిపై ఆయన తీవ్ర వ్యక్తిగత విమర్శలు గుప్పించారు. నడవడం చేతగాని జేసీకి రాజకీయాలు ఎందుకని, తాడిపత్రిని సంకనాకిచ్చిందని జెసినే కదా అని ఆయన విమర్శించారు.తాను విదేశాల్లో చదువుకున్నప్పుడు వెయిటర్‌గా పని చేశానంటూ తప్పుడు మాటలు మాట్లాడుతున్న జెసి తన కొడుకును విదేశాల్లో చదివిస్తున్నప్పుడు మసాజ్‌లు చేసేవాడా అంటూ వ్యంగంగా మాట్లాడారు. తెలంగాణా నుంచి వలసవచ్చిన జెసి కుటుంబం అడ్డదారుల్లో సంపాదించి ప్రజలను దోచుకున్నారని ఆయన విమర్శించారు. సిమెంట్ ఫ్యాక్టరీల వద్ద, గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద దోచుకొనే మీరా నన్ను విమర్శించేదని పేర్కొన్నారు.

## సోము వీర్రాజు సహా 10మందితో బిజెపి జాతీయ కార్యవర్గం 2లో


## వచ్చే ఎన్నికల్లో 'వారాహి' యాత్ర

# ప్రభావం అధికం

## జనసేన అధినేత పవన్

## నేటినుంచి మలివిడత యాత్ర

**విజయవాడ,జులై8,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలను తన వాదనతో ఏకీభవిస్తున్నారనే బలీయమైన నమ్మకం తనకుందని జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఆయన జనసేన ముఖ్యనేతలు,పార్టీ కీలక నేతలు, ముఖ్య కార్యకర్తలతోను, వారాహి యాత్రపై తన అవగాహన అంశాన్ని వెల్లడించారు. శనివారం పవన్ ఇక్కడి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సమీక్షించారు.ఈ సందర్భంగా పదేళ్లుగా మనం చేస్తున్న రాజకీయ పోరాటాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. మనచిత్తశుద్ధిని నమ్ముతున్నారన్నారు. అధికారంముఖ్యంగా మనం ఉద్యమించడం లేదు. ప్రజలు అధికారపార్టీ ట్రిక్కులకు, జిమ్మిక్కులకు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలు మన వాదన వింటున్నారు. తొలి విడత వారాహియాత్ర సార్వత్రిక ఎన్నికల్లో గట్టి ముద్ర వేస్తుందన్నారు. వారాహి యాత్రకోసం పడిన కష్టం వృథాకాదన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అదికార పార్టీ గట్టి ప్రతిఘటనను ఇస్తుందన్నారు. మలి విడుత యాత్రను కుడా ఇదే విధంగా పట్టుదలతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మనం ఎంత బలంగా ముందుకెళ్తే, రాష్ట్రానికి అంత మేలు జరుగుతుందన్నారు. ఈ నెల9వ తేది ఆదివారం నుంచి రెండో దశ వారాహి విజయయాత్ర ప్రారంభమవుతుంది. ఏలూరు నుంచి ఈ యాత్రను



ప్రారంభిస్తారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు ఏలూరులో పాత బస్‌స్టాండ్ అంబేద్కర్ కూడలిలో బహిరంసభ నిర్వహించనున్నారు.

10వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు ఏలూరు జనవాణి నిర్వహించనున్నారు.సాయంత్రం ఆరు గంటలకు ముఖ్యనాయకులు, వీర మహిళలతో పవన్ సమావేశం అవుతారు. 11వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు దెందులూరు నియోజక వర్గ ముఖ్యనాయకులు, వీరమహిళలతో జనసేనాని భేటీ అవుతారు. సాయంత్ర 5గంటలకు తాడేపల్లి గూడెం చేరుకుంటారు. 12వ తేదిన సాయంత్రం 5గంటలకు తాడేపల్లిగూడెంలో బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగిస్తారు.



శనివారం వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న సిఎం వైఎస్ జగన్

# తండ్రికి తనయుడి నివాళులు

## ఇడుపులపాయలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త :** తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం ఇడుపులపాయకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరుకున్నారు. ముందుగా హెలిప్యాడ్ వద్ద జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టరు విజయరామరాజు, జేసీ గణేష్ కుమార్, డీఐజీ సెంథిల్‌కుమార్, ఎస్పీ అన్బు రాజన్, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైఎస్ఆర్ సమాధి వద్దకు చేరుకున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి సమాధి వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. మౌనం పాటించి ప్రార్ధనలు చేశారు. అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వైఎస్ భారతి, వైఎస్ విజయమ్మ, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అలాగే ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు గోవిందురెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, పోతుల సునీత, రమేష్‌యాదవ్, ఎమ్మెల్యేలు రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ సుధ రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, డిప్యూటి మేయర్ జఖియాఖనం, ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టరు విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్, జేసీ గణేష్‌కుమార్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఇడుపులపాయలో సింహాద్రిపురం మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో సీఎం సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

# ఫీవర్ సర్వే

>> సెంటర్లు, విలేజీ,అర్బన్ క్లినిక్‌ల్లో అందు బాటులో ఉంచామన్నారు.పారిశుధ్యం విషయంలో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సమన్వ యంతో చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు.సురక్షిత మంచినీరు,వ్యక్తిగత పరిసరాల శుభ్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 15 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. ప్రజలకు అందుతున్న మంచినీరు విషయంలో ప్రత్యేక శ్రద్ద పెట్టామన్నారు. సురక్షిత మైన మంచినీరు ప్రజలకు అందించాలన్నారు. పంచాయతీల కార్యదర్శులతో వైఎస్సాఆర్ విలేజీ హెల్త్ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది కలిసి పని చేయాలన్నారు. ప్రజలు ఆరోగ్యం విషయంలో అందరు బాధ్యతగా ఉండా లని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖముఖ్యకార్యదర్శి మువ్వ తిరుమల కృష్ణప్రసాద్, కార్యదర్శి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌పై 'నిఘా' గురి

>>రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఉన్న గిరిజనులకు, దళితులను, బడుగు బలహీన వర్గాలను దగా చేశారన్నారు. ఎన్నికల సమయంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన మాట విస్మరించారని తెలిపారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టిస్తానన్న మాటలు నీటి మూటలయ్యాయని తెలిపారు. నిరుద్యోగులకు భృతి నెలకు మూడు వేల రూపాయలు ఇస్తానని నిరుద్యోగులను సైతం మోసం చేశారని కేసిఆర్‌పై నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు జుటా పార్టీలని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ సుదీర్ఘ పరిపాలనలో దేశం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉండేదని గత పది సంవత్సరాలుగా కేంద్రంలో తమ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రపంచ దేశాల్లో అతిపెద్ద ఐదవ ఆర్థిక శక్తిగా ఎదగడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అవినీతి లేని పరిపాలనను అందిస్తున్నామని తెలంగాణలో సైతం అవినీతి లేని పాలన కావాలంటే రాబోయే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరిస్తూ నిధులు మంజూరి చేస్తుంటే అట్టి నిధులు తామే ఇస్తున్నట్లు కేసిఆర్ ప్రభుత్వం మభ్య పెడుతున్నదన్నారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో అనుసంధానం చేస్తూ అనేక జాతీయ రహదారులను వేల కోట్ల రూపాయలతో నిర్మించామన్నారు. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు సౌకర్యవంతమైన నాలుగు లైన్ల రోడ్డలను నిర్మించడంతో ఇతర రాష్ట్రాలకు రవాణా ఎగుమతులు, దిగుమతులకు రహదారులు కేంద్రబిందువుగా నిలిచాయన్నారు. తెలంగాణ బిజెపి అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బిజెపి రాష్ట్ర అధ్యక్ష స్థానాన్ని ఇచ్చినందుకు మొదటగా ప్రధాని మోడి, కేంద్రపార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడానికి రాష్ట్ర నాయకుల సమన్వయం చేసుకొని తన శక్తివంచనలు లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కలుస్తాయని తాము ఏ పార్టీతో కలువబోమని స్పష్టం చేశారు.

## బిజెపి జాతీయ కార్యవర్గంలోకి సోము వీర్రాజు, బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై8:** బిజెపి అధిష్ఠానం నూతనంగా బిజెపి జాతీయ కార్యవర్గంలో 10 మంది నేతలకు చోటు కల్పించింది. ఎంపీ, తెలంగాణ బిజెపి మాజీ రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజులను జాతీయ కార్యవర్గంలోకి తీసుకుంది.వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ అధ్యక్షుడు సురేశ్ కశ్యప్, బిహార్ మాజీ అధ్యక్షుడు సంజయ్ జైశ్వాల్, చత్తీస్‌గఢ్ సీనియర్ నేత విష్ణుదేవ్ సాయి, పంజాబ్ మాజీ అధ్యక్షుడు అశ్విని శర్మ, జార్కండ్ మాజీ అధ్యక్షుడు దీపక్ ప్రకాశ్, రాజస్తాన్ సీనియర్ నాయకుడు కిరోడీ లాల్ మీనా, రాజస్థాన్ మాజీ అధ్యక్షుడు సతీష్ పూనియాలకు కూడా బిజెపి జాతీయ కార్యవర్గంలో చోటు లభించింది.

# ట్రాక్టర్‌తో దుక్కి దున్ని.. నాట్లు వేసిన రాహుల్

**సోనిపట్, జులై 8:** కాంగ్రెస్‌లో అగ్రనేత రాహుల్ గాంధీ రైతుగా మారారు. శనివారం ఉదయం హర్యానాలోని సోనిపట్‌లో ఆకస్మికంగా పర్యటించిన ఆయన, పొలంలోకి దిగి ట్రాక్టర్‌తో దుక్కిదున్నారు. నాట్లేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కాంగ్రెస్ తమ ట్విట్టర్ ఖాతాలో పంచుకోగా, ప్రస్తుతం ఇది వైరల్‌గా మారాయి. ఢిల్లీ నుంచి సిమ్లా వెళ్తున్న ఆయన మార్గమధ్యంలో సోనిపట్‌లో ఆగారు. బరోడా, మదీనాలోని పలు గ్రామాల్లో తిరిగిన ఆయన, పొలం పనుల్లో ఉన్న రైతులతో ముచ్చటించారు. ఆ తర్వాత పొలంలోకి దిగి ట్రాక్టర్ నడిపారు. రైతులతో కలిసి వరి నాట్లేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారత్ జోడో యాత్ర చేపట్టిన తర్వాత నుంచి రాహుల్ ఈ మధ్యకాలంలో అనేక రంగాలకు చెందిన ప్రజలతో మమేకమవుతున్నారు. ఇటీవల ఢిల్లీ-ఛండీగఢ్ హైవేపై ట్రక్కు నడిపి లారీ డ్రైవర్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఆయన, ఆ తర్వాత ఓ మెకానిక్ దుకాణంగా బండిని రిపేర్ చేస్తూ కనిపించారు. ఇటీవల అమెరికాలో పర్యటించిన సమయంలోనూ రాహుల్ ట్రక్కులో ప్రయాణించిన విషయం విదితమే.



శనివారం హరిద్వార్‌లో గంగా స్నానంకోసం అధికసంఖ్యలో వచ్చిన కన్వరియాలు

# దేశ రాజకీయాల్లో వైఎస్సార్సీ స్వతంత్రంగా ఉంటుంది

## ఇండిపెండెంట్‌గా ఉండే సిఎం జగన్ కేంద్రం నుంచి నిధులు తీసుకుని వస్తున్నారు:సజ్జల

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజకీయాల్లో తమ పార్టీ స్వతంత్రంగానే వ్యవహ రిస్తుందని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.సీఎం జగన్మోహన రెడ్డి తమ ప్రభుత్వం కేంద్రంతో సహకారించే వైఖరినే అవలంభిస్తుందని వెల్లడించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంతో తమ ప్రభుత్వం స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందన్నారు.పేదరికాన్ని నిర్మూలించే రీతిలో రా ష్ట్రాభివృద్ధి జరగాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.స్వతంత్రంగాను ఉంటూ కేంద్రంతో సీఎం జగన్ సఖ్యతను కలిగి ఉంటున్నా రన్నారు. చంద్రబాబు ఎన్ని కారుకూతలు కూసినా, సీఎం జగన్ కేంద్రంతో సమన్వయంతో ఉంటూ రాష్ట్రాభివృద్ధికి నిధులు తీసుకుని వస్తున్నారన్నారు. రాజకీయ విధానాల విషయంలో తమ పార్టీ వైఖరి తమకు ఉందన్నారు. ఎన్డీఏతో కలవాలని తెలుగు దేశం పార్టీ ఆరాటపడుతుందన్నారు. ఎన్డీఏ మీటింగ్‌కు టిడిపిని పిలుస్తారా?, చంద్రబాబు వెళ్తారా! అన్నది భారతీయ జనతాపార్టీకి, తెలుగు దేశం పార్టీకి సంబంధించిన విషయమన్నారు. అధికారం కోసమే కలిసే ప్రయత్నం చేస్తే ఆ కూటమికి రంగు,రుచి,వాసన ఉండదన్నారు. మోడీని ఇష్టం వచ్చినట్లు తిట్టిందీ చంద్రబాబునేని అన్నారు. బీజేపీకి "పార్టనర్‌గా ఉండి కుడా చంద్ర బాబు కేంద్రం నుంచి ఒక్కటి కుడా సాధించకు రాలేకపోయారన్నారు. జగన్ ఇండిపెండెంట్‌గా ఉండి కుడా కేంద్రం నుంచిఇ నిధులు తీసుకుని రాగలుగుతున్నారన్నారు.అవసరం అయినప్పుడు ఏ అంశంపైనైనా అభిప్రాయాలను నిర్భయంగా చెప్పగలుగుతున్నారన్నారు.

2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే చంద్రబాబు మళ్ళీ ఇప్పుడు వల్లె వేస్తున్నారన్నారు.ఆ హామీలు నేరవేర్చకుండా ప్రజలను ఆయన ఘోరంగా మోసం చేసిన విషయం స్పష్టమైందన్నారు.ప్రజలకు జ్ఞాపక శక్తి తకువని చంద్రబాబు అనుకుంటున్నారన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిత్వ హననం చేసిందే చంద్రబాబేనన్నారు. దుర్మార్గపు ఆలోచన లతో వ్యవహరించే నైజం చంద్రబాబు దన్నారు. పవన్ కల్యాణ్‌కుడా ఆతాను ముక్కేనన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:08/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 774281
2nd Prize Rs.7000/- 30143
3rd Prize Rs.3500/-
05181 08982 09013 12605 16560
21919 58339 62849 73331 78590
4th Prize Rs.200/-
0576 2689 3182 3828 7256 8138 8174
8959 9076 9639
5th Prize Rs.100/-
3410 5182 5849 7094 7696 7735 8611
9294 9546 9671
6th Prize Rs.50/-
0053 1314 2466 3936 6306 7784 9197
0092 1359 2572 4200 6347 7845 9349
0230 1547 2654 4256 6495 8008 9456
0244 1571 2746 4310 6571 8094 9507
0268 1619 2765 4468 6632 8115 9531
0446 1647 2915 4519 6850 8253 9577
0511 1692 3109 4549 6892 8255 9703
0531 1825 3130 4668 7128 8269 9746
0573 1838 3158 4786 7143 8449 9844
0666 1843 3179 5151 7235 8592 9890
0676 1943 3396 5337 7319 8715
0843 2021 3470 5705 7423 8849
0968 2050 3489 5977 7427 8919
1131 2062 3695 6009 7477 9120
1167 2260 3902 6243 7627 9146

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 132546
2nd Prize Rs.7000/- 49298
3rd Prize Rs.3500/-
03794 19102 35596 36110 36359
44002 49365 59866 67935 72951
4th Prize Rs.200/-
0318 0503 1039 1212 5278 6422 6994
7614 8828 9983
5th Prize Rs.100/-
0929 2879 4177 4560 5671 7104 8123
8634 8961 9092
6th Prize Rs.50/-
0082 1157 2473 4296 5873 6960 8765
0096 1323 2653 4297 5883 7171 8774
0106 1399 2671 4450 5951 7421 9058
0169 1636 2675 4628 6019 7430 9059
0188 1654 2804 4669 6064 7733 9261
0227 1660 2953 4860 6164 7936 9572
0338 1733 3250 4885 6168 7937 9683
0599 1743 3265 5245 6227 7946 9734
0664 1865 3430 5361 6364 8110 9851
0674 1895 3796 5384 6378 8113 9854
0881 1971 3891 5570 6382 8115
0927 2139 4048 5621 6411 8429
1004 2254 4065 5628 6429 8618
1008 2287 4112 5812 6437 8661
1124 2400 4145 5849 6459 8731

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:08/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 452138
2nd Prize Rs.7000/- 28473
3rd Prize Rs.3500/-
17170 21997 44637 47155 54122
57250 79640 82125 85285 94873
4th Prize Rs.200/-
2702 3135 3979 4170 5626 5983 6647
7000 7116 7357
5th Prize Rs.100/-
1445 1667 3895 6030 7864 8006 8056
8064 9164 9854
6th Prize Rs.50/-
0022 1753 2825 4756 5885 7269 9281
0065 1754 2993 4758 5929 7348 9326
0137 1839 3093 4799 6072 7391 9383
0206 1939 3115 4859 6114 7395 9514
0434 2024 3157 4892 6147 7440 9577
0465 2127 3559 5142 6231 7525 9628
0468 2229 3720 5200 6320 7776 9802
0575 2390 3729 5352 6325 7898 9831
0749 2437 3810 5401 6491 7933 9881
0991 2461 3858 5458 6512 7941 9888
1003 2562 3871 5636 6770 7995
1116 2587 3877 5743 6799 8181
1214 2591 3950 5755 6801 8316
1223 2769 4150 5760 7046 8395
1583 2790 4492 5792 7068 9049

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 539423
2nd Prize Rs.7000/- 55568
3rd Prize Rs.3500/-
02508 30525 37286 45991 58664
62458 70200 81716 93739 98263
4th Prize Rs.200/-
0987 3097 4111 4882 8090 8134 8558
8993 9199 9207
5th Prize Rs.100/-
1168 3784 4546 4680 5709 5769 7950
8408 8884 9523
6th Prize Rs.50/-
0028 1031 2873 4362 6002 7782 9253
0041 1080 2892 4696 6181 7802 9257
0059 1135 3091 4853 6319 7939 9266
0138 1240 3100 4855 6399 8027 9400
0155 1481 3131 4869 6411 8441 9431
0224 1611 3190 4959 6419 8590 9695
0274 1650 3230 4975 6702 8603 9781
0304 1765 3533 5080 6779 8914 9895
0633 1889 3787 5150 7127 8923 9953
0694 1919 3953 5388 7268 9032 9982
0734 1936 4033 5397 7517 9089
0745 2085 4039 5427 7539 9095
0751 2177 4044 5750 7586 9163
0878 2439 4101 5957 7602 9170
1021 2654 4191 5999 7748 9240

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:08/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 775779
2nd Prize Rs.7000/- 35082
3rd Prize Rs.3500/-
00390 12005 34415 37608 46711
70635 83496 91892 98450 98843
4th Prize Rs.200/-
0058 1698 2111 4239 4244 5466 5514
6172 8508 8639
5th Prize Rs.100/-
0275 0825 2084 2441 2565 5035 5426
6044 6646 6740
6th Prize Rs.50/-
0119 1305 2550 4274 5206 7252 8605
0374 1415 2586 4288 5429 7316 8653
0443 1569 2610 4300 5511 7329 8871
0587 1650 2651 4371 5674 7368 8916
0657 1730 2968 4394 5681 7615 9065
0737 1748 3383 4490 5915 7729 9103
0781 1791 3397 4583 5953 7837 9377
0784 1816 3410 4602 5982 7970 9418
0786 1843 3882 4658 6017 7983 9588
0898 1949 3902 4720 6143 8106 9737
0992 2037 3913 4887 6453 8132
1079 2041 3955 4943 6967 8169
1120 2079 4055 5016 7040 8259
1173 2165 4124 5055 7157 8390
1301 2180 4171 5125 7227 8457

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 256890
2nd Prize Rs.7000/- 22461
3rd Prize Rs.3500/-
13875 20399 21682 35143 38140
39710 45081 48679 66567 73722
4th Prize Rs.200/-
0066 1004 3771 4651 5229 5861 8410
8445 8753 9995
5th Prize Rs.100/-
0743 2046 2386 2776 3232 4162 7491
7968 8453 8711
6th Prize Rs.50/-
0060 1883 3149 5179 6958 7799 8890
0074 1947 3227 5335 7025 7991 8947
0265 2124 3262 5368 7058 8030 9134
0301 2125 3300 5432 7080 8174 9140
0811 2261 3541 5433 7093 8177 9204
0859 2295 3653 5751 7117 8316 9273
1123 2394 3672 5768 7265 8328 9696
1133 2641 3690 5899 7295 8401 9794
1138 2644 4039 5929 7528 8606 9860
1171 2692 4171 5933 7552 8607 9987
1248 2807 4323 5947 7571 8727
1276 2889 4400 5970 7652 8740
1339 2956 4850 6219 7721 8744
1451 3043 5033 6309 7723 8763
1644 3133 5077 6852 7757 8794

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:08/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 862208
2nd Prize Rs.7000/- 97067
3rd Prize Rs.3500/-
07960 17117 17694 21534 24416
25328 27842 29960 54188 57101
4th Prize Rs.200/-
0848 2285 2479 3464 4062 4265 4947
7000 7315 7872
5th Prize Rs.100/-
0037 0829 2862 3479 3853 4566 6331
8716 8854 9452
6th Prize Rs.50/-
0248 1609 2519 4039 5695 7462 9049
0281 1731 2646 4191 5759 7935 9061
0367 1850 2700 4231 5793 7999 9078
0462 1890 2739 4365 5936 8044 9409
0493 1970 2882 4498 6031 8121 9414
0791 1998 2893 4694 6060 8178 9455
0853 2034 3060 4744 6063 8211 9657
0874 2103 3119 4879 6246 8251 9790
0935 2254 3217 4890 6463 8341 9835
1045 2332 3515 4910 6563 8606 9865
1364 2339 3573 4928 6767 8622
1413 2450 3627 5470 6898 8676
1438 2481 3761 5474 7120 8702
1544 2517 3912 5478 7229 8796
1602 2518 3954 5626 7231 8979

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 178637
2nd Prize Rs.7000/- 93652
3rd Prize Rs.3500/-
10416 32371 38573 41897 46641
48701 54615 60452 61439 63434
4th Prize Rs.200/-
0406 0768 1070 1303 2893 2974 3933
6249 7001 8300
5th Prize Rs.100/-
1392 2183 3513 4411 4716 5168 7348
9592 9636 9789
6th Prize Rs.50/-
0117 2885 4251 5556 6948 8117 9126
0364 3079 4337 5626 7033 8127 9156
0370 3204 4389 5753 7076 8130 9224
0462 3339 4443 5877 7107 8139 9365
0559 3439 4510 5889 7283 8251 9385
0640 3460 4693 6169 7373 8370 9494
0888 3560 4784 6328 7453 8431 9496
1164 3749 4846 6345 7588 8443 9561
1203 3769 4967 6426 7594 8537 9741
1280 3805 5034 6472 7718 8596 9792
1671 3821 5181 6494 7812 8597
2053 3882 5276 6584 7850 8650
2817 3923 5314 6748 7906 8730
2825 4030 5325 6909 7950 8765
2834 4172 5447 6923 8073 9053

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:08/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 938295
2nd Prize Rs.7000/- 62303
3rd Prize Rs.3500/-
10893 27201 34990 39631 47234
74522 81565 83058 92674 94329
4th Prize Rs.200/-
1607 2179 2788 3165 4157 4556 4977
5193 5888 7142
5th Prize Rs.100/-
1562 1959 3370 3432 3459 3802 5922
5964 7978 9355
6th Prize Rs.50/-
0001 2004 3270 4805 6448 7512 9164
0048 2040 3405 5124 6452 7573 9214
0645 2060 3444 5241 6591 7633 9231
0798 2117 3518 5515 6680 7801 9304
0919 2385 3549 5577 6859 7834 9422
0979 2430 3648 5634 7006 7959 9501
1056 2468 3997 5714 7029 8087 9537
1138 2519 4133 5801 7067 8109 9597
1170 2569 4154 5867 7213 8226 9676
1180 2816 4231 5878 7228 8418 9966
1302 2873 4292 6009 7279 8456
1343 2952 4529 6051 7313 8650
1536 2967 4581 6091 7338 8961
1590 3100 4667 6202 7369 9037
1899 3186 4801 6228 7449 9120

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 938135
2nd Prize Rs.7000/- 57968
3rd Prize Rs.3500/-
07694 14149 21803 36981 41412
50106 63316 67555 69584 93383
4th Prize Rs.200/-
0088 0654 0778 1276 3465 5242 8161
8230 8836 9617
5th Prize Rs.100/-
1243 1371 5509 5546 6323 7668 7681
8535 8675 8904
6th Prize Rs.50/-
0058 1669 2245 3758 5788 6912 8442
0116 1686 2261 3788 5865 7074 8663
0128 1691 2444 3885 5924 7167 8713
0170 1730 2674 3946 6233 7177 8889
0208 1809 3048 4013 6283 7263 8939
0262 1826 3063 4190 6578 7327 9035
0569 1881 3077 4536 6593 7379 9326
0686 1894 3132 4552 6648 7618 9717
0799 1903 3161 4961 6653 7725 9769
0835 1948 3235 5002 6709 7801 9861
1052 1951 3303 5005 6741 7917
1232 1964 3438 5068 6746 7978
1314 2048 3519 5204 6803 8171
1595 2071 3588 5205 6805 8210
1601 2088 3697 5627 6806 8290

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:08/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 454610
2nd Prize Rs.7000/- 98961
3rd Prize Rs.3500/-
19656 21429 32327 32667 43862
65222 65741 76371 76817 87746
4th Prize Rs.200/-
1041 2279 3587 5383 6265 6396 6657
7661 8185 9020
5th Prize Rs.100/-
2653 2951 2963 4658 4810 6099 6601
8441 9111 9239
6th Prize Rs.50/-
0050 1413 2685 4813 6926 8238 9253
0137 1464 3227 4909 7161 8436 9415
0192 1551 3378 4928 7240 8526 9447
0208 1600 3513 5022 7328 8574 9538
0451 1624 3814 5162 7432 8625 9587
0587 1737 3856 5164 7480 8636 9644
0590 1759 3864 5361 7515 8637 9657
0609 1812 3878 5461 7560 8720 9915
0707 2080 3920 5615 7713 8774 9958
0779 2249 3974 5630 7769 8884 9998
1127 2289 4030 5635 7777 8888
1138 2359 4231 5664 7951 8929
1318 2562 4311 5897 8013 8985
1355 2577 4322 5980 8208 9094
1361 2668 4692 6019 8215 9204

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 742754
2nd Prize Rs.7000/- 64746
3rd Prize Rs.3500/-
18162 29636 31449 42384 53810
64301 75645 86176 97206 97629
4th Prize Rs.200/-
0597 0966 1262 1992 3846 4480 6061
6481 6923 7441
5th Prize Rs.100/-
0202 3920 5270 6574 7287 7677 7758
8309 9540 9812
6th Prize Rs.50/-
0007 1260 2817 4255 5975 7686 9551
0119 1277 2855 4291 6005 7687 9619
0218 1344 3041 4494 6113 7752 9639
0241 1542 3217 4572 6135 8062 9680
0474 1685 3327 4786 6350 8224 9760
0491 1789 3373 4915 6721 8473 9810
0551 1875 3499 5001 6776 8514 9849
0566 1887 3515 5096 6793 8544 9963
0635 1967 3652 5376 6844 8676 9970
0658 2121 3700 5412 6872 8801 9979
0724 2288 3744 5604 6926 8920
0816 2405 3816 5649 7126 8948
0877 2452 3829 5728 7414 9024
0956 2608 3921 5772 7608 9215
1089 2733 3956 5819 7658 9403

# ఎసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లలో 25% డిస్కౌంట్

## రైల్వే బోర్డు కొత్తనిర్ణయం.. తక్షణమే అమల్లోకి..

**న్యూఢిల్లీ,జులై 8:** ఎసీ చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్‌దరలపై రైల్వేశాఖ కీలకనిర్ణయం తీసుకుంది. ఈ తరగతులు ఉన్న అన్ని రైళ్లలో టికెట్‌ధరపై 25 శాతం వరకూ డిస్కౌంట్ ఇచ్చేందుకు నిర్ణయించింది. వందేభారత్ సహా అనుభూతి, విస్టాడోమ్‌కోచ్‌లు ఉన్న రైళ్లకు కూడా ఇది వర్తిస్తుంది. ఆక్యుపెన్సీ ఆధారంగా టికెట్‌ధరలపై ఈ డిసౌంట్ ఇస్తారు. ఆక్యుపెన్సీ పెంచే లక్ష్యంతోరైల్వేబోర్డు ఈనిర్ణయం తీసుకుంది. టికెట్‌ధరలను నిర్ణయించే అధికారి ఆయా రైల్వేజోన్లలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్‌మేనేజర్లకు అధికారాలు దఖలుపరిచింది. దేశవ్యాప్తంగా వందేభారత్ రైళ్లు విరివిగా అందుబాటులోకి వస్తున్నాయి. కొన్ని రూట్లలో ఆదరణ బాగానే ఉన్నప్పటికీ మరికొన్ని రూట్లలోమాత్రం టికెట్‌ధరలు అధికంగా ఉన్న కారణంగా ఆక్యుపెన్సీ తక్కువగా ఉంటోంది. ఈనేపథ్యంలో రైల్వేబోర్డు కొత్త పథకంతో ముందుకువచ్చింది. అనుభూతి, విస్టా డోమ్ కోచ్‌లున్న రైళ్లసహా ఏసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లున్న అన్నిరైళ్లకు ఈస్కీం వర్తిస్తుందని రైల్వేబోర్డు ప్రకటించింది. డిస్కౌంట్ మొత్తం మూలధరలో గరిష్టంగా 25శాతంవరకూ ఇస్తారు. రిజర్వేషన్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జి, జిఎస్టీ వంటి ఇతర చార్జీలు అదనంగాఉంటాయి. గడచిన 30 రోజుల్లో 50శాతంకన్నా తక్కువ ఆక్యుపెన్సీ కలిగిన రైళ్లను పరిగణనలోనికి తీసుకోవచ్చని పేర్కొంది. డిస్కౌంట్‌నిర్ణయించే ముందు ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటారు.

# సంక్షేమానికి ప్రతిరూపం వైఎస్

>> సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎంతోమంది నాయకులు వచ్చినా అరుదైన నాయకుడిగా డా.వైయస్.రాజశేఖరరెడ్డి నిలిచిపోయారన్నారు. మహానేత వైఎస్సాఆర్ చనిపోయి ఇప్పటికి 10 సంవత్సరాలు దాటినా, ఇంకా దశాబ్దాలు దాటినా ప్రజలు ఆయనను మరిచిపోలేరని పేర్కొన్నారు. చరిత్రను ఒక మేలి మలుపు తిప్పి ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నిజమైన పాలకుడు ఎలా ఉండాలో ప్రపంచానికి చాటిచెప్పిన మహానాయకుడు డా.వైయస్ఆర్ అన్న విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదన్నారు. చరిత్రలో యుద్ధాలు చేసారని, అశోకుడు చెట్లు నాటించెను అని పుస్తకాల్లో చదివామని సజ్జల పేర్కొన్నారు. అయితే ఆ రోజుల్లో ప్రజలకు ఏది అవసరమో, పాలకుడు ఏది చేసారో అలాంటి వారిని ప్రజారంజక పాలకులని, మహానాయకుడని, ప్రజల మనిషని, మహామనిషి అని సజ్జల కీర్తించారు. అయితే ఇప్పుడు రాచరికం పోయి ప్రజాస్వామ్యం వచ్చిందన్నారు. విధానపరంగా నిర్ణయాలు తీసుకుని పనులు చేసిన నాయకులు ఉండవచ్చు అని సజ్జల తెలిపారు. అయితే పార్టీల పరిమితులు ఉన్నప్పటికీ ఒక వ్యక్తిగా ఉమ్మడి రాష్ట్రంలో 8కోట్లమంది ప్రజల భాగ్యవిధాతగా చరిత్రలో మరచిపోలేని మహామనిషిగా నిలిచిపోయిన ఘనతను వైయస్ఆర్ సాధించారని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. డా.వైయస్ఆర్ నాయకునిగా కోట్ల మందికి బంగారు భవిష్యత్తుకు నాంది పలికారని, భవిష్యత్ తరాలు కూడా చెప్పుకుంటారని సజ్జల తెలిపారుఒక వ్యక్తిగా డా.వైయస్ఆర్ తన కుటుంబాన్ని ప్రేమించారని, రాష్ట్రాన్ని తన కుటుంబమని అనుకున్నారని తెలిపారు. దేశానికి నేత అయితే దేశాన్ని కూడా తనకుటుంబమే అని డా.వైయస్ఆర్ అనుకునే వారని సజ్జల పేర్కొన్నారు. ఒక వ్యక్తి నుండి సమాజంలో మనిషిని ఎలా తీసుకువెళ్లవచ్చో డా.వైయస్ఆర్ చూపించారన్నారు. అలాంటి మహానేత వైఎస్సాఆర్ మనమధ్య లేకపోవడం, రాష్ట్రం విడిపోవడం మన దురదృష్టమని సజ్జల ఆవేదన వ్యక్తం చేసారు. అయితే దివంగత వైయస్ఆర్ తనయుడు వై.యస్. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలించడం మనం చేసుకున్న అదృష్టమని సజ్జల పేర్కొన్నారు. టిడిపి హయాంలోని గత ఐదేళ్ల చీకటి రోజులు తీసేస్తే సిఎం జగన్ బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ నాలుగేళ్లలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రి పీఠం అధిష్టించినప్పటినుండి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయన్నారు. అలాగే వైయస్ఆర్ అధికారంలో రాష్ట్రం ఎంత పచ్చగా ఉందో, ఈ రోజు జగన్ పాలనలో కూడా రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఎప్పుడూ చరిత్రలో ఊహించని విధంగా రాయలసీమకు వరదనీరు పంపించడం జరిగిందని సజ్జల తెలిపారు. రాష్ట్ర మంతా చెరువులు, డ్యామ్‌లు నిండాయని, ఇప్పుడు ముందస్తుగా వర్షాలు పడ్డాయని, ముఖ్యమంత్రి జగన్ పాలనను ప్రకృతి దీవించిందని సజ్జల శ్లాఘించారు.ఒక నాయకుడిగా, పాలకుడిగా, ముఖ్యమంత్రిగా తిరుగులేని మెజారిటీతో అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహనరెడ్డి ఏమి చేస్తున్నారో ఎన్నిసార్లు చెప్పినా కూడా తనివితీరదని సజ్జల అన్నారు. ఇప్పటికే ఏడాది కాలంలో మేనిఫెస్టోలో చెప్పినవన్నీ పూర్తి చేసారని, సంక్షేమ క్యార్యక్రమాలపై క్యాలెండర్లు కూడా విడుదల చేసారని సజ్జల తెలిపారు.

**వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోను వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ఉత్సవాలు రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించారు. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో వైఎస్ జయంతి ఉత్సవాలు అన్ని జిల్లాల్లో జరిగాయి.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ట్విట్ చేసారు.వైఎస్సార్ తన చివరి శ్వాస వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేసారు.ప్రజలంటే ఎనలేని ప్రేమ కలిగిన నాయకుడు వైఎస్సార్, ప్రజలు, కాంగ్రెస్‌కు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేనిదని ఖర్గే వ్యాఖ్యానించారు.

# టెర్రరిజం

>>పరిస్థితి అని పేర్కొన్నారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసుశాఖను వైఎస్సార్సీ అనుబంధ విభాగంగా మార్చిన దుస్థితే ఈ పరిస్థితికి కారణమని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి తమ పోకడలపై ప్రజలు ఏమనుకుంటారో అని లేదన, సమాజం గమనిస్తోందని కూడ లేదన్నారు.. ఈ వైకాపా ప్రభుత్వ పాపాలకు ప్రజలు తిరుగులేని గుణపాఠం చెప్పటం మాత్రం ఖాయం అన్నారు.

## వారం - వర్జ్యం

**9-7-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు

సప్తమి రా.12-04; ఉత్తరాభాద్ర రా.12-59

వర్జ్యం ఉ.11-23 ల 12-53

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. శ్రమ అధికం. విద్యార్థులకు విజయం.

**వృషభం:** ప్రశాంతత కరువవుతుంది. వృథా కాలక్షేపం చేస్తారు.

**మిథునం:** సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కీర్తి ప్రతిష్ఠలు సాగుతాయి.

**కన్య:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి. సామాన్య ధన లాభం.

**తుల:** గృహ సౌఖ్యం. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం మంచిది కాదు.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సహనం అవసరం.

**ధనుస్సు:** సామాన్య ధన లాభం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం. సంయమనం పాటించండి.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## టిటిడి ఆలయాల్లో ఇక యుపిఐ చెల్లింపులు

**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని అన్ని ఆలయాల్లో ఇకపై భక్తులు నగదుతో పనిలేకుండా యుపిఐ చెల్లింపులు అనుమతించనుంది. టిటిడి స్థానిక ఆలయాలతోబాటు ఉప ఆలయాల్లోనూ యుపిఐ చెల్లింపులకు తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఆలయాల్లో ప్రతిరోజూ నిర్వహించే సేవలకు సంబంధించి సేవాటిక్కెట్లు, ప్రసాదాలు, అగరబత్తీలు, పంచగవ్య ఉత్పత్తులు, డైరీలు, క్యాలెండర్లు కొనుగోలుచేసే భక్తుల సౌకర్యార్థం ఫోన్‌పే, క్యూఆర్‌కోడ్ స్కానర్ ద్వారా యుపిఐ ,డెబిట్‌కార్డు ఆన్‌లైన్‌ద్వారా చెల్లించేందుకు చర్యలు చేపట్టింది. టిటిడి అనుబంధ ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా యుపిఐ చెల్లింపులు జరిగేలా చూస్తారు. టిటిడి ఆలయాల గురించి, సేవల గురించి తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు, అన్ని ఆలయాల్లో కల్యాణోత్సవంతోబాటు ఆర్జితసేవలు నిర్వహించేలా చూస్తారు.



## నేడు అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణార్థం ఏడుకొండల వేంకటేశ్వరస్వామినిప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనంవేదికపై (నేడు) ఆదివారం ఉదయం అయోధ్యకాండ తొలివిడత అఖండ పారాయణం చేపడుతున్నారు. ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో అయోధ్యకాండలోని 1,2,3 సర్గులు కలిపి 156 శ్లోకాలను పారాయణం చేస్తారు. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం పండితులు రామానుజాచార్యులు ప్రతి శ్లోకం ప్రాముఖ్యతను వివరిస్తారు. అనంత వేణుగోపాల్ శ్లోక పారాయణం చేస్తారు.


## ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జులై 8 ప్రభాతవార్త :**తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం సికింద్రాబాద్ నుంచి అరిసికెర బయల్దేరే నెంబర్ 07233 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 28 వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం అరిసికెర నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07234 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి మంగళవారం హైదరాబాద్ నుంచి అరిసికెరకు బయల్దేరే నెంబర్ 07265 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 26 వరకు, ప్రతి బుధవారం అరిసికెర నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07266 సెప్టెంబర్ 27 వరకు, బెల్గాం నుంచి మణుగూరుకు వెళ్లే నెంబర్ 07335 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30వరకు, మణుగూరు నుంచి బెల్గాంకు వెళ్లే నెంబర్ 07336 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 1 వరకు పొడిగించారు. ప్రతి శనివారం కాచిగూడ నుంచి బికనీర్‌కు బయల్దేరే నెంబర్ 07053 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 26 వరకు, ప్రతి మంగళవారం బికినీర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07054 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 29 వరకు పొడిగించారు.

ప్రతి బుధవారం దాణాపూర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 03245 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 16 వరకు, ప్రతి శుక్రవారం బెంగ ళూరు నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03246 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 18 వరకు, ప్రతి బుధవారం ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్ 07195 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి గురువారం దాదర్ నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07196 వీక్లీ ఎక్స్‌ను ఆగస్టు 31 వరకు, ప్రతి శనివారం ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్ 07197 ఆగస్టు 26 వరకు, ప్రతి ఆదివారం దాదర్ నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07198 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 27 వరకు, ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సాయినగర్ షిర్డికు బయల్దేరే నెంబర్ 07637 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 27 వరకు, ప్రతి సోమవారం సాయి షిర్డి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 28 వరకు పొడిగించారు. హైదరాబాద్ నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్ 07003 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 31 వరకు, షోలాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07004 డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 31 వరకు పొడిగించారు. గుంతకల్లు నుంచి మంత్రాలయ రోడ్ వెళ్లే నెంబర్ 07411 రోజు వారి ప్రత్యేక పాసింజర్ రైలును జులై 10 వరకు, మంత్రాలయం రోడ్ నుంచి గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07412 రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలును జులై 11 వరకు పొడిగించారు.

### చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లేది

# మన బాహుబలి రాకెట్టే




చంద్రయాన్-3ని మోసుకెళ్లే రాకెట్ నిర్మాణ దృశ్యం

### షార్‌లో చంద్రయాన్ ప్రయోగంపై ఆసక్తి

### గంటల్లోనే 9వేలమంది వీక్షకుల దరఖాస్తులు

**శ్రీహరికోట (తడ), జూలై 8 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 14న జరగనున్న చంద్రయాన్-3 ప్రయోగంపై దేశ ప్రజలు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా ఈ ప్రయోగ వీక్షణ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు క్షణాల్లోనే పూర్తయిపోయాయి. శుక్రవారం మధ్యాహ్నం 1.30కు ఇస్రో వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే సాయంత్రం 5.30కే తొమ్మిది వేల మందికి పైగా వీక్షకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులుచేసుకున్నారు. ఇది ఇప్పటికి షార్ వీక్షకుల గ్యాలరీ తెరిచిన తర్వాత ఒక రికార్డు. చంద్రయాన్-3పై ఉన్న ఆసక్తి, మధ్యాహ్నం ప్రయోగం, ఎండలు తగ్గుముఖం పట్టడంతో ఈ సారి దగ్గరగా రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి ఉత్సాహం చూపుతున్నట్లు తెలుస్తోంది.

**మన బాహుబలి రాకెట్‌తోనే..**

భారత బాహుబలి రాకెట్ జీఎస్ఎల్‌వి మార్క్3 ద్వారా మరోసారి చంద్రయాన్ ఉపగ్రహాన్ని జాబిల్లిపై పరిశోధనలకు పంపిస్తున్నారు. ఈ సారి ఈ రాకెట్ పేరు ఎల్‌విఎం3-ఎం4గా ఉంది. శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్న రాకెట్లలో ఇది అత్యంత బరువైనది, శక్తివంతమైనది. అంతరిక్షంలోకి ఎక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అలవోకగా చేర్చగలిగిన శక్తి దీనికి ఉంది. అందుకనే విదేశీ శాస్త్రవేత్తలు సైతం ఈ రాకెట్‌పై ఆధారపడుతున్నారు. ఇటీవల వన్‌వెబ్ సంస్థ వారు ఏకంగా 36 చొప్పున రెండుమార్లు 72 ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించడానికి ముందుకువచ్చారు. ఆ నమ్మకాన్ని భారత శాస్త్రవేత్తలు వమ్ము చేయలేదు. 2019లో చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని కూడా ఇదే రాకెట్ ద్వారా ప్రయోగించారు. అప్పట్లో కొన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ రాకెట్ ప్రయాణం మాత్రం ఫెయిల్ కాలేదు. సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్ల ఆ ప్రయోగం విజయవంతం కాలేకపోయింది. మన మార్క్3 రాకెట్ మరోసారి చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అనుకున్నమేర అంతరిక్షంలోకి తీసుకెళుతుందని శాస్త్రవేత్తలు నమ్మకంగా ఉన్నారు. ప్రస్తుతం శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ఉపగ్రహంతో కూడిన ఈ రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉండగా, దీని నిర్మాణంలోని వివిధ దశల వివరాలను ఇస్రో ఇప్పటికే విడుదల చేసింది.

# నిరుపేదల డాక్టర్ వైఎస్సార్



వైయస్ఆర్ జయంతి సందర్భంగా అన్నదానం జరుపుతున్న అంజూరు శ్రీనివాసులు

### జయంతి సందర్భంగా ఘనంగా అన్నదానాలు

**శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త:** దివంగత నేత పేదల గుండె చప్పుడు,రైతు బాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతోత్సవాలను శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్ఆర్ సర్కిల్ వద్ద వైయస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాబిషేకం జరిపారు.విశేష అలంకారాలు నిర్వహించారు. వేలాది మందికి అన్నదానం జరిపారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ నిజాయితి, నిస్వార్థనికి నిలువెత్తు రూపం డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన పరిపాలన నిరుపేదలకు స్వర్ణయుగంగా అభివర్ణించారు. ముఖ్యంగా పేద ముస్లిం మైనారిటీలకు ఆయన కల్పించిన ప్రత్యేక రిజర్వేషన్ అవకాశంతో వారి పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారన్నారు. ఆయన పంచకట్టు మన సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం, ఆయన నడకలో రాజసం మన తెలుగువారి కీర్తికి చాటి చెబుతుంది ఢిల్లీ దర్బారుకే ఆంధ్ర ప్రదేశ్ తెలుగువాడి రాజసం చూపిన ఏకైక నాయకుడుడాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని వివరించారు. విద్య, వైద్య,వ్యవసాయ, పరిశ్రమల రంగంలో ఆయన సాధించిన ప్రగతి ఆయనకు ఆయనే సాటి అన్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు మంజూరు అయినా ఒకే భారీపరిశ్రమ మన్నవరం ప్రాజెక్టును ఎక్కడైనాఏర్పాటుచేసి ఉండవచ్చు కానీ శ్రీకాళహస్తిలో ఏర్పాటుకు అనుమతించారంటే ఈ ప్రాంతంపై ఇక్కడి ప్రజలపై డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డికి శ్రీకాళహస్తితో ఎనలేని అనుబంధం ఉందన్నారు. ముఖ్యమంత్రిగా శ్రీకాళహస్తిలోని నిరుపేదలు 7వేల మందికి గూడు సదుపాయం కోసం 300 ఎకరాల్లో రాజీవ్‌నగర్ నిర్మాణం ఆయన చలువే అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి 50వేల ఇళ్లు మంజూరు చేసిన ఘనత ఆయనదే అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ంరైతుల సంక్షేమానికి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఎస్ఎస్ కాలువకు రూ.432కోట్లు బడ్జెట్ మంజూరు ఇచ్చిన రైతు బాంధవుడు అన్నారు.ఇలా ఒకటేమిటి శ్రీకాళహస్తికి విడదీయరాని అనుబంధం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి ఉండేదని అంజూరు శ్రీనివాసులు అన్నారు.

## శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో అగ్ని ప్రమాదం



**శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో శనివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిమాపక దళ శాఖ సకాలంలో స్పందించడంతో భారీ ప్రమాదం తృటిలో తప్పింది.అగ్నిప్రమాదం జరిగిన చోటుకు సమీపంలోని గోదాములో శ్రీకాళహస్తి,తొట్టంబేడు రైతులు సుమారు 2వేల బస్తాల వరిధాన్యం నిల్వ చేసుకొని ఉన్నారు. రైతు బంధు పథకం ద్వారా ఇక్కడ రైతులు గిట్టుబాటు ధరలు లభించేవరకు దాచుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇక్కడ నిల్వచేసారు.ఈ వరిధాన్యానికి ఇన్సు రెన్సు, మార్కెట్‌కమిటికి బాడుగ చెల్లించి నిల్వ ఉంచుకుంటున్నారు. ఇలా మూడు నెలల పాటు నిల్వ చేసుకునే అవకాశం ఉంది.

**ప్రమాదం ఎలా జరిగింది?**

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి ఆవరణ సుమారు 11 ఎకరాల్లో ఉంది. ఇక్కడ నాలుగు గోదాములు ఉన్నాయి. ఇవి రైతు బంధు పథకం, సివిల్ సప్లైస్‌కు సంబంధించిన సరకులు నిల్వలు చేసుకునే అవకాశం ఉంది. అయితే గతంలో ఇక్కడ సంత నిర్వహించే వారు. సుమారు 3 సంవత్సరాలుగా ఇక్కడ సంతను రద్దు చేసారు. అయితే ఇటీవల నాయకులు రాజకీయ లబ్దికోసం మళ్లీ సంతను ప్రారంభించారు. సంత ఏర్పాటు చేయటంతో చెత్తాచెదారాలు ఇక్కడ పడేస్తున్నారు. వేస్ట్ అంతా మార్కెటింగ్ కమిటియార్డువెనుకనే వేసారు. రెండు వారాలుగా ఇక్కడ సంత నిర్వహించటంతో చెత్తా చెదారాలు కూడా ఇక్కడే పడేసినట్లు తెలుస్తుంది. శనివారం ఎవరో గుర్తుతెలియని ఆకతాయిలు పొగతాగి నిప్పును పడేసినట్లు దాంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటికి జిల్లాలో మరే మార్కెట్ కమిటికి రానంత ఆదాయాలు సెస్సుల ద్వారా వస్తున్నాయి.అయితే ఇక్కడ ప్రభుత్వాలు నియమిస్తున్న కమిటిల్లోని పాలకులను గమనిస్తే కేవలం రాజకీయ పలుకుబడికి పదవుల అవకాశం కల్పిస్తున్నారు తప్ప రైతు సంక్షేమానికి పథకాలురచించే వారికి అవకాశంకల్పించటం లేదు. దాంతో ఇక్కడ నామినేట్‌చేసే నాయకులు 'పదవుల అలంకారానికి' పరిమితమౌతున్నారు. ఇక మార్కెట్ కమిటి ఆవరణలో 'సంత' నిర్వహణ అనాలోచితమైనదిగా పరిశీలకులు భావిస్తున్నారు.ఈ సంత ఏర్పాటుతో మున్సిపల్ ఆదాయాలకు భారీగా గండిపడుతుంది.

**కార్యదర్శి వివరణ:**

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటిలో శనివారం చోటు చేసుకున్న భారీ అగ్ని ప్రమాదానికి సంబంధించి మార్కెటింగ్ కార్యదర్శి సెల్వకుమారిని వివరణ కోరగా తాము ఇక్కడ పారిశుద్ధ్యానికి సంబంధించి మున్సిపల్‌శాఖతో సమన్వయం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నామని ఇంతలో ప్రమాదం .జరిగిందని వివరణ ఇచ్చారు.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు



### కన్నులు మిరుమిట్లుగొల్పే అలంకరణలు, శివనామస్మరణతో పునీతం

**శ్రీకాళహస్తి, జూలై 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:**

కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితులు,అర్చకులు స్వామిసన్నిధిలోవేద మంత్రాలనుపఠిస్తూ షోడషాభిషేకాలుజరిపారు. ఇక రాహు కేతుదోష నివారణ పూజలుకూడా రికార్డు స్థాయిలో జరిగాయి. శనివారం ఓవైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళకళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢశాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.

ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల ఆట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తతీసుకున్నారు.



వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ, కుటుంబ సభ్యులు.

## పథకాలు అమలు చేయడం వైఎస్ఆర్‌కే సాధ్యం

### వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త :** పేద ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే సాధ్యమైందని తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్దకు ఉదయం 8.00గంటలకు వైఎస్ షర్మిల, తన తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజా రెడ్డితో కలిసివిచ్చేశారు. అనంతరం దాదాపు గంట పాటు వైఎస్ఆర్ ఘాట్‌వద్ద కూర్చుని చర్చి ఫాదర్లచే ప్రత్యేక ప్రార్థనలుచేశారు.

అనంతరం తల్లి విజయమ్మతో కలిసి తన తండ్రి వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేశారు. అక్కడికి వచ్చిన వైఎస్సార్సీ నాయకులతో ఆమె కాసేపు ముచ్చటించారు. అనంతరం వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ దివంగతనేత వైఎస్ఆర్ గొప్పనాయకుడు అన్నారు. వైఎస్ఆర్‌ను గుర్తుకు తెచ్చుకునే అవకాశం మరోసారి వచ్చిందన్నారు. ఆయన గురించి ప్రత్యేకంగా చెప్పా ల్సిన అవసరం లేదని, ఎందుకంటే రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో ఆయన శాశ్వ తంగా నిలిచిపోయారని షర్మిల అన్నారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో 46 లక్షల పేదలకు ఇళ్లు కట్టించి ఇచ్చిన ఘనత ఆయనకే సాధ్యం అయిందన్నారు. వైఎస్ఆర్‌ను అభిమానించే ప్రతి ఒక్కరికీ మన స్ఫూర్తిగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సిఎం వైఎస్ జగన్ బాబాయ్ వైఎస్ సుధీకర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసి డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, మాజీసర్పంచి ఆర్ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, అయ్యవారి పల్లె సర్పంచి రామగంగిరెడ్డి, ఎంపీటీసీలు భారతి, శ్రీనివాసులు, వైఎస్సార్సీ నేత కృష్ణయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన మీ అడుగు జాడల్లోనే నాన్న!

### తండ్రి జయంతి సందర్భంగా సిఎం జగన్ భావోద్వేగ ట్వీట్

**విజయవాడ.జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన కుమారుడు సిఎం జగన్మోహన రెడ్డి తన తండ్రే తనకు మార్గదర్శకుడని వ్యాఖ్యానించారు.నాన్న చూపిన బాటలోనే ప్రజల సంక్షేమం కోసం అంకితమై పని చేస్తానని స్పష్టం చేసారు.రాజశేఖరరెడ్డి 74వ జయంతిని సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భావోద్వేగ ట్వీట్ చేశారు.ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని, ప్రతి ఇంట్లో గొప్ప చదువులు చదవాలని, సుఖ సంతోషాలతో ప్రతి ఒక్కరూ ఉండాలని మీరు నిరంతరం తపించారునాన్న. అదే ప్రజలందరి హృదయాల్లో మీ స్థానాన్ని సుస్థిరం చేసింది. ఆ ఆశయాల సాధనల మీ స్ఫూర్తిని నన్ను ప్రతి క్షణం చేయిపట్టి నడిపిస్తోంది.మీ జయంతి మాకు పండుగ రోజని జగన్" వ్యాఖ్యానించారు. చెదరని చిరునవ్వే నువ్వు పంచిన ఆయుధం... పోరాడే గుణమే నువ్వు ఇచ్చిన బలం. మాట తప్పని నైజం నువ్వు నేర్పిన గుణం. నీ ఆశయాలే నాకు వారసత్వం. ప్రజల ముఖాల్లో విరిసే సంతోషంలో నిను చూస్తున్నా... పాలనలో ప్రతిక్షణం నీ అడుగుజాడను స్మరిస్తూనే ఉన్నా.. జన్మదిన శుభాకాంక్షలు నాన్నా" అంటూ సిఎం జగన్ తన తండ్రిని స్మరించుకున్నారు. సిఎంవో నుంచి విడుదలైన ప్రకటనలో పేద ప్రజలకు విద్యా,వైద్యం ఉపాధిని అందించేందుకు రాజశేఖరరెడ్డి అనితర సాధ్యంగా శ్రమించారన్నారు. ఆయన చూపిన మార్గంలో తమ ప్రభుత్వం పేదరిక నిర్మూలనలో ముందుకు సాగుతుందన్నారు.వైఎస్ జగన్ తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా రాష్ట్ర మంతటా జరుగుతున్న రైతు దినోత్సవం సందర్భంగాను ఆయన రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో తొలుత ఆయన రైతు దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఖరీఫ్-2022 రైతు బీమా మొత్తాలను విడుదల చేసారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డికి రాహుల్ గాంధీ నివాళి

**విజయవాడ,జూలై 8,ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ట్విటర్ వేదికగా ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నివాళిని అర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు అని శ్లాఘించారు. ఆయన చిరస్మరణీయ నేతని వ్యాఖ్యానించారు. ఆయన నాయకత్వ పటిమ మరువలేనిదన్నారు,రాహుల్ ట్వీట్‌కు వైఎస్సార్ తెలంగాణా పార్టీ అధినేత వైఎస్ షర్మిల రీట్వీట్ చేసారు. ప్రజా సేవ కోసం నిబద్ధతతో పనిచేసిన కాంగ్రెస్ నేత వైఎస్సార్ చివరి క్షణం వరకు ఆయన ప్రజా సేవలోనే గడిపారు,రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైఎస్సార్ విశ్వసించారు.నాడు ఆయన అమలు చేసినయ పథకాలే ఈ రోజు దేశవ్యాప్తంగా సంక్షేమ పాలనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నాని షర్మిల తన రీట్వీట్‌లో పేర్కొన్నారు,ఆయన పట్ల ఎంతో ప్రేమాభిమానాలతో స్పందించిన రాహుల్ గాంధీకి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఆయన జయంతి సందర్భంగా వైఎస్సార్‌ను స్మరించుకున్నందకు ధన్యవాదాలు తెలిపారు షర్మిల.ఆయన్ను ఇంకా మీ గుండెల్లో పెట్టుకున్నందుకు ధ్యాంక్యూ సార్ అని రాహుల్ గాంధీకి షర్మిల కృతజ్ఞతలు తెలిపారు.

## కిడ్నీమార్పిడి చికిత్స కోసం జనసేన రూ.10లక్షల సాయం

### కొడుక్కి కిడ్నీ ఇచ్చేందుకు ముందుకొచ్చిన కన్నతల్లి



శనివారం గుంటూరులో మూత్రపిండాల మార్పిడి చికిత్స నిమిత్తం చందు సాయికుమార్‌కు 'జనసేన' తరపున రూ.10లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న నాదెండ్ల మనోహర్

**అమరావతి, జూలై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అద్భుత పాలన అందిస్తున్నామని చెబుతున్న వైఎస్సార్సీ ప్రభుత్వం పేదలకు సమస్య వచ్చినా స్పందించే పరిస్థితులు లేవని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. పేదలకు ఆరోగ్యపరమైన ఆపద వచ్చిన వైఎస్సార్సీ పాలకులు పట్టించుకోవటం లేదన్నారు.. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకే ఎపుడూ ముందుండే పార్టీ జనసేన మాత్రమేనని మనోహర్ పునరుద్ఘాటించారు.. శనివారం ఉదయం గుంటూరులోని వేదాంత ఆసుపత్రిలో మూత్రపిండాల సమస్యతో చికిత్స పొందుతున్న తెనాలి నియోజకవర్గం చక్రాయపాలెంకు చెందిన చందు సాయికుమార్‌ను ఆయన పరామర్శించారు. వైద్యుడు డాక్టర్ చింతా రామకృష్ణతోమాట్లాడి సమస్య తీవ్రత, చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూత్రపిండాల మార్పిడి చికిత్స నిమిత్తం పార్టీ తరపున రూ.10లక్షల ఆర్థికసాయాన్ని అందజేశారు. సాయికుమార్ తల్లిదండ్రులు రామారావు, దుర్గ దంపతులకు ధైర్యం చెప్పారు.. ఈసందర్భంగా మనోహర్ మాట్లాడుతూ, కోవిడ్ తదనంతర చికిత్స సందర్భంగా సాయికుమార్‌కు రెండు మూత్రపిండాలు దెబ్బతిన్నాయని గుర్తించారని, తెనాలి పర్యటన సందర్భంగా చక్రాయపాలెం వెళ్లనపుడు విషయం మా దృష్టికి వచ్చిందన్నారు.ఆ కుటుంబ దయనీయ స్థితి చూపి జనసేన తరపున అండగా నిలబడాలని నిర్ణయించామన్నారు. సమస్యను అధినేత పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా ఆదుకుందామని భరోసా ఇచ్చారని, సాయికుమార్ తల్లి కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. ఆసుపత్రి వైద్యులు సానుకూలంగా స్పందించారని, శనివారం మూత్రపిండాల మార్పిడినిమిత్తం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసినట్టు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణ శ్రీనివాస్, గుంటూరు నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, పార్టీ నేతలు ఆళ్లహరి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తో పోటీలో కాంగ్రెస్, బిజెపి నువ్వానేనా!

**తిరుమలరావు**

రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికల వేడి మొదలవ్వడంతో కిందిస్థాయి కార్యకర్తల మొదలు పోటీ చేసే అభ్యర్థులు, పోటీచేసిన అభ్యర్థులు, గతంలో ఓడిపోయిన వారు పరిస్థితులను తమవైపుకు మార్చుకోవడానికి తమతమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అందులో భాగంగానే ఈ సారి పోటీ చేసేందుకు సై అంటున్నారు. కార్యకర్తలను తమవైపు తిప్పుకునేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ఈక్రమంలో పార్టీలలో కదలికలు మొదలయ్యాయి. పలు పార్టీలలో ఇతర పార్టీ నుంచి వచ్చిన వారు చేరడంతో పాత వారికి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలోనప్రధాన పార్టీలలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఏనేత ఎప్పుడు పార్టీ మారుతాడో, ఎలాంటి వ్యాఖ్యలు చేస్తాడేమోనన్న టెన్షన్ మొదలైంది. అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలు ఎప్పుడు ఎక్కడ ఉంటారో, ఎక్కడికి పోతారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో పార్టీ బలంగా ఉందని భావించిన స్థానాల్లో బలహీనపడటం, దీంతో అక్కడ గెలుస్తామని అనుకునే క్రమంలో ఓడిపోయే పరిస్థితులు కనిపిస్తున్నారు. అధికార పార్టీని మినహాయిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలలో పోటాపోటీగా చేరికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పార్టీలో కీలక పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో కాంగ్రెస్‌లో, బిజెపిలో నేతలు చేరుతున్నారు. అధికార పార్టీ నుంచి బయటకు వచ్చిన వారితో పాటు గతంలో వివిధ పార్టీలు మారినవారు చేరుతున్నారు. పార్టీలలో కొత్తగా చేరుతున్న నేతల కారణంగా ఇప్పటికే పార్టీలో ఉన్నవారికి తలనొప్పిగా మారుతున్నాయి. కానీ పార్టీల అధిష్టానాలు మాత్రం ఇవేది పట్టించుకోకుండా కొత్త చేరికలను ప్రోత్సహిస్తున్నారన్న వాదన వినిపిస్తున్నాయి. అంతేకాకుండా స్థానిక పరిస్థితుల నేపథ్యంలో చేరికలను ప్రోత్సాహిస్తున్నామని అంటున్నారు. తాజాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో పొంగులేటి చేరడం స్థానికంగా ఉండే నేతలకు ఏ మాత్రం ఇష్టం లేదు.కానీ ఏమి అనలేకపోయారు. ఖమ్మం ఇప్పటికే పార్టీ పటిష్టంగా ఉందని, కొత్తగా వచ్చినంత మాత్రాన ఏ మాత్రం ప్రభావం ఉంటుందన్నదానిపై పలు సార్లు రహస్య సమావేశాలు నిర్వహించుకుని చర్చించినా, చివరకు పొంగులేటి చేరడం అయిష్టంగానే ఒప్పుకున్నారు. స్థానిక జిల్లాకు సంబంధించి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి రేణుకా చౌదరితో పాటుచాలా మంది నేతలు కొత్తవారి కంటే ఇప్పటికే ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీ మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అంటున్నారు. పార్టీ జెండాలు



మోసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు సైతం పలు రకాల వ్యాఖ్యలు చేశారు. కొత్తగా వచ్చిన వారికి తక్షణమే ప్రాధాన్యత ఇవ్వొద్దని కనీసం ఐదు సంవత్సరాల తరువాత పదవులు ఇస్తే బాగుంటుందన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వండి, తమకు న్యాయం చేయాలన్న డిమాండ్ రోజురోజుకు పెరుగుతుంది. గత కొంత కాలంగా కాంగ్రెస్‌ను వీడిని వారే ఎక్కువ మంది ఉన్నారు. ఎమ్మెలతో పాటు మంత్రులుగా చేసిన వారు కూడాపార్టీని వీడారు. వీరందరు అధికార పార్టీలో ఉన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని చెప్పినప్పటికీ పార్టీని ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. పార్టీని వీడే వారు ఎక్కువయ్యారు. తాజాగా ఎన్నికల నామసంవత్సరం కావడంతో పార్టీలోకి టికెట్‌లు ఆశించిచేరే వారి సంఖ్యపెరుగుతుంది. ఇప్పుడిప్పుడే చేరికలు మొదలవుతుండడంతో నేతల మధ్య విభేదాలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో సయోధ్య లేకపోతే ఎన్నికల సమయంలో బోల్తా పడటం ఖాయం అన్న వాదన వినిపిస్తుంది. అంతేకాకుండా పార్టీలో ఒక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేతల మధ్య విభేదాలు వస్తే పార్టీ పరిస్థితి మొదటికొచ్చే పరిస్థి తులు నెలకొన్నాయి. అంతేకాకుండా పార్టీకి సంబంధించి మేనిఫెస్టోలను ఒక్కొక్కటికి ప్రకటిస్తున్నారు. పార్టీ అధికారంలో వస్తే ఎలాంటి తాము ఏం చేస్తామో పేర్కొంటున్నారు. రైతు డిక్లరే షన్, యూత్ డిక్లరేష న్ ఇలా డిక్లరేషన్‌ను ప్రకటిస్తూ ముందుకు వెళ్తున్నారు. అంతేకాకుండా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల పర్యటనలు, నేతలు యాత్రలు చేస్తూ ముందుకు పోతున్నారు. మరోవైపు రాష్ట్రంలో బిజెపిసైతం తన స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో జిహెచ్‌ఎంసి ఎన్నికల తరువాత బిజెపి ఓటు బ్యాంకు పెరిగింది. ఒకటి, రెండు స్థానాలకు పరిమితమైన స్థానాలు రెండు అంకెలకు చేరుకున్నారు. అధికార పార్టీతో నువ్వంటే, నువ్వు అన్న రీతిలో గతంలో ఉన్న అధ్యక్షులు బండి సంజయ్ పార్టీని తీసుకుని రావడంలో విజయవంతం సాధించారని చెప్పొచ్చు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలు పార్టీ ఒక స్థాయికి తీసుకుని వెళ్లాయన్నారు. జిహెచ్‌ఎంసి, ప్రజసంగ్రామ యాత్ర కీలకంగా మారాయి. దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికలతో పార్టీ విజయం సాధించడంతో బిజెపి నువ్వానేనా అంటూ పోటీ జరిగింది. అంతేకాకుండా పార్టీలోకి ఈటల రాజేందర్, కొమటిరెడ్డి రాజగోపాల్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు సైతం చేరడంతో పార్టీకి కొత్తనీరు చేరింది. అంతేకాకుండా కాంగ్రెస్ అగ్రనేతలు సైతం తరుచుగా పర్యటనలు చేస్తున్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రులు తరుచుగా పర్యటనలు చేస్తూ కార్యకర్తలల్లో ఉత్సాహం నింపుతున్నారు. గత రెండు రోజులక్రితం అనుకోని పరిణామం ఒక్కసారి షాక్‌నిచ్చింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా విధులు నిర్వహించిన బండి సంజయ్‌స్థానంలో కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకుని వెళ్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చేది బిజెపి ప్రభుత్వం అన్నారు. రానున్న రోజల్లో బిఆర్‌ఎస్‌ను దించి బిజెపి అధికారంలోకి తీసుకుని వస్తామన్నారు. మరోసారి మోడి, తెలంగాణలో బిజెపి అన్న నినాదంతో ముందుకు వెళ్తున్నామని అంటున్నారు. బిజెపి అధికారంలోకి మాటల కాదు, పోటీ చేసేందుకు అభ్యర్థుల లేరంటూ ఇతర పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలోఉంచుందుకు కమలనేతలుముందుకు వెళ్తున్నారు.బిజెపి అధికారంలోకి రావాలంటే అధికార పార్టీతో పాటు, ఇతర పార్టీలను సైతం ధీటుగా ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి రావాలంటేచాలా శ్రమించాల్సిన పరిస్థితులు. అధికారపార్టీ బిఆర్‌ఎస్‌తో నువ్వానేనా అన్న రీతిలో ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన వచ్చే ఎన్నికలలో నేతలు ఓడిపోవడంతోపాటుడిపా జిట్లు గల్లంతు అయ్యే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో నేతలను కలుపుకుపోవడంతో ప్రచారాలను ముమ్మకరంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది.పార్టీలో కొత్తవారిని చేర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో అతిగా విశ్వసిస్తే, పార్టీని నమ్ముకున్న వారి నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కదనానికి కాలుదూవుతున్నాయి, ఈక్రమంలో పార్టీ గెలిపించేందుకు కింది స్థాయి కార్యకర్తకు సైతం ప్రాధాన్యత ఇస్తే తప్ప మనుగడ సాధించే పరిస్థితి లేదు. ఎన్నికలు సమయం సమీపిస్తుండడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, అధిష్టానాలసై తమ వంతు రాష్ట్రాలపై దృష్టిసారించారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి, కాంగ్రెస్‌లలో వచ్చిన మార్పులను ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికార బిఆర్‌ఎస్‌పై నువ్వు ఒక్కటి వేస్తే, నేను పదివేస్తా అన్న రీతిలో బిజెపి, కాంగ్రెస్‌లు పోటాపోటీ పడుతున్నాయి. ●

వచ్చే ఎన్నికలను దృష్టిలోఉంచుందుకు కమలనేతలుముందుకు వెళ్తున్నారు. బిజెపి అధికారంలోకి రావాలంటే అధికార పార్టీతో పాటు, ఇతర పార్టీలను సైతం ధీటుగా ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి రావాలంటేచాలా శ్రమించాల్సిన పరిస్థితులు. అధికారపార్టీ బిఆర్‌ఎస్‌తో నువ్వానేనా అన్న రీతిలో ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన వచ్చే ఎన్నికలలో నేతలు ఓడిపోవడంతోపాటుడిపా జిట్లు గల్లంతుఅయ్యే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో నేతలను కలుపుకుపోవడంతో ప్రచారాలను ముమ్మకరంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. పార్టీలో కొత్తవారిని చేర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో అతిగా విశ్వసిస్తే, పార్టీని నమ్ముకున్న వారి నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.



కాంగ్రెస్, బిజెపి పార్టీలు కదనానికి కాలుదూవుతున్నాయి, ఈక్రమంలో పార్టీ గెలిపించేందుకు కింది స్థాయి కార్యకర్తకు సైతం ప్రాధాన్యత ఇస్తే తప్ప మనుగడ సాధించే పరిస్థితి లేదు. ఎన్నికలు సమయం సమీపిస్తుండడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, అధిష్టానాలసై తమ వంతు రాష్ట్రాలపై దృష్టిసారించారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి, కాంగ్రెస్‌లలో వచ్చిన మార్పులను ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికార బిఆర్‌ఎస్‌పై నువ్వు ఒక్కటి వేస్తే, నేను పదివేస్తా అన్న రీతిలో బిజెపి, కాంగ్రెస్‌లు పోటాపోటీ పడుతున్నాయి.

# ఎత్తులు..పైఎత్తులు

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయాలలో అంతా ప్రశాంతంగానే ఉందని ఎవరైనా అంటే, కాదు ఏదో జరుగుతోందనే అంతరార్థం. మహారాష్ట్రలో సంభవిస్తున్న పరిణామాలను గమనిస్తే అదే అనిపిస్తుంది. కొద్ది నెలల క్రితం ఎన్సీపి అధినేత శరద్‌పవార్ తాను పదవికిరాజీనామా చేస్తానన్నప్పుడు అదో పెద్ద సంచనల వార్త అయింది. ఆ నిర్ణయానికి పార్టీ కార్యకర్తల నుండి భారీగానే వ్యతిరేకత రావడంతో దానికి ఆయన కట్టుబడి ఆలోచన నుండి తప్పుకున్నారు. అప్పట్లో అజిత్‌పవార్ కూడా 'మీరే మా దేవుడు, మీరు కొనసాగాలి' అంటే శరద్ కూడా సరేనన్నారు. అంతటితో అది సర్దుమణిగింది. కానీ చాపకింద నీరులా కథ అజిత్ చుట్టూ తిరుగుతూనే ఉంది. అజిత్ వల్లే శరద్ ఆ నిర్ణయం తీసుకున్నారని కూడా అంతా అనుకున్నారు. 'మేం ఎప్పటికి మీ విధేయులమే. మీ వెంటే ఉంటాం' అన్న అజిత్ ఆ తర్వాత సందర్భం వచ్చినప్పుడల్లా కథను మలుపు తిప్పుదామనే అనుకొన్నారు కానీ పండు పక్వానికి రాలేదనుకున్నారోఏమో! కాలయాపన చేశారు. అంతలో ఎన్సీపీలోనే మరో పరిణామం సంభవించింది. పవార్ కుమార్తె ఎంపీ అయిన సుప్రియాసూలెను పార్టీలో 'నంబర్-2' చేస్తూ, కార్యనిర్వాహక అధ్యక్ష పదవి అప్పగించిన పరిణామం కూడా సంచలనమే సృష్టించింది. ఆ పదవి అజిత్‌కు లభించవచ్చనే ప్రచారం జరగడంతో అది హఠాత్పరిణామమే అయింది. అప్పుడు కూడా అజిత్ తన ఇష్టంతోనే పవార్ ఆ నియామకం జరిపారనీ,పవార్ ఏ నిర్ణయం తీసుకొన్నా దానికి తానుకట్టుబడి ఉంటాననీ అన్నారు. కానీ అంతర్లీనంగా చాపకింద నీరుచాలావేగంగా కదులుతున్నదని ఎవరూ ఊహించ లేకపోయారు. కొందరికి తెలిసిఉండవచ్చు. కాదనలేం. ప్రఫుల్‌పటేల్, దిలీప్‌వాల్సే-పాటిల్, ఛగన్ భుజబల్ వంటి సీనియర్ నేతలు, పవార్ అనుయాయులు అజిత్‌కు మద్దతు పలికారంటే అదిఏదో ఒక నిముషంలో జరిగిందికాదనే అనిపిస్తుంది. చాలా రోజులుగా లేదా నెలలుగా ఏదో జరుగుతోంది కానీ ఏమీఎరుగనట్లే అంతా కనిపించారు. కానీ మూడు నెలల క్రితంసుప్రియ ఓ మాట అన్నారు. అతిత్వరలో మూడు షాకింగ్ విషయాలు అంతా వినబోతున్నారని, అది ఇప్పుడు మరోసారి గుర్తుచేసుకోవాలి.మొదటిది పవార్ రాజీనామా నిర్ణయం అనుకుంటే, రెండోది ఆమెకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తూ పవార్ తీసుకున్న మరోనిర్ణయం. అక్కడితో రెండు అయిపోయాయి. మూడోది ఏంకావచ్చని అంతా ఆలోచిస్తుండ గానే అజిత్ తన తిరుగుబాటు ప్రకటించారు.ఒట్టి ప్రకటనకాదు.అదేరోజుఅంటే గత ఆదివారం(2, జులై) ప్రభుత్వంలోకి ప్రవే శించి డిప్యూటీసి ఎంగా ప్రమాణం చేసేశారు. ఆయనతో పాటు మరో ఎనిమిది మందిఎమ్మెల్యేలుమంత్రులుగా ప్రమాణం చేయడం కూడా జరిగిపోయింది.'అంతా ప్రశాంతంగానే ఉంది' అంటూనే వారంతా ఇంత వ్యవహారం నడిపారు. అజిత్‌పవార్



అజిత్‌కుమార్

జితుడుకాదు,అజితుడే అనిపించుకొన్నా రు. ఆయన శరద్‌పవార్‌కుఅన్నకొడుకు. అజిత్‌కు కూడా బాబాయే అంటే చాలా అభిమానమే. పవార్ అడుగుజాడల్లో నడిచి అంతవాడు కావాలనుకొన్నారు. పవార్ కుమార్తె చాలాకాలం సింగపూర్‌లోనే ఉండడంతో ఆమె భారత్ రాజకీయాల్లోకి రాకపోవచ్చునీ, ఎన్సీపిలోశరద్‌తర్వాత తానేకింగ్ అనీ అజిత్ భావించారు.అది సహజమే కూడా. కానీ ఆమె దేశంలోకివచ్చి, రాజకీయ ప్రవేశం కూడా చేసినతర్వాత 'సుప్రియ రాష్ట్ర రాజకీయాల్లోకి రాదు, ఎంపిగానే ఉంటుం'దని పవార్ చెప్పడంతో తనకుదక్కగల రాజ మకుటానికి ఇబ్బంది ఏమీ ఉండదని అజిత్ భావిం చారు. కానీ దాదాపు రెండేళ్ల నుంచి సుప్రియ శరద్ పవార్ కుమార్తె హోదాలో, ఎంపిహోదాలో రాష్ట్రంలో కూడా నెమ్మదిగా కీలక పాత్ర పోషిస్తుండడంతో తన భవిష్యత్తు గురించి అజిత్ ఆలోచించడం ప్రారంభించారు.పవార్ ఎప్పటికప్పుడు భరోసా ఇస్తున్నా అజిత్‌కు అనుమానంగానే ఉంది.తాను పార్టీ అధ్యక్షు డైతే కుమారుడు పార్థుకు కూడా పార్టీలో సముచిత స్థానం ఇచ్చి తనస్థానం పదిలం చేసుకోవాలని అజిత్ భావించారుగానీ,కిందటి నెల సుప్రియకు వర్కింగ్‌ప్రెసిడెంట్ పదవి ఇచ్చేయడంతో అజిత్ నీరుగారిపోయారు.పైకి గంభీరంగా మాట్లాడుతున్నా,ఇక తిరుగుబాటు చేయకతప్పదనేనిర్ణయానికి వచ్చేశారు.సరిగ్గా ఆ సమయానికి ప్రభుత్వంలో కూడా 'అవసరం' కనిపించింది. అజిత్ గ్రూపుపై వలవిసిరిన బిజెపికి తేలిక గానే ఫలితం లభించింది.అజిత్‌కుకూడా గట్టిఆసరా దొరికినట్లయింది.అందుకే హఠాత్తుగా తన వర్గం ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలను వెంటబెట్టుకొని ఆలస్యం చేయకుండా శివసేన-షిండే,బిజెపి కూటమిలోకి దూకేశారు.అక్కడ షిండే గ్రూపు ప్రస్తుతంప్రమాదానికి దగ్గరలోఉంది. ఆ గ్రూపు ఎమ్మెల్యేలపై ఏక్షణంలోనైనా అనర్హత వేటుపడవచ్చు. అది జరిగితే ప్రభుత్వం పడిపోకుండా కాపుకాయడానికి వారికి అజిత్ గ్రూపు అవసరం ఏర్పడింది. ఆ గ్రూపు గాలానికి చిక్కగానే మంత్రి పదవులిచ్చేసి రాచమర్యాదలు చేశారు.ఇక శరద్‌పవార్ వైపు ఉన్నది ఓ దజనుమంది ఎమ్మెల్యేలే అని వినిపి స్తోంది.అయినా తన గాంభీర్యంతగ్గకుండా 'నేనేఎన్సీపి అధ్యక్షుడిని.అజిత్ గ్రూపు బహిష్కరిస్తా' అంటున్నారు.అసలు శరద్‌కు ఇదంతా తెలియకుండానే జరుగుతున్నదా?అని ప్రశ్నిస్తున్నవారు కూడాఉన్నారు. ఇడి వలలో చిక్కకుండా ఉండేందుకు ఆయన రెండేళ్లుగా బిజెపివైపు మొగ్గుచూపుతున్నారనీ, అంతటి 'పెద్ద మనిషి' బిజెపిలో చేరడంభావ్యం కాదుగనుక,అజిత్‌కు ఓ మూడు దజన్ల మంది ఎమ్మెల్యేలను కూడా ఇచ్చి ఎన్డీయెలోకి పంపారనిభావిస్తున్నవారు కూడాఉన్నారు. నిజం ఏమిటో మరికొద్దిరోజులలోతెలుస్తుంది. అజిత్ సిఎం కూడా అవుతారనీ, ఆయన కల కూడా అదే గనుక కొద్దిరోజులలోనే ఆ ముచ్చటా తీరుతుం దనీ అంటున్నారు.అదికూడా జరిగితే ఈ మొత్తం వ్యూహంలో పవార్‌పాత్రలేదని కూడా చెప్పలేం.చూడాలి.●

# ఎన్నికల బరిలోకి కంప్యూటర్ ఇంజినీర్

మెక్సికో

**గన్ని మోహన్**

లాటిన్ అమెరికా దేశం, ఉత్తరఅమెరికా దేశాల్లో భాగంగా ఉన్న మెక్సికో ఇపుడు అధ్యక్ష ఎన్నికలకు సమాయత్తం అవుతోంది. ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెజ్ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రెడార్ పదవీ కాలం పూర్తి కావస్తుండటంతో ఇపుడు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఒక పారిశ్రామిక వేత్త, కంప్యూటర్ ఇంజనీర్ అధ్యక్షపదవి రేసులోకి వచ్చింది. మెక్సికో చరిత్రలోనే మొదటిసారిగా ఇపుడు దేశ ప్రథమ మహిళగా ఎన్నికయ్యేందుకు తానుసైతం పోటీలో ఉన్నట్లు గ్జోచిట్లె గాల్వెజ్ ప్రకటించింది. ప్రస్తుతం ప్రతిపక్ష సెనేటర్‌గా ఉన్న గాల్వెజ్ మెక్సికో మూలాలున్న మహిళగా వివిధ కార్యక్రమాల్లో పేరు గాంచింది. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికలకుగాను ఈ 60యేళ్ల కంప్యూటర్ ఇంజినీర్, టెక్నాలజీ కంపెనీ యజమాని ఇపుడు వార్తల్లోకి వచ్చింది. మెక్సికో మొత్తంగా ఇపుడు ఈమె పేరు మారుమోగుతోంది. అధికారపార్టీని ఓడించేందుకు ఆమెకు అన్ని అర్హతలు సామర్థ్యం ఉందని ప్రతిపక్షం భావిస్తోంది. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల్లో గాల్వెజ్‌కనుక గెలిస్తే లాటిన్ అమెరికా దేశంలో మొదటిసారి మహిళ దేశ అధ్యక్షపదవిని చేపట్టిన రికార్డును గాల్వెజ్ సాధిస్తుంది. ఆమెకున్న తెరవెనుక నేపథ్యమే ఆమెపేరును ప్రతిపక్షం వెలుగులోకి తెచ్చిందని మెక్సికో అధికారపక్ష నేతలు పేర్కొంటున్నారు. సాధారణ మెక్సికన్లపై సామాన్య,మధ్యతరగతిపై ప్రస్తుత అధ్యక్షుడు ఎంత మాత్రం ఫోకస్ పెట్టలేదన్నది ప్రతిపక్ష సభ్యులవాదన. సంపన్నులు, వర్ణవివక్ష, శ్వేతజాతి టైకూన్లు వంటి వారికి మాత్రమే ఎక్కువప్రాధాన్యత లభించిందని అందువల్లనే ఈసారి లోపెజ్ ఒబ్రేడార్‌కు ఎన్నికల్లో వ్యతిరేకత పెరుగుతుందన్న అంచనాలు కూడా లేకపోలేదు. ప్రస్తుతం ఆమె కన్సర్వేటివ్ ప్రతిపక్షం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఆమె అబార్షన్ హక్కులకు మద్దతిచ్చారు. ఎల్జీబిటిక్యూ హక్కులు, అధ్యక్షుడి సాంఘిక సంక్షేమ పథకాలు సైతం అమలు చేయాల్సిన అవసరం ఉందంటూ ఆమె గళమెత్తి పార్లమెంటులో తన వాణిని సమర్థవంతంగా వినిపించారు. ప్రస్తుతం ప్రజల్లో ఉన్న ఆదరణను చూస్తే అధ్యక్షుడు లోపెజ్ఒబ్రెడార్‌కు 68శాతంరేటింగ్ లభిస్తోంది. ఎలాంటి ప్రయోజనాలు పొందలేని మెక్సికన్లను దగ్గరుకు తీసుకునేందుకు ఇపుడు లోపెజ్ చేస్తున్న ప్రణాళికలే రేటింగ్‌పెరగడానికి దోహదంచేసాయి. ఆరేళ్ల కాలపరిమితి తర్వాత వామపక్ష కూటమి ఏకస్వామ్య విధానాలున్న అధ్యక్షుడి స్థానంలో మరొకరికి ప్రాధాన్యతనిస్తేనే మెక్సికో అన్నిరంగాల అభివృద్ధికి దోహదంచేసినట్లవుతుందని అక్కడిప్రజలు కూడా భావిస్తున్నారు.అందువల్లనే కంప్యూటర్ ఇంజినీర్ మహిళ గాల్వెజ్ ఈ అధ్యక్షపదవికి రేసులోకి వచ్చారు. అంతేకాకుండా ఎన్నికలకుముందు తన అభ్యర్థిత్వం రిజిస్ట్రేషన్‌కు ఆమె ఎంతోనిరాడంబరంగా ఒక సైకిల్‌పై వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటే ప్రజల్లోకి వెళ్లేందుకు అవసరమైన ఆకర్షణీయ మార్గాలన్నింటిపైనా ఆమెకు అవగాహన ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ప్రస్తుత మూడుపార్టీల సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో ఆమెప్రధాన ప్రత్యర్థి వృద్ధ చట్టసభ ప్రతినిధి శాంటియాగో క్రీల్. ఇపుడున్న మెక్సికో రాజకీయ వాతావరణంలో ప్రస్తుత అధ్యక్షుడు ఇప్పటికే ప్రత్యర్థులపై విమర్శల బాణాలు సంధించడం ప్రారంభించారు. గాల్వెజ్‌ను ఒక మాఫియాగా అభివర్ణించడం ప్రారంభించి ఆదిలోనే విమర్శల పాలయ్యారు. ఒక మహిళ, వాణిజ్యవేత్తపై ఇలాంటి విమర్శలు చేయడం చూస్తుంటే లోపెజ్ఒబ్రెడార్‌కు ఓటమి భయం మొదలయిందని తెలుస్తోందని విపక్షాలు ధనుమాడుతున్నాయి. లాటిన్ అమెరికా దేశాల్లోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా ఉన్న మెక్సికో అమెరికాతో సరిహద్దులు పంచుకుంటున్నది. డ్రగ్స్ మాఫియా మూలాలు కూడా ఇక్కడే ఎక్కువ. తరచూ తుపాకుల మోతలతో దద్దరిల్లే సరిహద్దుప్రాంతంలో అమెరికా నిత్యం మెక్సికోనుంచి వస్తున్న అక్రమ వలసలపై పటిష్టమైన నిఘా వ్యవస్థను అమలు చేస్తోంది. మెక్సికోకు చుట్టూ కూడా అమెరికాలోని కాలిఫోర్నియా, ఆరిజోనా, న్యూమెక్సికో, టెక్సాస్‌లు సరిహద్దును కలిగి ఉన్నాయి. మొత్తం మూడుదేశాలతో సరిహద్దు ఉన్నప్పటికీ అత్యధికంగా అమెరికాతోనే 3141 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉండటంతో మెక్సికో ఎన్నికల్లో అమెరికా ప్రభావం కూడా భారీగా ఉంటుందనడంలో సందేహంలేదు. ప్రపంచ ఆర్థిక వేదిక అధ్యయనంలోనే గాల్వెజ్‌ను భవిష్యత్తు వంద మంది వాణిజ్య, పారిశ్రామిక వేత్తల్లో ఒకరిగా గుర్తించింది. ఎలాంటి సమస్యపైన అయినా సరే నిష్కర్షగా మాట్లాడే గాల్వెజ్‌కు ప్రజల్లో కూడా ఇప్పటినుంచే ఆదరణ పెరుగుతోందని అక్కడ పత్రికలే ఘోషిస్తున్నాయి. 2000 సంవత్సరం నుంచి రాజకీయంగా కెరీర్‌ప్రారంభించిన గాల్వెజ్ వెనుదిరిగి చూడలేదు. మెక్సికో సిటీకి మూడేళ్లపాటు మేయర్‌గా పనిచేసిన ఆమెకు క్రియాశీల రాజకీయాల్లో ఆరితేరిన అనుభవం ఉన్నదృష్ట్యా ఇపుడు మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునేందుకు మెక్సికోప్రజలు ఆసక్తి చూపిస్తున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రెడార్‌పై ఇప్పటికే విమర్శలు సంధించారు. తనపై అనుకోని విధంగా అప్రజాస్వామిక విమర్శలు సంధిస్తున్నాడని అయినా తనను గౌరవిస్తే చాలని, ముందు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలంటూ గాల్వెజ్ తన రాజకీయ ప్రచారం షురూ చేసింది. ఇపుడు అధ్యక్ష ఎన్నికలకు రిజిస్ట్రేషన్‌ప్రక్రియ మాత్రమే ముగిసింది. తదనంతరం ఇక ప్రచారంలో ఇరువురునేతలు పోటాపోటీగా కత్తులు దూసేందుకు తమతమ అస్త్రశస్త్రాలను సిద్ధంచేసుకుంటున్నారు. ఎన్నికల్లో కనుక గాల్వెజ్ గెలుపు ఖాయం అయితే మెక్సికో చరిత్రలోనే మొదటిసారి ఒక మహిళ లాటిన్ అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినట్లవుతుంది. ●



గ్జోచిట్లె గాల్వెజ్

# ఆధునిక నాగరికత నేర్పిన అవలక్షణమే మద్యపానం!



సుంకవల్లి సత్తిరాజు

మంచి కంటే చెడుకు ఆకర్షణ ఎక్కువ. వ్యసనాలకు దూరంగా ఉంటూ సక్రమమైన పద్ధతిలో జీవించమని ఉద్బోదిస్తే అది ఎవరికీ నచ్చదు. చెడును ఆస్వాదిస్తూ, జీవితాలను ఆర్థికంగానూ, ఆరోగ్యపరంగానూ నాశనం చేసుకుంటూ రేపటి సంగతి మనకెందుకులే ఈ రోజు ఆనందంగా బతికేద్దాం అనే తాత్కాలిక మానసికానందం కోసం వ్యసనాల్లో మునిగి తేలుతూ ఆ వ్యసనాలలోనే సుఖాలను అన్వేషించే నూతన తరం రూపొందింది. వ్యసనాలతో యువత నాశనమైపోతున్నది. జూద క్రీడతోపాటు మద్యం కూడా అతిపెద్ద వ్యసనంగా జనబాహుళ్యంలోకి చొచ్చుకువచ్చింది. మాదకద్రవ్యాలు కూడా అందుబాటులోకి రావడం అత్యంత ఆందోళనకరం.తాగుడు అనే ఒక అలవాటు పలురకాలుగా రూపాంతరం చెంది,పాశ్చాత్య నాగరిక భాషలో 'ఆల్కహాలిజం'గా స్థిరపడింది. దీనినే స్థూలంగా మద్యంపానం అంటారు. మన ప్రాచీన గ్రంథాల్లోను, చరిత్రలోను మద్యం గురించిన ప్రస్తావన గమనించవచ్చు.ప్రాచీన సంస్కృతికి, సమాజానికి మద్యానికి మధ్య అవినాభావ సంబంధమున్న మాట వాస్తవం. సురాపానం దానవ సంస్కృతిలో ఒక భాగంగా మారి, అదొక వ్యసనంలా తయారై, దేవదానవ సంగ్రామంలో అసురుల పతనానికి దారితీసింది. మద్యంమత్తులో పడి, పరాక్రమవంతులైన దానవులు పరాజితులుగా మారిన సంఘటనలు మత్తుకు దూరంగా ఉండవలసిన బాధ్యతను, నీతిని మనకు చాటిచెబుతున్నాయి.మానవ మస్తిష్కాన్ని చల్లబరిచి,శారీరక అలసటనుదూరం చేసి,మరుసటి రోజు పనులకు బలాన్ని చేకూర్చే సహజ సిద్ధమైన ప్రక్రియ నిద్ర. శారీరక శ్రమ చేసిన వారికి ఎలాంటి ఔషధాల సహాయం లేకుండా హాయిగా నిద్రపడుతుంది. మానసికంగా నలిగిపోయి, జీవితంలో అలసిపోయి,ప్రశాంతత కోల్పోయి, నిద్ర కూడా కరవైన వారు గతంలో అరుదుగా మద్యాన్ని ఆశ్రయించేవారు.'కల్లు' మత్తును కలిగించే సహజసిద్ధమైన హానిరహిత పానీయంగా మన పూర్వీకుల కాలం నుండి ప్రతీతి. కల్లుగీత ఒక వృత్తిగా ఈనాటికీ కొనసాగుతున్నది. సారా కూడా ఒకప్పుడు హానిరహితంగా ఉండేది. దురదృష్టవశాత్తూ 'సారా' కూడా నేడొక పెద్ద వ్యాపార సామ్రాజ్యంగా మారింది. విపరీతమైన కల్తీ కారకాలతో నింపబడి, ప్రాణాలకు ప్రమాదంగా తయారైనది. నీరు, యూరియా,అమ్మోనియా, బ్యాటరీపొడి, కుళ్లిన పళ్లు, నల్లబెల్లం, ఇతర పదార్థాలతో సారా తయారు చేసి, చౌక ధరతో ప్రజలకు అందుబాటులో ఉంచడంవలన ఎక్కువమంది ప్రజలు సారా లేదా గుడుంబాకు అలవాటుపడుతున్నారు. హానికారకమైన రసాయనాలు సారాలో చేరడంవలన అనేక మంది మృత్యువాతపడుతున్నారు.ఆల్కహాల్ మత్తును కలిగించే ఒక గమ్మత్తయిన పానీయం. ఆల్కహాలిజం ఒక అనారోగ్యకరమైన వ్యసనం. ప్రపంచంలో కొన్ని దేశాల ప్రజలకు అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి మద్యాన్ని సేవించడం అలవాటుగా మారింది. అలాంటి దేశాలను చూసి మనం కూడా మద్యపానాన్ని ఒక ట్రెండ్‌గా మార్చుకోవడం దురదృష్టకరం. కాలప్రవాహంలో ఎన్నెన్నో కొత్త మార్పులు వచ్చాయి.మున్ముందు మరిన్ని మార్పులతో కొత్తప్రపంచం మన ముంగిటకు రానున్నమాట వాస్తవం. కాలానికి అనుగుణంగా మనం కూడా మారడం సహజం.అయితే ఈ మార్పు సక్రమంగా సజావుగా ఉండాలి. కాలప్రవహంలో ఎన్నో సంస్కృతులు, అలవాట్లు, వ్యసనాలు కొట్టుకువస్తుంటాయి. చెడును వదిలేసి మంచిని స్వీకరించి, విజ్ఞతతో ప్రవర్తించి, దేశ భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని, నిర్మాణాత్మక ఆలోచనలతో సహేతుకమైన మార్పును స్వీకరించి ముందుకు సాగడం మనకర్తవ్యం. భారతీయ సంస్కృతిలో పాశ్చాత్యనాగరికత విస్తృతంగా పెనవేసుకుపోయింది. ఇదే సందర్భంలో పాశ్చాత్య నాగరికతా ప్రవాహంలో భారతీయ విలువలు కూడా కొట్టుకుపోతున్నాయి. మంచి జీవన శైలిని, ఆహారపుఅలవాట్లను మనం కూడా వదిలేసాం. ఆధునికత్వం పెరుగుతున్నది. ఇదే సందర్భంలో విదేశీవ్యసనాలు కూడా స్వదేశంలో ఒక నాగరికతలా, ఆధునికతలా వచ్చి చేరాయి. ఈ నేపథ్యంలో మనదేశంలో మద్యం సేవించడం ఒక ఫ్యాషన్‌గా మారి, చివరికి మానుకోలేని వ్యసనంగా రూపాంతరం చెందింది.మద్యం వలన దేశ నిర్మాణంలో కీలకభూమిక పోషించవలసిన యువతరం శక్తి సన్నగిల్లుతున్నది. మద్యాన్ని ఏరూపంలో సేవించినా అది వ్యక్తిగత నష్టంతో



పాటు, కుటుంబాలకు, సమాజానికి ప్రమాదకరంగా మారుతున్నది.సరదాకోసమో, స్నేహితుల బలవంతం వల్లనో చిన్న మోతాదులో చిన్నఅలవాటుగా మొదలై అదొక పెద్ద వ్యసనమై మానసిక, బలహీనతగా మారి, మెదడును విధ్వంసం చేసి, శరీరాన్ని ఛిద్రం చేసి,చావును తుది బహుమతిగా అందిస్తున్నది. 'ఆల్కహాల్ సేవించడం సమాజాన్నితిరోగామి పథంలో నడిపించడమే. ఎన్నో కుటుంబాలు మద్యం మహమ్మారికి సర్వనాశనమైపోతున్నాయి. పగలంతా కాయకష్టం చేసి చిందించిన చెమట చుక్కల ప్రతిఫలమంతా పొద్దుపోయే సరికి మద్యం దుకాణాల్లో నోట్ల కట్టల రూపంలో నింపబడుతున్నది.తాగిన మత్తులో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. తప్పతాగి మద్యంమత్తులో అసభ్యంగా ప్రవర్తిస్తూ,రోడ్లపైపడి దొర్లడం, తోటివారికి ఇబ్బంది కలిగించడం వంటి ఒక మానసిక రుగ్మతలకు మద్యం ఒక కారణంగా మారింది. మద్యం తాగి కుటుంబంలోని భార్యాబిడ్డలను శారీరకంగా, మానసికంగా వేధించి చిత్రహింసలు పెట్టడం,నరకాన్ని చవిచూపించడం మద్యపాన ప్రియుల దానవత్వ లక్షణాలకు నిదర్శనం. స్త్రీలను హింసించి కుటుంబాల ఆర్థిక స్థితిని చిన్నాభిన్నం చేయడం తాచెడిన కోతి వనమంతా చెరిపిన చందంగా తాము చెడిపోవడమే కాకుండా ఇతరులను చెడగొట్టిమద్యం మత్తులోకి దింపి తాము ప్రశాంతతను కోల్పోయి ఇతరులకు మానసిక ప్రశాంతత లేకుండాచేయడం క్షంతవ్యమా? మద్యం మత్తులో పడి ఇల్లూ,ఒళ్లూ గుల్ల చేసుకొని కుటుంబ సభ్యులనుకూడా రోడ్డుకీడ్చడం మానవత్వమా?కుటుంబ బాధ్యతలు భుజాన వేసుకొని పెద్ద దిక్కుగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమపౌరులను అందించవలసిన పెద్దలు మద్యానికి దాసోహమై, తమ బాధ్యతను విస్మరించి, వారిముందే మద్యాన్ని సేవిస్తూ, అసభ్యంగా ప్రవర్తించడం వలన పిల్లలు కూడా చిన్న వయసులోనే మద్యపానానికి అలవాటుపడి భ్రష్టులుగా మారిపోతున్నారు. మద్యం దొరక్కపోతే నాటుసారావైపు దృష్టి మరల్చి భయంకరమైన విషపదార్థాలతో నిండిన సారాతాగి మరణించడం,మానసిక రుగ్మతలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకోవడం సమాజవికాసమా? వినాశనమా? ఆల్కహాల్ వినియోగం నేటి ప్రపంచంలో విస్తృతంగా ఉంది. భారతదేశంలో మద్యాన్ని నిషేధించాలన్న డిమాండ్ స్వాతంత్ర్య పోరాట కాలంలోనే మొదలైంది. 1977లో అప్పటి ప్రధాని మొరార్జీదేశాయ్ నాయకత్వంలోని జనతాప్రభుత్వం మద్యనిషేధానికి ప్రయత్నం చేసింది. జాతీయ మద్యపాన నిషేధానికై విధివిధానాలు రూపొందించింది. ఆ సమయంలో జనతాపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మద్యనిషేధం కొంతమేరకు అమలైంది. లక్షద్వీప్, గుజరాత్, బీహార్, నాగాలాండ్, మిజోరాం లాంటి రాష్ట్రాలుసంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలు పాక్షిక నిషేధ చట్టాలను తీసుకువచ్చాయి. కొన్ని సందర్భాల్లో చట్టాలను సడలించాయి.హర్యానా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మద్యనిషేధ చట్టాన్ని తీసుకువచ్చి అమలుచేయలేక ఉపసంహారించుకున్నాయి. 1991సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాలో దూబగుంటకు చెందిన రోశమ్మ మద్యపాన నిషేధ ఉద్యమాన్ని ప్రారంభించింది. ఒకేఒక మహిళ పట్టుదలతో ఆ గ్రామంలో మొదలైన మద్యపాన నిషేధ ఉద్యమం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా ఉవ్వెత్తున లేచి 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధానికి దారితీసింది. అయితే కల్తీసారా విచ్చలవిడిగా తయారు కావడం, ఇతరరాష్ట్రాల నుండి మద్యం అక్రమంగా రాష్ట్రానికి రావడంతోపాటు పలు ఆకస్మిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో మద్యనిషేధం చివరకు ఎత్తివేయబడింది. గాంధీ పుట్టినరాష్ట్రం కాబట్టి గుజరాత్‌లో మద్యనిషేధం తప్పనిసరిగా అమలు చేస్తున్నారు. ఇక బీహార్‌లో 2016 ఏప్రిల్ 5నుంచి నిషేధం అమలవుతోంది. నాగాలాండ్, మిజోరం, లక్షద్వీప్‌లో కూడా మద్యనిషేధం ఉన్నాఅమలుతీరు ఆశాజనకంగా లేదు.మద్యనిషేధం వల్లప్రభుత్వాల ఆదాయం తగ్గినా కుటుంబాల ఆదాయం పెరుగుతుంది. జీవనప్రమాణాల స్థాయి పెరుగుతుంది. ఎక్కడైతే మానవమేధస్సును మత్తుఆవహిస్తుందో అక్కడఅభివృద్ధికి ఆస్కారముండదు. భవిష్యత్తుకు చోటుండదు.పొరపాటో, గ్రహపాటో తెలియని సందిగ్ధంలో ఆవహించి అలవాటు వ్యసనంగా మారితే మానవ మస్తిష్కాన్ని వశపరుచుకుని మన ఆలోచనా విధానాన్ని తప్పుదారి వైపుమళ్లిస్తే సమాజం వినాశనంవైపు పయనిస్తుంది. మద్యం సమాజానికి పెనుశాపం. మద్యం మత్తును వదిలించుకుంటేనే సమాజం సుఖశాంతులతో వర్ధిల్లగలదు. ●




# దండయాత్రకు 500 రోజులు

## ఉక్రెయిన్‌పై రష్యా మారణహోమం

## లక్షలకోట్ల డాలర్ల ఆస్తి నష్టం, లక్షల్లో నిరాశ్రయులు

**కీవ్,జులై 8:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి 500 రోజులు పూర్తికావచ్చింది. గత ఏడాది ఫిబ్రవరి 24 వతేదీ ప్రత్యేక సైనిక చర్య పేరిట మాస్కో ఉక్రెయిన్‌పై దాడులుప్రారంభించింది. ఇప్పటికీ యుద్ధం జరుగుతూనే ఉంది. ముగింపుదిశగా ఎటువంటి సంకేతాలు లేవు. మరోవైపు రష్యా సేనలు భీకర దాడులతో ఉక్రెయిన్‌లో ఆస్తి, ప్రాణనష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. మొదట్లో మాస్కో దూకుడుకనబరిచినా తర్వాత కీవ్‌సైతం పశ్చిమదేశాల ఆయుధ సాయంతో ఎదురుదాడులకు దిగుతోంది. ఈ క్రమంలోనే ఈ యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో ఇప్పటివరకూ తొమ్మిదివేలమందికిపైగా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి తాజాగా నివేదిక ప్రకటించింది. మృతుల్లో 500 మంది చిన్నారులు కూడా ఉన్నారని, ఉక్రెయిన్‌లో సమితి మానవహక్కుల పర్యవేక్షణ మిషన్ తెలిపింది. వాస్తవానికి ఈసంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుందని వెల్లడించింది. యుద్ధంలో పౌరమరణాలను తీవ్రంగా ఖండించింది. 2022తో పోలిస్తే ఈ ఏడాది మృతులసంఖ్య సగటు తక్కువగా ఉన్నప్పటికీ మే,జూన్‌నెలల్లో మళ్లీపెరిగాని సమితి వెల్లడించింది. ఈ యుద్ధంలో ఇరువైపులా వేలాదిమంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్యపై అటు రష్యాగాని, ఇటు ఉక్రెయిన్‌కానీ నిర్దిష్టమైన ప్రకటన చేయలేదు. అయితే జులై ఏడునాటికి 2.32 లక్షలమంది రష్యన్‌సైనికులు చనిపోయినట్లు ఉక్రెయిన్ రక్షణశాఖ ప్రకటించింది. మరోవైపు 63 లక్షలమంది ఉక్రెనియన్లు శరణార్థులుగా మారినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. 60 లక్షలమంది నిరాశ్రయులయ్యారని వివరించింది.ప్రస్తుతం ఉక్రెయిన్‌భూభాగంలో దాదాపు 17శాతం వరకూ రష్యా ఆక్రమణలో ఉన్నట్లు అంచనావేసింది. అమెరికా నాయకత్వంలోని నాటోకూటమి తూర్పువైపుగా విస్తరణను వ్యతిరేకిస్తున్న రష్యా అధినేత పుతిన్ ఉక్రెయిన్‌ను అందులోచేర్చుకునే ప్రయత్నాన్ని నిలువరించే క్రమంలో ఆదేశంపై సైనికచర్య ప్రారంభించారు. పేరు రష్యా ఉక్రెయిన్ యుద్ధమే అయినా ప్రస్తుతం నాటో రష్యాలమధ్య ప్రఛన్న యుద్ధంలా తయారైంది. రష్యాపై ఎదురుదాడులకు వీలుగా పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌కు భారీ ఎత్తున ఆయుధ సాయం అందిస్తున్నాయి. తాజాగా అమెరికా క్లస్టర్ బాంబులను అందచేస్తామని ప్రకటించింది.

## మా నిర్ణయం సరైనదే..సమర్థించుకున్న బైడెన్



**వాషింగ్టన్, జులై 8:** ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య మొదలుపెట్టి 500 రోజులవుతోంది. మొదట్లో తీవ్రంగా నష్టపోయిన ఉక్రెయిన్, పశ్చిమ దేశాల ఆయుధ సాయంతో క్రమంగా మాస్కోపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా కీలక ప్రకటన చేసింది. అత్యంత ప్రమాదకర 'క్లస్టర్ బాంబు'లను అందచేయాలని నిర్ణయించింది. భారీ పౌరనష్టం కలిగించే ఈ ఆయుధాల సరఫరాపై మానవ హక్కుల సంఘాల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్నప్పటికీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ఉక్రెయిన్ వద్ద ఆయుధ నిల్వలు నిండుకుంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బైడెన్ వెల్లడించారు. ఈ కఠిన నిర్ణయాన్ని తీసుకునేందుకు తనకు సమయం పట్టిందని పేర్కొంటూ, దీనిపై మిత్రదేశాలతోనూ సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. మరోవైపు అమెరికా జాతీయ భద్రత సలహాదారు జేక్ సలీవాన్ ఈ వ్యవహారంపై మాట్లాడుతూ, క్లస్టర్ బాంబుల తీవ్రత గురించి తమకు తెలుసని, అందుకే వీలైనంత కాలం ఈ నిర్ణయాన్ని వాయిదా వేశామన్నారు. అయితే ఉక్రెయిన్ వద్ద ఆయుధ సామగ్రి అయిపోతోందని, యుద్ధ సమయంలో ఆ దేశాన్ని ఆయుధాలు లేని నిస్సహాయ స్థితిలో వదిలేయలేమని చెప్పారు. అమెరికా నిర్ణయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమయోచిత చర్యగా పేర్కొనగా, రష్యా మాత్రం ఖండించింది. అమెరికా తీసుకున్న తప్పుడు నిర్ణయం కారణంగా, ఇప్పుడు అమాయక పౌరుల ప్రాణాలకు యేళ్ల తరబడి ముప్పు పొంది ఉంటుందని రష్యా విమర్శించింది. ఇదిలా ఉండగా, ఈ యుద్ధంలో రష్యా ఇప్పటికే క్లస్టర్ బాంబులను ఉపయోగిస్తోన్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం విదితమే.

## వలసల ఎఫెక్ట్..కుప్పకూలిన డచ్ ప్రభుత్వం



**అమెస్టర్‌డామ్, జులై 8:** వలసల సమస్య నెదర్లాండ్స్ ప్రధాని పీఠానికి ఎసరుతెచ్చింది. దానిపై సంకీర్ణ కూటమిలో సరిదిద్దుకోలేని స్థాయిలో విభేదాలు రావడంతో మార్ రుట్టే ప్రధానిగా రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను రాజు విల్లెమ్ అలెగ్జాండర్‌కు అందచేశారు. కూటమిలోని పార్టీలతో కలిసి ఒక ఒప్పందాన్ని రూపొందించడంలో విఫలమైనట్లు రుట్టే వెల్లడించారు. నెదర్లాండ్‌ను సుదీర్ఘంగా పాలించిన ఆయన, రాజకీయంగా అత్యంత అనుభవజ్ఞుడు. 2010లో రుట్టే తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. గతేడాది జనవరిలో ఆయన నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం అధికారం చేపట్టింది. అయితే వలసలను నియంత్రించే విధానంపై అంగీకారం కుదరకపోవడంతో 18 నెలల్లోనే సంకీర్ణ ప్రభుత్వం గద్దె దిగింది. దీంతో ఈ యేడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. విదేశీ శరణార్థులతో వలసల శిబిరాలు కిక్కిరిసిపోయాయి. ఆ సమస్యకు నిర్మాణాత్మక పరిష్కారం చూపుతానని మార్క్ రుట్టే హామీ ఇచ్చారు. ఈ క్రమంలో యుద్ధ ప్రాంతాల నుంచి వచ్చే శరణార్థుల బంధువుల సంఖ్యనెలకు 200కు పరిమితం చేస్తానంటూ ఆయన ప్రతిపాదించడంతో అధికార కూటమిలో సంక్షోభం తలెత్తింది. దీనిని కూటమిలోని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇది చివరకు ప్రధాని రాజీనామాకు దారితీసింది.


## కష్టకాలంలో భారత్ ఆపన్న హస్తం

### మరే ఇతర దేశం కూడా భారత్‌వలే ఆదుకోలేదు: శ్రీలంక స్పీకర్ అభయవర్ధనే



**కొలంబో,జులై 8:** తీవ్ర ఆర్థిక సంక్షోభంతో గత ఏడాది శ్రీలంక అతలాకుతలంఅయింది. నిత్యావసర వస్తువులతో పాటు గ్యాస్, డీజిల్, పెట్రోల్, ఔషధాల ధరలు విపరీతంగాపెరిగిపోయి ప్రజలచ జీవనం అత్యంత కష్టంగా మారింది. విసుగెత్తి పోయిన జనాలు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో శ్రీలంకకు భారత్ ఆపన్న హస్తం అందించింది. సుమారు 4 బిలియన్‌డాలర్లమేర ఆర్థిక తోడ్పాటుతోపాటు ఔషధసామగ్రి తదితరరూపాల్లో సాయం అందించింది. ఇదే విషయాన్ని శ్రీలంక పార్లమెంటు స్పీకర్ మహింద యాప అబేయవర్ధన తాజాగా గుర్తుచేసారు.కష్టకాలంలో భారత్ తమకు అండగా నిలిచిందని, లేనిపక్షంలో దేశంలో మరో రక్తపాతం జరిగి ఉండేదన్నారు. భారత్‌ను విశ్వసనీయ మిత్ర దేశంగా అభివర్ణించారు. భారతీయ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలంబలోలో నిర్వహించిన కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ ఆర్థిక కష్టాల్లో ఉన్నపుడు భారత్ దన్నుగా నిలిచింది. సంక్షోభం మధ్యలో ఆరునెలలపాటు మనుగడ సాగించడానికి ఇది తోడ్పడింది. ఇపుడు కూడా రుణాల పునర్వ్యవస్థీకరణకు 12 ఏళ్లపాటు పొడిగించేందుకు సిద్ధంగా ఉందని విన్నాను. ఇది ఊహించలేదు. భారత్‌చేసిన విధంగా శ్రీలంకకు మరే ఇతర దేశంకూడా సాయం చేయలేదు. ఈ రెండుదేశాలమధ్య నాగరికత, సంస్కృతులమధ్య అనేక సారూప్యతలు ఉన్నాయి. మేం ఇబ్బందుల్లో ఉన్న ప్రతిసారి ఆదుకుంది. ఈ విషయంలో భారత్‌కు ప్రధానిమోడీకి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. శ్రీలంకకు భారత హైకమిషనర్ గోపాల్ బాగ్లే, శ్రీలంక పర్యాటక మంత్రి హారీన్‌ఫెర్నాండో తదితరులు ఈకార్యక్రమంలోపాల్గొన్నారు. ఇదిలా ఉంటే విదేశీ మారకనిల్వల కొరత కారణంగా 2022లో శ్రీలంక తీవ్ర ఆర్థిసంక్షోభంలో కూరుకుపోయింది. దేశవ్యాప్తంగా ప్రజలు ఆందోళనలకు దిగారు. ఈ పరిస్థితులకు అప్పటి అధ్యక్షుడు గొటబయ రాజపక్ష కారణమని నిరసనలు చేపట్టారు. ఈ పరిణామాల నడుమ గత మేనెలలో మహీంద రాజపక్స ప్రధాని పదవికి బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. మరోవైపు అధ్యక్షుడిగా ఉన్న ఆయన సోదరుడు గోటబయ దేశం విడిచి పారిపోయారు. గడచిన రెండు దశాబ్దాలుగా శ్రీలంక రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించిన రాజపక్ష కుటుంబాన్ని అధికారం నుంచి తొలగించడానికి ఈసంక్షోభం కారణమైంది.

# బెంగాల్ ఎన్నికల్లో హింస



**12 మంది మృతి, పలు వురికి గాయాలు**

**కోల్‌కత్తా, జులై 8:** బెంగాల్‌ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఇప్పటివరకూ జరిగిన హింసలో 12 మంది చనిపోయినట్లు తేలింది. లెక్కకు మించిన సంఖ్యలో బలగాలను మొహరించారు. కేంద్ర పారామిలిటరీ, స్థానిక పోలీసులతోపాటు మరింత అదనపు బలగాలు మొహరించినా అల్లర్లు, హింస ఎక్కడా తగ్గలేదు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ముగ్గురు మృతిచెందారు. ఇతర పార్టీలకు చెందిన వారు,స్వతంత్ర అభ్యర్థి కూడా ఒకరు మృతిచెందారు.

శనివారం ఉదయం పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు పోలింగ్‌ప్రారంభం అయింది. కూచ్‌బెహార్ లోని ఒక పోలింగ్ కేంద్రాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు. బ్యాలెట్‌పత్రాలను కాల్చి వేసారు. రాణినగర్‌లో టిఎంసి, సిపిఎం కార్యకర్తలమధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. పలువురికి గాయాలయ్యాయి. డైమండ్ హార్బర్‌లోని ఒక పోలింగ్‌కేంద్రంలో పోలింగ్ మొదలుకాకముందే బ్యాలెట్ బాక్సుల్లో కొంతమంది ఓట్లువేసారని బిజెపి నేతలు ఆరోపించారు. 600 కంపెనీల కేంద్ర బలగాలు, 70వేలమంది రాష్ట్రపోలీసులు బందోబస్తు పర్యవేక్షించినా ఎన్నికల్లో హింస ఎక్కడా తగ్గలేదు. రాష్ట్రంలోని మొత్తం 73,887 పంచాయితీ స్థానాలకు శనివారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్‌ప్రారంభం అయింది. పంచాయితీ ఎన్నికల్లో మొత్తం 2.06 లక్షలమంది అభ్యర్థులు తమ భవిష్యత్తును తేల్చుకోనున్నారు. ఉదయం ఏడు గంటలనుంచే పోలింగ్‌కేంద్రాలవద్ద ఓటర్లు భారీగా లైన్లలో నిలిచారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈఎన్నికలను రాష్ట్రంలోని అన్ని పార్టీలు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. 2018లో జరిగిన బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 34శాతం సీట్లలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఎన్నికయింది.మిగిలిన స్థానాల్లో 90శాతం విజయం సాధించింది. పోలింగ్‌రోజు రేజినగర్, తుపాన్‌గంజ్, ఖర్‌గ్రామ్ ప్రాంతాల్లో ఆశ్చర్యకరమైన సంఘటనలు జరిగాయి. ఆయా ప్రాంతాల్లో తమ పార్టీకి చెందినముగ్గురు కార్యకర్తలుప్రాణాలు కోల్పోయారని టిఎంసి మండిపడింది. దోమ్‌కోల్‌లో మరో ఇద్దరికి బుల్లెట్ గాయాల య్యాయి. శాంతిభద్రతలకోసం కేంద్ర బలగాలను మొహరించాలని బిజెపి, సిపిఎం కాంగ్రెస్‌పార్టీలు పెద్ద ఎత్తున డిమాండ్‌చేసాయని, ఇపుడు ఆ కేంద్ర బలగాలు ఏమయ్యాయనిటిఎంసి మండిపడింది. అదేవిధంగా జల్‌పాయ్‌గురిలో ఓ టిఎంసి అభ్యర్థిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేయగా ఆయన తీవ్రంగా గాయపడ్డారు. బిజెపి కార్యకర్తలే ఈ దాడిచేసారని టిఎంసి ఆరోపించింది. ఘర్షణల నేపథ్యంలో బెంగాల్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టంచేసినా హింసాత్మక సంఘటనలు భారీ ఎత్తున చోటుచేసుకున్నాయి. వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటు ఎన్నికలకోసం అన్ని రాజకీయ పార్టీలు వేటికవే తమ పట్టునునిరూపించు కునేందుకు ఈ ఎన్నికల్లో తాపత్రపడటంవల్లనే హింసాత్మక సంఘటనలు భారీగా చోటుచేసు కున్నట్లు తెలుస్తోంది. రెండు పోలింగ్‌కేంద్రాల్లో బ్యాలెట్ బాక్సులు ధ్వంసం అయ్యాయి. స్వతంత్ర అభ్యర్థి పింటుసింగ్ కుమార్తెపై తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడిచేసారని ఆరోపణలు వచ్చాయి. ఆమె తలపై కాల్చినట్లు తేలింది. తారకేశ్వర్‌ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది. టిఎంసినుంచి టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పింటూ పోటీచేసింది. ప్రస్తుతం ఆయన కుమార్తెకు కోల్‌కత్తా మెడికల్ కాలేజిలో చికిత్స అందిస్తున్నారు.

# అలిసిపోను..వెనకడుగు వేయను!



### మొరార్జీ ప్రధాని అయ్యేనాటికి వయసెంతో తెలుసా?

### అజిత్ వ్యాఖ్యలపై శరద్‌పవార్ ఘాటైన కౌంటర్

**ముంబయి, జులై 8:** మహారాష్ట్ర రాజకీయాల్లో ఇపుడు ఎన్సీపీ కేంద్ర బిందువుగా మారింది. బాబాయిపై తిరుగుబాటుచేసిన అబ్బాయి అజిత్‌పవార్ డిప్యూటి సిఎం కావడంతోపాటు మరో ఎనిమిది మందికి కేబినెట్ మంత్రిపదవులు సాధించుకని ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంతో కలిసి నడిచారు. ఒకవిధంగా చెప్పాలంటే బిజెపికి అనుకూలంగా మారి పనిచేసినట్లయింది. దీనితో శరద్‌పవార్‌స్థాపించిన ఎన్సీపీకి నిలువునా చీలికలు వచ్చాయి. 83 ఏళ్ల వచ్చాయి. ఇక మీరు విశ్రాంతి తీసుకోండి.నాకు ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష, లక్ష్యం ఉన్నాయి. బిజెపిలో లాల్‌కృష్ణ అధ్వాని వంటి వారిని ఆదర్శంగా తీసుకోండి అంటూ బాబాయ్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించిన అజిత్‌ఫవార్‌కు శనివారం శరద్‌పవార్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తల ప్రేమాభిమానాలు ఉన్నంతవరకూ తాను క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతానని స్పష్టంచేసారు. మొరార్జీదేశాయి ఏవయసులో ప్రధాని అయ్యారో తెలుసా,నేను ప్రధాని లేక మంత్రిని కావాలను కోవడం లేదు. కానీ దేశ ప్రజలకు నాసేవలు అందించాలనే భావిస్తున్నాను. నేను ఇంకా వృద్ధుడిని కాలేదు. అని అజిత్‌కు కౌంటర్ ఇచ్చారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గతంలో పలికిన వ్యాఖ్యలు గుర్తుచేసారు. నేను అలిసిపోను. పదవీ విరమణ చేయను. నిత్యం జ్వలిస్తూనే ఉంటాను అని అన్నారు. నేను రాజకీయాలనుంచి విశ్రాంతి తీసుకోవాలని చెప్పడానికి వాళ్లెవరు? నాకు ఇప్పటికీ పనిచేసే శక్తి ఉంది అని అన్నారు. అలిసిపోలేదు, వెను కడుగు వేయను అంటూ పవార్ తన అన్న కొడుక్కి తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు.ఎన్సీపీ పార్టీ పగ్గాలు శరద్‌పవార్ తర్వాత అజిత్‌కే దక్కుతాయని అంతా భావించారు. కానీ సీనియర్‌పవార్ మాత్రం తనకుమార్తె సుప్రియా సూలేకు వర్కింగ్‌ప్రెసిడెంట్ పదవిని కల్పించారు. దీని తర్వాతనే అజిత్ తనవర్గంతోకలిసి బిజెపి పంచన చేరారు. తాను శరద్‌పవార్ కుమారుడిని కాకపోవడం వల్లే తనను పక్కనపెట్టారంటూ అజిత్ వ్యాఖ్యలుచేసారు. దీనిపై ఎక్కువగా మాట్లాడదలుచుకోలేదని నాకు కుటుంబ విషయాలు కుటుంబంబయట మాట్లాడటం ఇష్టం ఉండదని ఎన్సీపి అధినేత ఆమాటలపై స్పందించారు. అజిత్ ఫవార్‌కు ఉపముఖ్యమంత్రిగా, మంత్రిగా వివిధ పదవులు దక్కాయని,తన కుమార్తె సుప్రియా సూలేకు ఆ పదవులను ఎప్పుడూ కట్టబెట్టలేదన్నారు. ఆమెకు వాటిని పొందే అవకాశం ఉన్నా సరేదూరంగానే ఉన్నారని గుర్తుచేసారు. కేంద్రంలో మంత్రిపదవికి అవకాశం వచ్చినపుడు కూడా అదివేరేవారికే ఇచ్చామని తెలిపారు. ఇక తిరుగుబాటుచేసిననేతలందరిపైనా అనర్హత వేటు వేయాలనిడిమాండ్ చేస్తామని శరద్‌పవార్ చెప్పారు.

# కేదార్‌నాథ్‌లో ఇకపై మొబైల్స్ బంద్!



**డెహ్రాడూన్, జులై 8:** శివుని ద్వాదశజ్యోతిర్లింగాల్లో ఒక్కటైన కేదార్‌నాథ్ ఆలయ ప్రాంగణంలో ఇటీవల ఒక ప్రేమజంట ప్రపోజ్‌చేసుకున్న విడియోనెట్టింట వైరల్ అయింద.ఇ దీనిపై పలువురు తీవ్ర అభ్యంతరాలు తెలపడంతో కేదార్‌నాథ్ మందిర్ నిర్వాహకులు ఇకనుంచి ఆలయంలోనికి మొబైల్‌ఫోన్లను బంద్‌చేస్తున్నట్లుప్రకటించారు. ఇప్పటికే చాలా ఆలయాల్లో మొబైల్స్‌పై నిషేధం ఉంది. కేదార్‌నాథ్‌లోకూడా నిషేధించాలని కోరారు. ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. దీనిపై స్పందించిన ఆలయకమిటీ త్వరలో మొబైల్‌ఫోన్లను నిషేధిస్తామని ప్రకటించింది. సీనియర్‌పోలీస్ అధికారులకు లేఖరాసింది.భక్తులఫోన్ల భద్రపరిచేందుకు లాకర్‌రూమ్‌లు ఏర్పాటుచేస్తున్నామని, ఇకపై ఆలయ ప్రాంగణంలో ఎవరైనా రీల్స్‌చేసినట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఇలాంటి విడియోలుచేయడంద్వారా భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆలయకమిటీ కార్యనిర్వహణ అధికారి రమేష్‌చంద్ర తివారి పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలోకి ఫోన్‌లు తీసుకురాకుండా గతంలో పలు చర్యలుచేపట్టినా అవి ఫలించలేదని ఆలయ అధికారి అజేంద్ర అజయ్ తెలిపారు.

సోషల్‌మీడియా ప్రభంజనంలో యువత అనేక రకాల విడియోలను చేస్తున్నారు. ఎక్కడ ఉన్నామన్న విషయాన్ని కూడా మరిచి రీల్స్‌చేస్తూ నెట్టింట వైరల్ చేస్తున్నారు. అందులోభాగంగానే కేదార్‌నాథ్‌మందిరంలో కూడా ఈ సంఘటన జరగడంతో అత్యంతపవిత్రమైన మందిరంలో ఇకపై ఇలాంటివి జరక్కూడదని చెక్‌పెడుతూ నిర్వాహకులు పోలీసులకు లేఖలురాసారు.

## నిలిచిపోయిన అమర్‌నాథ్ యాత్ర..

### పంచతర్ణిలో చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు!



**జమ్మూకశ్మీర్, జులై 8:** భారీ వర్షాల కారణంగా వరుసగా రెండో రోజు అమర్‌నాథ్ యాత్ర నిలిచిపోయింది. జమ్మూ-శ్రీనగర్ హైవేపై కొండచరియలు విరిగిపోవడంతో పహల్గాం, బల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేశారు. దీంతో ఈ యాత్రకు వెళ్లిన వేలాది మంది భక్తులు బల్తార్, నున్వాన్ బేస్, భగవతి నగర్ బేస్ క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంచతర్ణి ప్రాంతంలో దాదాపు 1500 మంది యాత్రికులు చిక్కుకుపోయారు. వీరిలో 200 మంది వరకు తెలుగు యాత్రికులు ఉన్నట్లు తెలిసింది. శనివారం తెల్లవారుజామున కురిసిన వర్షాలకు రాంబన్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. ఈ నేపథ్యంలోనే అమర్‌నాథ్ యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. యాత్రికులు జమ్మూ నుంచి బయల్దేరకుండా నిలిపివేసినట్లు చెప్పారు. ఇప్పటికే యాత్ర మధ్యలో ఉన్నవారిని బేస్ క్యాంప్‌ల్లోనే ఉంచినట్లు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం కూడా యాత్రను నిలిపివేశారు. దీంతో యాత్రికులను సమీపంలోని బేస్‌క్యాంప్‌లకు తరలించారు. శనివారం వారిని యాత్ర కొనసాగించొద్దని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం యాత్రికులంతా షెల్టర్ స్టేషన్లలో సురక్షితంగానే ఉన్నారని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు అనుకూలించిన తర్వాత యాత్రను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. 62 రోజుల పాటు జరిగే వార్షిక అమర్‌నాథ్ యాత్రలో దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారు. దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లో 3,888 మీటర్ల ఎత్తులో ఉండే మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు యాత్రికులు పోటెత్తుతారు. ఈ యేడాది కూడా జులై 1న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమవ్వగా, ఇప్పటివరకు 82వేల మందికి పైగా దర్శించుకున్నారు.

# వలపు వలలోపడి రహస్యాలు లీక్

## డిఆర్‌డిఒ సైంటిస్ట్ ప్రదీప్‌పై ఎటిఎస్ ఛార్జిషీట్



**న్యూఢిల్లీ, జులై 8:** పాకిస్తాన్ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ విసిరిన వలపు వలలోనికి డిఆర్‌డిఒ సైంటిస్ట్ వ్యూహాత్మకంగా ఇరుక్కున్నాడు. దేశ రక్షణకు సంబంధించిన అత్యంత రహస్య సమాచారాన్ని చేరవేసాడు.మహిళ మాటలకు ఆకర్షితుడై క్షిపణి వివరాలను అందించేసాడు. రక్షణ రంగానికి చెందిన అత్యంత రహస్యమైన క్షిపణి సమాచారం పాకిస్థాన్‌కు చేరవేస్తున్నట్లు ఆరోపనలపై డిఆర్‌డిఒ శాస్త్రవేత్త ప్రదీప్‌కురుల్కర్ అరెస్టు అయ్యారు. ఈ కేసులో తాజాగా మహారాష్ట్ర ఎటిఎస్ అభియోగపత్రం దాఖలుచేసింది ఇందులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాక్ నిఘా ఏజెంట్ వలపు వలలో పడిన ఆయన ఆమెకు అత్యంత రహస్య విషయాలు పంపించినట్లు పోలీసులు తెలిపారు.ప్రదీప్ కురుల్కర్ మహారాష్ట్రలోని పూణెలోని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ డిఆర్‌డిఒ ల్యాబ్‌డైరెక్టర్‌గాపనిచేస్తున్నారు. ఆయనకు గత ఏడాది జారాదాస్‌గుప్తా పేరుతో ఒక మహిళ పరిచయం అయింది. తానొక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అని యుకెలో పనిచేస్తున్నట్లు చెప్పిన మహిళ తర్వాత ఆయనకు అశ్లీల విడియోలు మెసేజ్‌లు పంపించి ప్రదీప్‌ను స్నేహం ముగ్గులోకిదించింది. వీరిద్దరూ వాట్సాప్‌లో వాయిస్ వీడియో కాల్స్ చేసుకున్నారు. ఈక్రమంలోనే ఆమెకు ఆకర్షితుడయిన ప్రదీప్ భారత క్షిపణి వ్యవస్థకు చెందిన అత్యంత రహస్య సమాచారం రక్షణరంగ ప్రాజెక్టులగురించి సమాచారం ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. డ్రోన్లు, క్షిపణులు, బ్రహ్మోస్, అగ్ని మిసైల్ లాంచర్లు, యుసివి, మిలిటరీ బ్రిగేడింగ్ సిస్టమ్ వంటి పలు రక్షణరంగ ప్రాజెక్టుల గురించి వీరిద్దరూ చాటింగ్‌చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి తన వ్యక్తిగత ఫోన్లో ఉన్న సమాచారాన్ని ప్రదీప్ అమెకు పంపినట్లు తెలిసింది. 2022 జూన్‌నుంచి డిసెంబరుమధ్య ఇద్దరూ చాటింగ్‌చేసినట్లు చార్జిషీట్‌లో వెల్లడించారు. ఆయన కార్యకలాపాలపై అనుమానం రావడంతో డిఆర్‌డిఒ అంతర్గత దర్యాప్తు చేపట్టింది. నిర్ధారణకాగానే ఫిబ్రవరిలోప్రదీప్ జారా నంబరును బ్లాక్‌చేసినట్లు తేలింది. రహస్య సమాచారం ఎవ్వరికీ పంపించవద్దని ఆదేశాలున్నా ప్రదీప్ ఆవిషయాలను జారాతో చెప్పినట్లు ఎటిఎస్ అధికారులు గుర్తించారు. ఐపి అడ్రసుద్వారా ఆమె నంబరునుట్రేస్‌చేయగా పాకిస్థాన్‌నుంచి చాట్‌చేసినట్లు తేలింది. ఆమె పాక్‌నిఘా సంస్థకు చెందిన ఏజెంట్‌గా గుర్తించిన అధికారులు ఈ ఏడాది మే 3వ తేదీ ప్రనదీప్‌ను అరెస్టు చేసారు. ప్రస్తుతం ఆయన జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

## కిడ్నాప్‌చేసి,చితకబాది, కాళ్లునాకించారు

### మధ్యప్రదేశ్‌లో మరో అమానవీయ ఘటన



**గ్వాలియర్,జులై 8:** ఆదివాసీ యువకుడిపై ఒక వ్యక్తి మూత్రవిసర్జనకు పాల్పడిన దారుణఘటన మరవకముందే మధ్యప్రదేశ్‌లో మరో అమానవీయ ఘటన వెలుగు చూసింది. ఓ యువకుడిని కిడ్నాప్ చేసిన కొందరు వ్యక్తులు కదిలేకారులు ఆతడిని చితకబాదారు. అంతటితో ఆగకుండా ఆతడితో బలవంతంగా తమ పాదాలు నాకించి వికృతంగా వ్యవహరించారు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవడంతో పోలీసులు రంగప్రవేశంచేసారు. ఒక యువకుడిని బలవంతంగా కారులోకి ఎక్కించుకున్న కొందరు మార్గమధ్యంలో ఆతడిపైకి దాడికి పాల్పడినట్లు ఆ విడియోలో ఉంది. చెప్పులతో ఆతడి ముఖంపై తీవ్రంగా కొడుతూ అభ్యంతరకరంగా తిట్టారు. తర్వాత ఇద్దరు యువకులు ఆతడితో బలవంతంగా తమ పాదాలను నాకించారు. ఈ తతంగమంతా కారులో ఉన్న మరో వ్యక్తి విడియో తీసాడు. ఈ విడియోకాస్తా వివాదాస్పదంగా మారడంతోపోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. మూడురోజుల క్రితం ఈఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు నిందితులందరూ గ్వాలియర్‌జిల్లాలోని దబ్రా ప్రాంతానికి చెందినవారని పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదుమేరకు ఇద్దరు నిందితులను అరెస్టుచేశామని, మిగిలినవారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. అయితే నిందితులు ఆ యువకుడిపై ఎందుకు దాడిచేసారనేది మాత్రం పోలీసులు వెల్లడించలేదు. మధ్యప్రదేశ్‌లోని సిధిజిల్లాలో ఆదివాసీ యువకుడిపై ఒక వ్యక్తి మూత్రవిసర్జనచేసిన ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారంరేపింది.ఈ ఘటనను తీవ్రంగాపరి గణించిన సిఎం శివ రాజ్‌సింగ్‌చౌహాన్ బాధిత ఆదివాసి యువకుడిని తన ఇంటికి ఆహ్వానించి ఆతడి కాళ్లుకడిగి క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే.

# వచ్చేది కురుక్షేత్ర యుద్ధమే

చంద్రబాబునాయుడు ఐదేళ్ల పాలనలో రూ.3,411 కోట్లు మాత్రమే భీమా చెల్లించారని పేర్కొన్నారు. అయితే గతంలో రాష్ట్రమంతా కరువు జిల్లాలు ఉండేవని, నాడు పంట నష్ట పరిహారం కూడా అధికారంగా ఉండేదని, అరకొరగానే రైతులకు పరిహారం అందించేవారని విమర్శించారు. నేడు నాలుగేళ్ల పాలనలో దేవుడి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి ఒక్క కరువు మండలం కూడా లేకపోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అయినప్పటికీ అధిక వర్షాల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంట నష్టాలకు ఆర్బీకెల ద్వారా నష్టాలను అంచనావేసి ఏ ఒక్క రైతు నష్టపోకుండా భీమాను అందిస్తున్నామన్నారు. నాలుగేళ్ల పాలనలో కోటిన్నర మంది రైతులకు రూ.30వేల985 కోట్లు రైతు భరోసా అందించామన్నారు. నేడు రైతులకు మేలు చేస్తుంటే ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కారుస్తున్నాయని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా రైతులపై భారం పడకుండా ప్రభుత్వమే 100 శాతం భీమాను చెల్లిస్తూ రైతులకు ఒక్క రూపాయి కూడా భారం పడకుండా అండగా నిలుస్తోందన్నారు. తమది రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతుల కోసం విప్లవాత్మక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా ప్రతియేటా రూ.13,500 సాయాన్ని రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్నామని, రైతు భరోసా కేంద్రాలు రైతులకు సంజీవని లాంటిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు ఆధునిక వ్యవసాయంతోపాటు పనిముట్లను అందించడంతోపాటు రైతులకు పంటలకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నామని, రానున్న రోజుల్లో దేశానికే కాకుండా ఇతర దేశాలు కూడా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని మన గ్రామాలకు వచ్చే పరిస్థితిని కల్పిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా ఈక్రాప్ విధానం ద్వారా నిజమైన రైతులకు మేలు జరిగేలా పారదర్శకంగా భీమా, ఇన్‌పుట్ సబ్సిడీ అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఏ సీజన్లో పంట నష్టపోయిన అదే సీజన్లో పంట నష్ట పరిహారం దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ సాయం నేరుగా రైతుల ఖాతాల్లోకి జమా చేస్తున్నామన్నారు. సున్నా వడ్డీ పథకం ద్వారా సకాలంలో రుణాలు చెల్లిస్తూ రైతులకు ప్రోత్సాహంగా సున్నా వడ్డీ పథకాన్ని అందిస్తున్నామన్నారు. గత టీడీపీ పాలనలో సున్నా వడ్డీ పథకాన్ని గాలికి వదిలేసి రైతులను అధ్వాన్నంగా చంద్రబాబు ముంచేశాడని విమర్శించారు. అదే విధంగా ధరల వ్యవస్థను నిలిపి పెట్టేందుకై రూ.3వేలకోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరలు అన్ని పంటలకు అందిస్తున్నామన్నారు. అదే విధంగా పగటి పూట 9 గంటల విద్యుత్‌ను రైతాంగానికి అందిస్తున్నామని, రూ.1700 కోట్లతో ఫీడర్ల వ్యవస్థను పెంచామని పేర్కొన్నారు. ఆక్వారైతులకు కూడా ఒక్క రూపాయికే యూనిట్ విద్యుత్‌ను అందించి అండగా నిలుస్తున్నామన్నారు. ఆర్బీకెల్లో వైఎస్ఆర్ యంత్ర సేవా పథకంలో వ్యవసాయ పనిముట్లను తక్కువ ధరకే అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూములకు పరిష్కారం చూపి సంపూర్ణ భూ హక్కును రైతులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. పశుసంపదను పెంపొందించేందుకై 340 అంబులెన్స్‌లను పశువుల కోసం కేటాయించినట్లు గుర్తు చేశారు. వ్యవసాయ రంగంతోపాటు ప్రత్యామ్నాయంగా రైతులను ఆదుకునేందుకై ప్రైవేట్ డైరీలకు పోటీగా అమూల్ డెయిరీని తీసుకొచ్చామని, జగనన్న పాలవెల్లువతో రైతులకు పాల ధరలు కూడా అనూహ్యంగా పెరిగి పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. మిల్లెట్లను ప్రోత్సహించడంలో భాగంగా చిరుధాన్యాలను రేషన్ దుకాణాల ద్వారా అందిస్తూ చిన్న, సన్నకారు రైతాంగానికి తోడుగా నిలుస్తున్నామన్నారు. వందేళ్ల తర్వాత సమగ్ర భూ సర్వే చేపడుతూ భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు మేలు చేస్తున్నామని పేర్కొన్నారు. సచివాలయాలలోనే సబ్ రిజిస్ట్రార్ చేసే ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఆర్బీకెలను పటిష్టపరచి రానున్న రోజుల్లో భూసార పరీక్షలను చేపట్టి రైతులు అవసరమైనా ఫెర్టిలైజర్ మందుల వాడకాన్ని తగ్గించేందుకు ప్లాంట్ డాక్టర్ విధానంతోపాటు డ్రోన్ల వినియోగాన్ని వ్యవసాయంలో తీసుకొస్తామన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసే ప్రక్రియను చేపడుతున్నామన్నారు. అనంతపురం జిల్లాలో బిటిపి ప్రాజెక్టు గత టిడిపి పాలనలో కేవలం టెంకాయ కొట్టి వదిలేశారని, తాము అలా కాకుండా రూ.542 కోట్లు బిటిపి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కేటాయించబోతున్నామన్నారు. ఇందులో భూ సేకరణకు రూ.208 కోట్లను మంజూరు చేస్తున్నామన్నారు. బిటిపి ప్రాజెక్టు ద్వారా కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గ వారికి మేలు చేకూరుతుందన్నారు. రైతులను మోసం చేయకూడదు, వారిని ఆదుకోవాలన్నదే తమ విధానం అన్నారు. రైతుల విషయంలో నైతికత, నిబద్ధత ఉన్నది దివంగత నేత వైఎస్ఆర్‌కు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలకు మాత్రమే అని అన్నారు. రైతుపై నిబద్ధత లేని వ్యక్తి ఎవరైనా ఉన్నారా అంటే అది చంద్రబాబునాయుడు అన్నారు. రైతు రాజ్యం కావాలంటే వైసీపీ రావాలని, రైతు రాజ్యం, ఆర్బీకెలు, మాట తప్పని పాలన, బటన్ నొక్కే పరిపాలన కావాలంటే తమకు అండగా ఉండాలని, మోసం చేసే పాలన దళారి వ్యవస్థ ఉండే పాలన, పెత్తందారి ప్రభుత్వ పాలన, వెన్నుపోటు ప్రభుత్వం, వరస్ట్ లెగ్ పాలన, దోచుకునే ప్రభుత్వం రావాలంటే చంద్రబాబునాయుడు రావాలని ఏ ప్రభుత్వం మంచి చేసిందో మీరే ఆలోచించుకోవాలని వివరించారు. ప్రజలకు మేలు చేస్తుంటే తోడేళ్లు, గుంట నక్కలు ఏకమై కుట్రలు చేస్తున్నాయని, మీ బిడ్డ మంచి చేశాడని ఉంటే మీరంతా తమ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంకు పలు వరాలను కురిపించారు. ఈ సందర్భంగా రైతుల పంటల భీమాను బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నగదును జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు తరలి రావడంతో సభా ప్రాంగణంతోపాటు కళ్యాణదుర్గం వీధులన్నీ జన సందోహంతో నిండిపోయాయి. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, వై.శివరామిరెడ్డి, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ గౌతమి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డిలతోపాటు పలు కార్పోరేషన్ల చైర్మన్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ జీవితం అందరికి మార్గదర్శనం :మంత్రి రోజా

**నగరి, జూలై 8 ప్రభాతవార్త:** మహానేత వైఎస్ఆర్ ఘనతను చరిత మరవదని పేదలకు సేవ చేయడానికి పుట్టి వారికి సేవ చేసే భాగంలోనే ప్రాణాలు కోల్పోయిన త్యాగమూర్తి అని మంత్రి రోజా కొనియాడారు. మహానేత 74వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని బుగ్గ అగ్రహారం గ్రామంలో సంద్రంలా కదలివచ్చిన జనంతో కలసి భారీ ర్యాలీ నిర్వహించిన ఆమె బుగ్గ అగ్రహారం కూడలి వద్ద మహానేత నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక నేత చనిపోతే రాష్ట్రమంతా కన్నీరు పెట్టిందంటే అది ఒక్క వైఎస్ఆర్‌కు మాత్రమేనన్నారు. ఆయన చేసిన మంచి పనులు అందరిచేత కన్నీరు పెట్టించిందన్నారు. వైఎస్ఆర్ భౌతికంగా దూరమైనా ప్రజల మనసుల్లో చిరంజీవిగా ఉన్నారన్నారు. ఆయన జీవితం మార్గదర్శకమన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవం తెచ్చి రైతుకు ఊపిరి పోసిన నాయకుడు కనుకే ఆయన జన్మదినం రైతు దినోత్సవం అయిందన్నారు. వైఎస్ఆర్ తను లేకున్నా తనయుడైన జగనన్న రూపంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. 14 ఏళ్ళ పాలనలో ఏమీ చేయని చంద్రబాబు నేడు ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఎలాగైనా గెలిచి పోవాలంటూ పగటి కలలు కంటున్నారన్నారు. గతంలో 600 బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ఆయన ఈ ఎన్నికల్లో 6 వేల హామీలు ఇచ్చేందుకైనా సిద్ధమన్నారు. ప్రజలకు బూటకపు మాటలు చెప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడిస్తా, ఓడిస్తా అనడానికి ఆంధ్రప్రదేశ్‌ని గడ్డకాదు బిడ్డ ఇది జగనన్న అడ్డా అంటూ చంద్రబాబుకు దీటైన మాధానమిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి, మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, నగరి, నిండ్ర, ఎంపీపీలు భార్గవి, ధీప, వైస్ ఎంపీపీలు ఢిల్లీ, కన్నియప్ప, పీఏసీఎస్‌చైర్మన్ తిరుమలరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాలన్, బుగ్గ అగ్రహారం సర్పంచ్ రవికుమార్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు అయ్యప్పన్, మున్సిపల్, మండలసచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నగరి, నిండ్ర, విజయపురం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నగరిలో శనివారం ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి రోజా, నాయకులు

# పాత పెన్షన్ విధానం కొనసాగించకుంటే పోరాటం

## కలెక్టరేట్ ఎదుట సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిఘటన

**చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త:** పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, పెన్షన్‌దారులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఎపి రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. కలెక్టరేట్ ఎదుట శనివారం ఎపి రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్రతిఘటన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి చిత్తూరు ఉమ్మడి జిల్లా పరిధిలోని సిపిఎస్ ఉద్యోగులు భారీగా హాజరయ్యారు. ఈ ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న సిపిఎస్‌ను రద్దు చేయడంతో పాటు ప్రతిపాదించి అమలుకు సిద్ధమైన జిపిఎస్ విధనంను రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ విషయంపై చిత్తశుద్ధితో వ్యవహరించకుంటే పోరాటంను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎపి రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర్ల కిరణ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పచర్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, తిరుపతి జిల్లా సిపిఎస్ నాయకులు సునీల్‌కుమార్, శ్రీహరి, వంకిపురం పవన్, మణికంత, ధరణికుమార్, జల్లా శివప్రసాద్, ఈశ్వర్‌నాయక్, నాగరాజు, బార్గవ్ ప్రసాద్, భరత్, సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ప్రతిఘటన నిర్వహిస్తున్న సిపిఎస్ ఉద్యోగులు.

# శ్రీశైలం నుండి దుర్గమ్మకు పవిత్ర సారె




అమ్మవారికి ఆషాడమాసం సారె సమర్పిస్తున్న శ్రీశైలం దేవస్థానం సిబ్బంది, పవిత్ర సారె సమర్పిస్తున్న ఇంద్రకీలాద్రి ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగస్తులు

**ఇంద్రకీలాద్రి, జులై 8, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు, ఆషాడ మాసం పవిత్ర సారె సమర్పించుటకు శనివారం శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం నుండి ఆలయ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి దంపతులు, ఆలయ ఈవో ఎస్ లవన్న దంపతులు మరియు ట్రస్టు బోర్డు సభ్యులు అమ్మవారికి సారె సమర్పణకు రాగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి, ఆషాడం సారె సమర్పించి అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు, ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అందచేశారు. వీరితో ఆలయ ఉప ఈవో పి.గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్టుబోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, సహాయ ఈవో పి.చంద్రశేఖర్, శ్రీశైలం దేవస్థాన అర్చకులు, అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు. వీరికి సారె సమర్పణ, అమ్మవారి పూజలు అనంతరం వారికి వేద పండితుల ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదము అందచేశారు.

**ఇంద్రకీలాద్రి ఇంజనీరింగ్ విభాగం పవిత్ర సారె :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు శనివారం ఇంద్రకీలాద్రిపై ఉద్యోగ సేవలందిస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది ఆషాడ మాసం పవిత్ర సారె సమర్పించుటకు ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబను ఆహ్వానించగా, ఆలయ ఈవో మరియు ఇంజనీరింగ్ విభాగం వారు జమ్మిదొడ్డిలోని దేవతా మూర్తుల వద్ద ఆలయ వైదిక సిబ్బందిచే పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి సారె సమర్పణ కార్యక్రమంలో ఊరేగింపుగా కనకదుర్గానగర్ మీదుగా ఆలయమునకు చేరుకోగా అమ్మవారి పూజలు, సారె సమర్పణ అనంతరం వేద పండితుల వేదాశీర్వచనం అందచేయగా, ఆలయ ఈవో ఇంజనీరింగ్ విభాగము అందరికి శేషవస్త్రము, ప్రసాదము అందచేశారు.

కార్యక్రమంలో ఆలయ ఉప ఈవో పి.గురుప్రసాద్, ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, డిఈ'లు, ఏఈ'లు ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సారె సమర్పణలో విజయవాడ పటమట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం బృందం 120 మంది, కాత్రాయనపాడు నుండి కృష్ణభారతి బృందం 70 మంది, విజయవాడ కె.అనురాధ బృందం 70మంది, డి.రంగవల్లి బృందం 80మంది, పి.సూర్యకుమారి బృందం 70మంది, లక్ష్మి బృందం 50మంది, కృష్ణలంక డి.కృష్ణవేణి బృందం 50మంది, శ్రీనివాసరావు బృందం 50మంది, కెవి లక్ష్మి బృందం 50 మంది మరియు ఇతర బృందములు 1700 మంది భక్తులు అమ్మవారికి సారె సమర్పించుకున్నారు.

**నేటి నుండి దుర్గా ఘాట్ నుండి 2 ఉచిత బస్సులు**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రికి ఆదివారం ఉదయం గం.9.45లకు భక్తుల సౌకర్యార్ధం రెండు (2) ఉచిత బస్సులు ప్రారంభిస్తున్నామని ప్రకటనలో తెలపడమైనది.

# చల్లా కుటుంబంలో మళ్లీ విభేదాలు

## అవుకు పట్టణంలో ఉద్రిక్తత

## పోలీసుల చొరవతో సద్దుమణిగిన గొడవలు

**అవుకు,జూలై8,ప్రభాతవార్త:** దివంగత మాజీ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి కుటుంబంలో మళ్లీ విభేదాలు నెలకొన్నాయి. శనివారం చల్లా పార్టీ కార్యాలయం నందు అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి మరియు అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డిల వర్గాలు ఒకరి పై మరొకరు దాడులు చేసుకున్నారు. రెండు వర్గాల అనుచరులు పరస్పరం వ్యతిరేకంగా గొడవలకు దిగారు. దీంతో అవుకు పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి శాంతిభద్రతలకు భంగం కలగకుండా పరిస్థితిని పోలీసులు అదుపు చేశారు. చల్లా చిన్న కుమారుడు చల్లా భగీరథరెడ్డి అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి చల్లా కుటుంబంలో విభేదాలు మొదలయ్యాయి. చల్లా వర్గం రెండు వర్గాలుగా విడిపోయి చల్లా శ్రీలక్ష్మికి మరియు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తూ వచ్చారు. దీంతో రెండు వర్గాలుగా విడిపోయి చల్లా కుటుంబం వేరు వేరుగా వైసీపీ పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నారు. అయితే వీరి మధ్య గొడవ మరింత పెరిగి పరస్పరం కొట్టుకునే విధంగా ఏర్పడింది. చల్లా కుటుంబంలో చాలా రోజుల తరువాత మళ్లీ గొడవలు రావడంతో అవుకు మండలంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ గొడవలకు కారణం గత రెండు రోజుల క్రితం ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో చల్లా కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడినట్లు అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి తెలియజేశారు. దీంతో చల్లా శ్రీలక్ష్మి వర్గీయులు కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడలేదని ప్రజల తరుపున ప్రజా సమస్యలను ప్రశ్నించామని వారు తెలియజేశారు. దీంతో శనివారం చల్లా పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ జయంతి సందర్భంగా ఇరువర్గాలు జయంతి వేడుకలలో పాల్గొంటుండగా ఇరువర్గాల మధ్య గొడవలు ఏర్పడి కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో చల్లా కుటుంబం ఎంతో ప్రఖ్యాతి గాంచింది. కాని ఇప్పుడు చల్లా కుటుంబంలో విభేదాలు తలెత్తడంతో జిల్లా మొత్తం చర్చనీయాంశమైంది. గత కొద్ది కాలం నుండి ఇరువర్గాల మధ్య ఆధిపత్యపోరు కొనసాగుతుంది. అయితే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చల్లా కుటుంబానికి కాకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరొకరికి సీటు కేటాయించారు. ఈ క్రమంలోనే చల్లా శ్రీలక్ష్మి ఇంటి ఎదురుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి కూడా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. దీంతో ఇరువర్గాలు నిత్యం గొడవలకు దిగుతూ ఉన్నాయి.


వైఎస్సార్సీ కార్యాలయం ఎదుట ఘర్షణ పడుతున్న చల్లా శ్రీలక్ష్మి, ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి వర్గీయులు

# గంజాయి రవాణా గ్యాంగ్ అరెస్ట్

## రెండు కిలోల గంజాయి స్వాధీనం

**జగ్గయ్యపేట, జూలై 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గంజాయి బారినపడి దానికి బానిసలవుతున్న వారి గురించిన సమాచారం విస్తరిస్తున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. శనివారం ఒక చోట గంజాయి కలిగివున్న యువకులు ఉన్నారని, గంజాయిని రవాణా చేస్తున్నారని జగ్గయ్యపేట సిఐ ఎం జానకీరామ్‌కు రహస్య సమాచారం రావటంతో ఎస్ఐ బివి రామారావుతో పాటు సిబ్బంది మెరుపు దాడిచేసి ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి నుండి రెండు కిలోల గంజాయి ఎండు ఆకుల పొట్లాలను స్వాధీన పర్చుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో రూరల్ డిసిపి వి అజిత, నందిగామ ఏసిపి కె జనార్ధన్ నాయుడు పర్యవేక్షణలో జగ్గయ్యపేట సిఐ ఎం జానకీరామ్, పట్టణ ఎస్ఐ బివి రామారావు సిబ్బంది మధ్యవర్తులతో కలిసి స్థానిక క్రిష్టియన్‌పేట సమాధుల వద్ద గంజాయి పొట్లాలు కలిగివుండి, గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులను అరెస్ట్‌చేశారు. డిప్యూటీ తహసీల్దార్‌ను నేరస్థలానికి పిలిపించి వారి సమక్షంలో విచారణ జరిపారు. అన్నవరం గ్రామానికి చెందిన దోరేపల్లి గోపి, కందుకూరి వెంకటేష్, కోదాడ మండలం దోరకుంటకు చెందిన బండ్ల సాయికుమార్, జగ్గయ్యపేట నకాశిబజార్‌కు చెందిన షేక్ సాయితుల్లా, జగ్గయ్యపేట చెరుకూరి వారి వీధిలో నివసిస్తున్న వేముల హార్షవర్ధన్‌సాయిలను అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఏసిపి జనార్ధన్ నాయుడు వివరించారు. అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని తమ పోలీసులకు తెలియజేస్తే వారి పేర్లు బయటకు రానివ్వకుండా నేరాలు నియంత్రించటం మరింత సులువు అవుతుందని, అందుకు పౌరులు సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. జగ్గయ్యపేట ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు శాఖాపరంగా తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తుచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



పట్టుబడిన గంజాయి వివరాలు వెల్లడిస్తున్న నందిగామ ఏసిపి కె జనార్ధనాయుడు, జగ్గయ్యపేట సిఐ ఎం జానకిరామ్, ఎస్ఐ బివి రామారావు

# జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

## రెండు బైకులు ఢీ, వ్యక్తి సజీవ దహనం, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు



**శంఖవరం, జూలై 8,ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై శనివారం మద్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి సజీవ దహనం కాగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. దీనికి సంబంధించి స్థానికులు తొండంగి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. తొండంగి మండలం పరిధిలోని తమ్మయ్యపేట జాతీయ రహదారిపై గల పెట్రోల్ బంకులో, టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై గల టిన్నెల్లోకి ఆయిల్ కొట్టించుకుని రోడ్డు దాటుతుండగా అన్నవరం వైపు పల్సర్ బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ బండిని బలంగా ఢీకొని, కొంతమేరకు ఈడ్చుకు వెళ్లడంతో ఎక్సెల్ వాహనంపై ఉన్న ఉన్న ఆయిల్ ఫైర్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎక్సెల్ వాహనంపై ఉన్న వ్యక్తి మంటల్లో సజీవ దహన మయ్యాడు. పల్సర్ బైక్‌పై ఉన్న వ్యక్తి కూడా మంటల్లో ఇరుక్కుని ఉండగా పెట్రోల్ బంకుల్లో నైట్రోజన్ సిలిండర్లు తెచ్చి అతనిపై స్ప్రే చేసి తుని ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సజీవ దహనమైన వ్యక్తి తొండంగి మండలం ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన వెలుగుల చక్కరావు (61) కాగా పల్సర్ బైక్ పై ఉన్న వ్యక్తి గొల్ల ప్రోలు మండలం కె ఓ మల్లవరం గ్రామానికి చెందిన పైనుముల గంగిరెడ్డిగా పేర్కొన్నారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే తొండంగి ఎస్సై రవికుమార్ సంఘటనా ప్రాంతానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# వ్యాగన్ వర్క్‌షాప్‌కు శంకుస్థాపన తెలంగాణ ప్రజలను మోసగించడమే

## ప్రధాని ప్రసంగంలో విభజన హామీల ప్రస్తావనే లేదు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** విభజన చట్టం హామీల మేరకు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉండగా.. తొమ్మిదేళ్ల తరువాత శనివారం వరంగల్‌లో వ్యాగన్ వర్క్‌షాప్‌కు శంఖుస్థాపన చేయడం తెలంగాణ ప్రజలను మోసగించడమేనని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమరిర్శంచారు. ప్రధాని మోడీ పర్యటన రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసమే తప్ప తెలంగాణకు ఉపయోగం లేదన్నారు. మోడీ పర్యటన సందర్భంగా విభజన చట్టం హామీల గురించి ప్రస్తావిస్తారని రాష్ట్ర ప్రజలు ఆశించారని.. కానీ వరంగల్‌లో ఏర్పాటు చేయాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు తరలించి తెలంగాణకు తీరని అన్యాయం చేసిన ఘనుడు ప్రధాని మోడీ అని తమ్మినేని మండిపడ్డారు.

# ఉప్పు రైతుల్ని కోలుకోలేని దెబ్బతీసిన జగన్‌రెడ్డి

## రానున్న టిడిపి పాలనలో ఉప్పు రైతులకు పెద్దపీట వేస్తాం

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**నెల్లూరు (కావలి,) జులై 8 ప్రభాతవార్త:** సైకో జగన్‌రెడ్డి పాలనలో ఉప్పు రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలిందని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప్పు రైతుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. కావలి నియోజకవర్గం అల్లూరు మండలంలోని ఇస్కపల్లిలో శనివారం నారా లోకేష్ బస చేసిన క్యాంప్ వద్ద ఉప్పు సాగు రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప్పు సాగు రైతులు ఈ పాలనలో పడుతున్న కష్టాల్ని నారా లోకేష్‌కు మొరపెట్టుకున్నారు. స్పందించిన నారా లోకేష్ తనదైన శైలిలో ఉప్పు సాగు రైతులకు భరోసానిస్తూ మాట్లాడారు. 150వ రోజు ఉప్పు సాగు రైతులతో సమావేశం జరగడం తనకెంతో సంతోషంగా వుందన్నారు. ఉప్పు లేనిదే కూర రుచి వుండదన్నారు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో గాంధీజీ ఈ ప్రాంతానికి రావడం జరిగిందన్నారు. గాంధీజీ అడుగుపెట్టిన ఈ ప్రాంతం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్న పాలనలో తక్కువ ధరకే ఉప్పు సాగు రైతులకు విద్యుత్ అందజేశామన్నారు. తాను పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా వున్నప్పుడు ఉప్పు సాగుచేసే పొలాలకు రోడ్లు వేశామన్నారు. ఈ జగన్ పాలనలో ఉప్పు సాగు



రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ఈ రైతుల్ని కోలుకోలేని దెబ్బతీశారన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఇచ్చిన ధరకే విద్యుత్‌ను అందిస్తామన్నారు. జగన్ పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప్పు రైతులు పొలాల వద్దే ఉప్పును నిల్వ చేసుకునే విధంగా షెడ్లను నిర్మిస్తామన్నారు. వరదలు, వర్షాలు వచ్చి ఉప్పు రైతులు నష్టపోయినప్పుడు ఇన్స్యూరెన్స్ కల్పించే అంశంపై నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రానున్న తమ పాలనలో వెంటనే రోడ్లు వేసి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇతర రైతులకు ఇచ్చినట్లే సబ్సిడీలు ఇస్తామన్నారు. ట్రాక్టర్లు, ఇతర పనిముట్లు అందజేస్తామన్నారు. ఉప్పు సాగు రైతులకు పట్టాలు ఇచ్చే అంశంపై పార్టీలో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన భూమి కూడా వుందని చెబుతున్నారని పూర్తి వివరాలు తీసుకొని తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. లోకేష్ హామీలతో ఉప్పు సాగు రైతుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఈ సమావేశంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, అల్లూరు మండల టిడిపి నాయకుడు బీద గిరిధర్, ఉప్పు సాగు రైతులు పాల్గొన్నారు. ఉప్పు సాగు రైతులు నారా లోకేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

# రైతులు సాగునీటికోసం రోడ్డెక్కే పరిస్థితి

## స్పందించే గుణంలేని ప్రభుత్వం స్పందన నిర్వహించటం హాస్యాస్పదం

## జనసేన ప్రభుత్వంలో గుంటూరు ఛానల్ పర్చూరు దాకా పొడిగిస్తాం

## వైఎస్సార్సీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం రైతులు కలసి రావాలి

## గుంటూరులో నల్లమడ రైతుసంఘం దీక్షలో జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహార్

అమరావతి, జూలై 8, ప్రభాతవార్త ప్రతినిధి: రైతులు నీటి కోసం పోరాటం చేసే పరిస్థితులు రావటం దారుణమని, రైతుని నిర్వీర్యం చేసేందుకు ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలన తిప్పికొట్టాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయం, నీటిపారుదల రంగాల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నా ఈ ప్రభుత్వానికి స్పందన లేదని , స్పందించే గుణంలేని ఈ ప్రభుత్వం 'స్పందన' కార్యక్రమం నిర్వహించటం హాస్యాస్పదంగా ఉందన్నారు.. రాష్ట్ర భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని వైకాపా విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం రైతాంగం కలసి రావాలని కోరారు. జనసేన పార్టీ ప్రభుత్వంలో గుంటూరు ఛానల్‌ను పర్చురు దాకా తీసుకొస్తామని హామీ నిచ్చారు. గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని డిమాండ్ చేస్తూ నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ ఎదుట గత 11 రోజులుగా నిర్వహిస్తున్న నిరసన దీక్షను సందర్శించి జనసేన పార్టీ తరపున సంఘీభావం తెలిపారు. గుంటూరు ఛానల్ పొడిగింపు ఆవశ్యకతను రైతులు, మహిళా రైతులు మాటల్లో విన్నారు. ఈసందర్భంగా మనోహార్ మాట్లాడుతూ, ప్రతి అడుగులో పొరపాట్లు చేస్తూ, ప్రజల్ని మభ్యపెట్టేందుకు వైకాపా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం రైతుని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు.



గుంటూరు కలెక్టరేట్ వద్ద నల్లమడ రైతు సంఘం దీక్షా శిబిరాన్ని శనివారం సందర్శించి సంఘీభావం తెలిపిన నాదెండ్ల మనోహార్ తదితరులు

**రైతులకు అండగా..** రైతును కాపాడాలని, కష్టాల్లో ఉన్నవారిని నిలబెట్టాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నిర్ణయించుకున్నారని అన్నారు. అందులో భాగంగానే ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు.. ఆర్టీఐ ద్వారా లెక్కలు తెప్పించుకుంటూ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయ్యాక 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని లెక్కలు చూసి విస్తుపోయామన్నారు. పవన్‌కల్యాణ్ అందరికంటే ముందుగా స్పందించి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో తనవంతు రూ.5 కోట్ల విరాళం అందించారని అన్నారు. ప్రకాశంజిల్లా పర్చూరులో 74 మంది రైతు కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో గుంటూరు ఛానల్ పొడిగింపు అంశంపై వినతిపత్రం అందజేశారు. మనకు సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజ్ రూపంలో వనరులు ఉన్నా నీరు లేదని, జనసేన పార్టీ మీ వెంట ఉంటుందన్నారు.. జనసేన ప్రభుత్వం రైతులకు అండగా నిలబడుతుందన్నారు.. నల్లమల రైతు సంఘం నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయండని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఏస్థాయిలో నష్టం జరుగుతోంది, నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులు ఎందుకు ఖర్చు చేయటం లేదు,, తెలియజేయాల్సిన బాధ్యత వైకాపా ప్రభుత్వానికి ఉందన్నారు. గుంటూరు ఛానల్ సమస్య పరిష్కారానికి అధినేత పవన్‌కల్యాణ్ నాయకత్వంలో అండగా నిలుస్తామని అన్నారు. అనంతరం సిపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరుతూప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న పోరాట శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. సిపిఎస్ రద్దు హామీకి జనసేన పార్టీ కట్టుబడి ఉందని హామీ నిచ్చారు..

కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి గుంటూరుజిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణవిభాగం కన్వీనర్ కల్యాణన శివశ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ జిలానీ, నయూబ్ కమాల్, గుంటూరునగర పార్టీ అధనక్షుడు నేరెళ్ల సురేష్, గుంటూరుజిల్లా కార్యవర్గం, మండల కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలన్నది వైఎస్సార్ చివరి కోరిక

### ఘనంగా నివాళులర్పించిన సిఎల్‌పి నేత భట్టి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయలన్నది వైఎస్సార్ చివరి కోరికను నెరవేర్చడమే మనం వైఎస్సార్‌కు అర్పించే నివాళి అని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చూపించిన మార్గంలో ఆయన వేసిన బాటలో కాంగ్రెస్ నాయకులు పని చేయాలన్నారు. శనివారం వైఎస్సార్ జయంతిని సందర్భంగా పంజగుట్ట సర్కిల్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు వేయడంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పూర్తిచేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్థితిగతులు అనుగుణంగా, భవిష్యత్తు తరాలకు బాటలు వేసిన గొప్పనాయకుడు వైఎస్ అన్నారు. ప్రజల గురించి ఆలోచించి రాజకీయాలకు అతీతంగా పనిచేసిన నాయకుడు అన్నారు. కెసిఆర్ కొత్తగా తీసుకుని వచ్చిన నాలుగు ప్రాజెక్టుల వల్ల ఇప్పటి వరకు ఎంత లబ్ధి జరిగిందన్నారు. ప్రజల కోసం పరిపాలన అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారు.



శనివారం వైఎస్సార్ జయంతిని సందర్భంగా పంజగుట్ట సర్కిల్ వద్ద నివాళులర్పిస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తదితరులు

**గాంధీభవన్.. సిఎల్‌పి కార్యాలయంలో**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను గాంధీభవన్, సిఎల్‌పి కార్యాలయాల్లో నిర్వహించారు. సిఎల్‌పి కార్యాలయంలో జరిగిన కార్యాక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, మాజీఎంపి కెవిపి రాం చంద్రరావుతోపాటు పలువురు నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా గాంధీభవన్‌లో కూడా వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పంజగుట్ట వద్ద జరిగిన కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్‌యాదవ్, పొన్నాల లక్ష్మయ్య, మల్లురవితో పాటు పలువురు నేతులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలోప్రాణాలు విడిచిన ఇద్దరు ఉద్యోగులు

### ఆలంఖాన్‌పల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం మృతుల్లో ఒకరు వాహన తనిఖీ అధికారి

### మరొకరు అతని కింది స్థాయి ఉద్యోగి లారీ దూసుకురావడంతో ఇరువురు అక్కడికక్కడే మృతి

**కడప క్రైం, జులై 8, ప్రభాతవార్త:** కడప నగర శివార్లలోని ఆలంఖాన్‌పల్లె కూడలి వద్ద శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో విధులు నిర్వహిస్తున్న కడప రవాణాశాఖలో పని చేస్తున్న వాహన తనిఖీ అధికారి శివప్రసాద్‌తో పాటు ఆయన సహాయకుడు కేశవులు అక్కడికక్కడే మృతి చెందారు. విధి నిర్వహనలో అంకిత భావంతో పనిచేసే వీరిపై మృత్యువు రూపంలో లారీ దూసుకొచ్చింది. రెప్పపాటులో రోడ్డు పక్కగా నిల్చున్న వారి కారు మీదికి లారీ దూసుకు రావడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో వారు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కడప రవాణా శాఖలో పనిచేస్తున్న బ్రేక్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ డ్యూటీలో భాగంగా వాహనాల తనిఖీలో భాగంగా శనివారం 2 గంటల సమయంలో కడప నగర శివార్లలోని కడప-కర్నూలు జారీయ రహదారి ఇర్కాన్ సర్కిల్ వద్దకు వెళ్లారు. అతనితో పాటు అతని సహాయకుడు కేశవులు ఇరువురు కారులో అక్కడికి వెళ్లి కారు ఓ వైపు ఆపి విధి నిర్వహణలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో చెన్నూరు వైపు నుంచి వచ్చి ఓ లారీ డివైడర్‌ను ఢీకొంది. దాన్ని తప్పించే క్రమంలో ఓ టిప్పర్ రోడ్డు పక్కన విధులు నిర్వహిస్తున్న శివప్రసాద్, కేశవులను ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఇన్‌ఛార్జి డీటీసీ నిరంజన్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో రిమ్స్ మార్చురీలోని మృతదేహాలను ఉపరవాణా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ బసిరెడ్డి పరిశీలించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి అన్ని విధాలా ఆదుకుంటామని మృతుల కుటుంబాలకు హామీ ఇచ్చారు.





రోదిస్తున్న మృతుల కుటుంబీకులు

సమాచారం తెలుసుకున్న ఇరువురు కుటుంబ సభ్యులు శివప్రసాద్, కేశవుల సతీమణులతో పాటు కేశవ్ పిల్లలు అక్కడకు చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. శివప్రసాద్‌తో పాటు కేశవులతో పరిచయం ఉన్న రవాణాశాఖ ఏజెంట్లు, స్నేహితులు బంధువుల పెద్దఎత్తున రిమ్స్‌కు చేరుకొని తమ బాధను వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై చెన్నూరు ఎస్సై శ్రీనివాసులురెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా వాహనాల తనిఖీ చేస్తున్న అధికారిపైనే అతివేగంగా వచ్చిన వాహనం అదుపు తప్పి ఈ ప్రమాదానికి గురి కావడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు మితిమీరిన వేగంతో ప్రయాణించడం, అర్ధరాత్రి మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు.

# మోడీ ఫాసిస్టు విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలి

### ● సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా పిలుపు

**హైదరాబాద్ (ముషీరాబాద్), జులై 8, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోదీ ఫాసిస్టు నిరంకుశ విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలని, ఉపాధి కల్పించని పాలకులను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా పిలుపునిచ్చారు. సమాజంలో అన్ని వర్గాలు, ముఖ్యంగా బలహీన వర్గాలు, శ్రామిక వర్గాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే యువత ఎదుర్కొంటున్న సమస్యలపైన యువత ఉద్యమించాలని ఆయన కోరారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) ఆధ్వర్యంలో శనివారం తొలిరోజు సత్యనారాయణరెడ్డి భవన్‌లో ప్రారంభమైన జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. త్వరలో



శనివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు

సార్వత్రిక ఎన్నికలతోపాటు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఇటీవల కాలంలో కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ముందుకు సాగుతున్నా యన్నారు. దక్షిణ భారతదేశంలో బిజెపికి గేట్‌వే మూసుకుపోయిందని చెప్పారు. మోదీ వ్యక్తిత్వ వికాసానికి లక్షలాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నారని, మతపరమైన విధానాలు చేస్తూ, విభజన రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని అజీజ్‌పాషా ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో మోదీ జై బజరంగబలి అంటూ నినాదాలు చేసినా ప్రజలు స్పందించడం లేదని, రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికలపైన బిజెపి ప్రస్తుతం దృష్టి సారించిందని, విపక్షాల ఐక్యతతోనే బిజెపిని ఓడించాలని సూచించారు. దేశం నలుమూలల నుంచి ఈ వర్క్‌షాపుకు యువత రావడం సంతోషంగా ఉందన్నారు. ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుఖేందర్‌మహేసరి, తిరుమలైరామన్, జాతీయ ఆఫీస్ బేరర్స్ టిటి.జిస్మాన్, లెనిన్‌బాబు, అరుణ్, విక్కి, హరీష్‌బాల, భారతి, రాష్ట్ర నాయకులు వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర, నిర్లకంట శ్రీకాంత్ తదితరుల పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు

### మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా చేయాలనే ఉద్దేశ్యంతోనే బిజెపి, బిఆర్ఎస్‌లు ఒక్కటై కుట్రలు చేస్తున్నారని మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడి వరంగల్‌లో నిర్వహించిన సభలో పాతచింతకాయ పచ్చడిలాగా మాట్లాడారన్నారు. కెసిఆర్ జూటా, మోడీ జూటా దోన మిల్కే దేశ్ కో లూటా అంటూ సెటైర్ విసిరారు. బిజెపి తెచ్చిన ప్రతి బిల్లుకు బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందన్నారు. కెసిఆర్ ఏనాడైనా ప్రశ్నించారా అంటూ నిలదీశారు. దోచుకోవడంలో బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒక్కటే అన్నారు. బిఆర్ఎస్‌ను ఓడిస్తామని కిషన్‌రెడ్డి కూడా చెప్పడం లేదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటని ప్రచారం చేయడంపై మండిపడ్డారు.

# వైఎస్సార్ ఓ విజనరీ లీడర్.. రాహుల్‌గాంధీ ట్వీట్

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నివాళులు అర్పించారు. వైఎస్సార్ దార్శనికత ఉన్న నాయకుడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నేత అని కొనియాడారు. వైఎస్సార్ చిరస్మరణీయ నేత అని రాహుల్‌గాంధీ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

**థాంక్యూ రాహుల్ సర్: వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

రాహుల్‌గాంధీ చేసిన ట్వీట్‌పై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రజా సేవ కోసం నిబద్ధతో పనిచేసిన కాంగ్రెస్ నేత వైఎస్సార్ అన్నారు. చివరి క్షణం వరకు ఆయన ప్రజాసేవలోనే గడిపారని, రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. నాడు వైఎస్సార్ అమలు చేసిన పథకాలే, ఈ రోజుకు దేశ వ్యాప్తంగా సంక్షేమ పాలనకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయన్నారు. వైఎస్సార్ పట్ల ఎంతో ప్రేమాభిమానాలతో స్పందించిన రాహుల్ గాంధీకి నా కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నందుకు దన్యవాదాలు, ఆయనను ఇంకా మీ గుండెల్లో పెట్టుకున్నందుకు థాంక్యూ సర్ అంటూ రాహుల్‌గాంధీకి రీ ట్విట్ చేశారు.

# సిఐ స్వర్ణలత కేసులో సినిమా ట్విస్టులు

### డాన్సులతో సోషల్ మీడియాలో హల్‌చల్-సినిమాలపై ఆసక్తి కారణంతోనే మోసాలు, నిందితులకు 14 రోజుల రిమాండ్, సిఐ స్వర్ణలతతో పాటుగా ఏఆర్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన విశాఖ పోలీస్ శాఖ

**విశాఖ క్రైమ్- ప్రభాతవార్త:** విశాఖకు చెందిన మహిళా రిజర్వు ఎన్స్పెక్టర్ స్వర్ణలత కేసులో సినిమా ట్విస్టులు వెలుగులోకి వస్తున్నాయి. నోట్ల మార్పిడి కేసులో ఆమె అరెస్టు కావడం పోలీసు శాఖలో సంచలనంగా మారింది. రూ.2 వేల మార్పిడి వ్యవహారంలో దొరికిపోయిన సీఐ స్వర్ణలతకు సంబంధించి కీలక విషయాలు బయటపడ్డాయి. వృత్తిలో అనేక రకాల ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ప్రవృత్తి పరంగా వెండితెరపై మక్కువ ఏర్పర్చుకున్నారు. తాను నటిస్తున్న ఏపీ 31 చిత్ర నిర్మాణ వ్యవహారాల పర్యవేక్షణలోనూ స్వర్ణలత భాగస్వామి అయినట్లు సమాచారం. అందుకు అవసరమైన డబ్బుల కోసమే నోట్ల మార్పిడిలో కీలకంగా వ్యవహరించారా అనే విమర్శలు వస్తున్నాయి. కొందరు రియల్టర్లతోనూ ఆమెకు పరిచయాలు ఉన్నాయి. వారి నుంచి కమీషన్ నోట్ల మార్పిడిలో కీలకంగా వ్యవహరించారా అనే విమర్శలు వస్తున్నాయి. కొందరు రియల్టర్లతోనూ ఆమెకు పరిచయాలు ఉన్నాయి. వారి నుంచి కమీషన్ తీసుకున్న సీఐ స్వర్ణలత నోట్ల మార్పిడి చేసుకోవాలని చూసేవారికి కొన్ని ప్లాట్లు కూడా బుక్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.సినిమాలపై ఆసక్తి... నోట్ల మార్పిడి వ్యవహారంలో బెదిరించి డబ్బులు గుంజిన కేసులో ఏఆర్ సీఐ స్వర్ణలత అరెస్టు కావడం సంచలనం సృష్టిస్తోంది. ఇది పక్కన పెడితే మేడం గారికి సినిమాలపై ఎంతో ఆసక్తి... దాంతోనే కొంత కాలంగా ఓ పాటకు డ్యాన్స్ చేశారు... ఆ సాంగ్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తుంది. సినిమాల్లో నటించాలనే మోజుతోనే తప్పులు చేసి చివరకు అరెస్ట్ అయ్యి జైలు పాలైనట్టు సంభందిత శాఖలోనే చర్చించుకొంటున్నారు. సిఐ స్వర్ణలతకు రిమాండ్ : విశాఖ పోలీస్ శాఖనగర ఆర్మడ్ రిజర్వు మహిళా ఆర్.ఐ (హోంగార్డ్స్) బి.స్వర్ణలతతో పాటుగా ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్ ఎం.హేమ సుందర్ శుక్రవారం అరెస్టు అయిన విషయం విధితమే. క్రైమ్ కేసులో ఆరెస్టు చేసిన సదరు మహిళా ఆర్.ఐ, ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్‌ను రిమాండ్‌కు తరలించడం జరిగిందని విశాఖ పోలీస్ శాఖ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం పోలీసు శాఖా క్రమ శిక్షణా చర్యలలో భాగంగా ఇరువురిని సస్పెండ్ చేసినట్టు పేర్కొన్నారు.. నగర పోలీసు శాఖ చట్టప్రకారం తన విధులు నిర్వర్తిస్తుందనీ, కేసులు పరిష్కరించే క్రమంలో అందరితోనూ పారదర్శకంగా వ్యవహరిస్తూ, చట్ట వ్యతిరేక చర్యలు ఎవరు చేపట్టినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా ప్రజలకు నగర పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.



# నాలుగేళ్లలో రూ.1,70,769 కోట్లు ఇస్తే

### రైతుల ఆత్మహత్యలు ఎందుకు పెరిగాయి?

### అప్పుల్లో ఆంధ్రప్రదేశ్: అబద్దాల రేస్ నడుస్తోంది

### టిడిపి సీనియర్ నేత యనమల'

అమరావతి, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి: తండ్రి జయంతిని రైతు దినోత్సవం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటం అకృత్యమని, ఆ ముసుగులో ప్రచారం ఇవ్వటం మరో అరాచకమని శాసనసభ ప్రధాన ప్రతిపక్షనేత, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్‌రెడ్డి ఆడే అబద్ధాలకు అంతేలేదని అన్నారు. దాంతో సరిపెట్టుకోకుండా,మంత్రులతో చెప్పించటం , చివరికి ఉన్నతాధికారులతోనూ అబద్దాలే చెప్పించటం గర్హనీయని అన్నారు.. ఎపిలో అబద్ధాల రేసు నడుస్తోందని, ఈ రేసులో సిఎం జగన్, మంత్రులు, అధికారుల మధ్య పోటీ నడుస్తోందని వ్యాఖ్యానించారు.. రాష్ట్రంలో ఎన్నడూ లేనంత కష్టాల్లో రైతాంగం ఉందని అన్నారు.. పండిన పంటకు ధరలేదని, అమ్మితే ఖతాల్లో డబ్బులు పడని పరిస్థితి అన్నారు.. సకాలంలో మార్కెట్ బీమా రాదని అన్నారు. డ్రిప్ సబ్సిడీ ఎగొట్టారని విమర్శించారు.. ప్రభుత్వ పరంగా రైతులను ఆదుకుంది శూన్యం అని అన్నారు.. గత 4 ఏళ్లలో అప్పుల్లో రైతాంగం కూరుకుపోయిందన్నారు. దేశంలోనే రైతు ఆత్మహత్యల్లో 3వస్థానం , కౌలు

**రైతుల ఆత్మహత్యల్లో 2వస్థానం:** ఒక్కో రైతు నెత్తిన రూ.2.75 లక్షల అప్పుమోపారన్నారు. రైతులకేదో ఈ నాలుగేళ్లలో ప్రకటించుకోవటం ఏంటని విమర్శించారు.. నాలుగేళ్లలో రూ,1,70,769 కోట్లు అందిస్తే రైతుల ఆత్మహత్యలు ఎందుకు పెరిగాయని ప్రశ్నించారు.. అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ రైతులెందుకు కూరుకు పోయారని యలమల ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల్లో అసత్యాలే అని, అధికారులతో చెప్పించేది అసత్యాలే అన్నారు. అది ఫ్యాక్ట్స్ చెక్ కాదన, అబద్దాల కలబోత అని అన్నారు. రైతుల కింత ఊడబోడిస్తే,, ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎందుకింత పతనమైందని ప్రశ్నించారు. పంట ఉత్పాదకత ఎందుకింత దిగజారిందని అన్నారు.. 2017-18లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 167 టన్నులుంటే 2022-23 నాటికి 163.32 లక్షల టన్నులకు పడిపోయిందన్నారు.. 4ఏళ్ల తర్వాత కూడ 4 లక్షల టన్నులు తగ్గిందంటే వైకాపా ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధిరేటు మైనస్ 2.53 శాతానికి పడిపోయిందన్నారు.. ఎపి సేద్యాన్ని తిరోగమనంలోకి నెట్టిన పాపం వైకాపాదే అన్నారు. వాస్తవాలిలా ఉంటే,. ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగాయని ఎలా చెబుతారనని అన్నారు.కేంద్రం అమలు చేసే రైతాంగ పథకాల అమల్లోకూడ ఘోరంగా ప్రభుత్వం విఫలమైందన్నారు.. ఆర్బీకే, రైతుభరోసా అన్నా వైఫల్యాలే అన్నారు.. ఇంత విఫల సిఎం ఎపి చరిత్రలో చూడనలేదన్నారు. ఫెయిల్యూర్ సిఎంగా దేశంలోనే 17వ స్థానానికి జగన్ పతనం అయ్యారన్నారు.



ఇటీవల సర్వేలే వెల్లడించాయని అన్నారు. హోల్‌సేల ప్రైస్ ఇండెక్స్‌కూడ 10 శాతం నుంచి 4 శాతానికి పతనమైందన్నారు. అందుకే రైతులకు గిట్టుబాటు ధరలు అందని దుస్థితి నెలకొందన్నారు. రూ.4వేల కోట్ల స్థిరీకరణ నిధి, రూ.4వేల కోట్ల విపత్తు సహాయ నిధిని ఎగొట్టారని 'ప్రత్తిపాటి' ఆరోపించారు. వాస్తవాలు ఇలా ఉంటే రైతులకేదో ఊడపొడిచామని చెప్పటం జగన్ నయవంచన, నమ్మకద్రోహమే అని అన్నారు. మంత్రులతో తప్పుడు మాటలను సిఎం చెప్పిస్తున్నారని, అది చాలదు అన్నట్టు చివరికి అధికారులతోనూ అసత్యాలను ప్రభుత్వం ఆడిస్తోందని అన్నారు. ఇంతకన్నా దిగజారుడుతనం ఉంటుందా? అని ప్రశ్నించారు.

# మహిళా సమస్యలపై 40 యేళ్లుగా పోరాటాలు

### ● వచ్చే యేడాది పిఒడబ్ల్యు అర్థ శతాబ్ది వార్షిక ఉత్సవాలు

**హైదరాబాద్ (ముషీరాబాద్), జులై 8, ప్రభాతవార్త:** 1974లో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థినుల చొరవతో ఏర్పాటై రూపొందించబడిన అభ్యుదయ మహిళా సంఘం ప్రణాళిక స్ఫూర్తితో ఏర్పడిన ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) 4 సంస్థలుగా విడిపోయి రెండు తెలుగు రాష్ట్రాల్లో మహిళా సమస్యలపై 4 దశాబ్దాలకుపైగా పోరాటాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల మహిళా మేధావులు, పిఓడబ్ల్యూ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటైంది. ఈ సమావేశంలో భావస్వారూప్యత కలిగిన మహిళా సంస్థలన్నీ ఒక తాటిపైకి రావాలని అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేశాయి. ఆ స్ఫూర్తితో వచ్చే యేడాది జూన్ 22న 'పిఒడబ్ల్యు అర్థ శతాబ్ధి వార్షికోత్సవ సభ'ను నిర్వహించాలని నిర్ణయించాయి. అంతేకాకుండా ఈ అర్థశతాబ్ధి ఉత్సవాలను యేడాదిపాటు నిర్వహించాలని నిర్ణయించాయి. ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిఒడబ్ల్యూ ప్రతినిధులు వి.సంధ్య, కె.సంధ్య, అంబిక, ఝాన్సీ, కాత్యాయని, స్వరూప, లక్ష్మి, దీప, శిరోమణి తదితరులు మాట్లాడుతూ పిఓడబ్ల్యూ అర్థ శతాబ్దం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలలో సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తాయని తెలిపారు. కామన్ సివిల్ కోడ్, ఫాసిజం-మహిళల హక్కుల అణిచివేత, జాతులు తెగల పోరాటాలు-మహిళలపై ప్రభావం, ఆదివాసీ, దళిత, ముస్లిం మహిళల ఉద్యమాలు-సాహిత్యం, లెస్బియన్, గే వివాహాలు- ట్రాన్స్ జెండర్స్ సమస్యలు-మహిళా ఉద్యమాల వైఖరి, నూతన సాంకేతిక అభివృద్ధి-స్త్రీలపై హింస స్వరూప స్వభావాలు, న్యాయ స్థానం తీర్పులు-మహిళా చట్టాల అన్వయింపు, విద్య-కాషాయీకరణ తదితర అంశాలపై సదస్సులు చేపడతామన్నారు. అలాగే అన్ని పిఓడబ్ల్యూ సంస్థలు కలిసి మహిళల సమస్యలపై కళాకారులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వచ్చే యేడాది మార్చి 8న హైదరాబాద్ నగరంలో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తాయని వారు తెలిపారు. ఈ ఉత్సవాలు విజయవంతం కోసం ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.




శనివారం ఎన్ఎస్ఎస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిఒడబ్ల్యు ప్రతినిధులు వి.సంధ్య తదితరులు

# పవన్ కళ్యాణ్ యాత్రతో ఏలూరులో ట్రాఫిక్ మళ్లింపు : డీఎస్పీ శ్రీనివాసులు




ప్రభాతవార్త–ఏలూరు : ఈ నెల 9వ తేది ఏలూరు నగరంలోని పాత బస్ స్టాండ్ సెంటర్ వద్ద రాష్ట్ర జనసేన పార్టీ అదినేత కొణిదల పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో ఏలూరులో సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ మళ్లించడం జరిగిందని ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు స్పష్టం చేసారు. ఇందులో భాగంగా తాడేపల్లిగూడెం–కొవ్వూరు వైపు నుండి ఏలూరు వైపు వచ్చు (భారీ వాహనాలు) పెద్ద వాహనదారులు వంగూరు హైవే దగ్గర నుండి ఏలూరు లోపలికి రావలని సూచించారు. అదే విధంగా ద్విచక్ర వాహనదారులు మరియు కార్ లు తూర్పు లాకుల రైల్వే గేట్ నుండి మార్కెట్ యార్డ్ మీదుగా తంగెళ్లమూడి వైపు మరియు రైల్వే స్టేషన్ వద్ద కోడెలు బ్రిడ్జ్ మీద నుండి ఏలూరు వన్ టౌన్ లోకి ప్రవేశించాలని చెప్పారు. అలాగేవట్లూరు వైపు నుండి ఏలూరు మీదుగా తాడేపల్లిగూడెం%––%కొవ్వూరు వైపు వెళ్ళు వాహనదారులు సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ దగ్గర నుండి శనివారపుపేట మీదుగా దుగ్గిరాల హైవే కి మళ్ళించడం జరిగిందన్నారు. బహిరంగ సభ సందర్భంగా హాజరయ్యేందుకు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం నిర్ణీత ప్రదేశాలు కేటాయించడం జరిగిందన్నారు. ఏలూరు పాత బస్ స్టాండ్ వద్ద ఆదిత్య ప్రిన్స్ హెూటల్ రోడ్డు మరియు కోమల విలాస్ రోడ్డు, ఆశ్రమం ఆసుపత్రి వైపు నుండి వచ్చు వాహనాలు పాత బస్ స్టాండ్ ప్రక్కన పాండురంగపురం రోడ్డు లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. అలాగే చాటపర్రు మరియు ఏలూరు వన్ టౌన్ ఏరియా నుండి వచ్చు వాహనదారులు వన్ టౌన్ మార్కెట్ రోడ్డులో పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభకు హాజరయ్యే అభిమానులు, ప్రజలు సాధారణ ట్రాఫిక్ కు, శాంతి భద్రతలకు ఇబ్బంది కలగకుండా సహకరించాలని డిఎస్పి శ్రీనివాసులు కోరారు.




## రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు
## మంత్రి కారుమూరి

తణుకు , అత్తిలి– ప్రభాత వార్త: రాజకీయాలకతీతంగా అర్హత ప్రామాణికంగాప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాలు వినియోగదారుల శాఖ మంత్రివర్యులు కారుమూరి వెంకట నాగేశ్వరావు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం 99వ రోజు కార్యక్రమంలో భాగంగా స్థానిక వెంకటరాయపురంలోని 16 వ వార్డులో ఇంటింటికి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమురికి స్థానిక ప్రజలు రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి సమస్యలను దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి కారుమూరి అక్కడికక్కడే సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లలో తనకు నియోజకవర్గం పరిధిలో 450 కోట్లతో రోడ్డు అభివృద్ధి చేసినట్లు మరో 25 కోట్ల రూపాయల అంచనాలతో రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసినట్లుతెలియజేశారు. ఇప్పటికే కొన్ని రోడ్లుమంజూరు అయ్యాయని వాటి నిర్మాణపనులు త్వరలోనేప్రారంభించనున్నట్లు తెలిపారు.

**.గడవగడవకు ప్రజలు నీరాజనాలు:**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి



కారుమూరిపర్యటనలో ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు పెద్ద ఎత్తున హారతులు ఇచ్చారు. దారి పొడవునా పూల వర్షం కురిపించారు. రావాలి జగన్ కావాలి జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్దపీట...
# అగ్రి లాబ్ ప్రారంభం



ఇరగవరం, అత్తిలి –ప్రభాత వార్త: రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన ఇరగవరం లో సుమారు కోటి 50 లక్షల రూపాయలు వ్యయం తో నిర్మించిన అగ్రి ల్యాబ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నకిలీల బెడద నుండి వారిని బయటపడేసే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఒక అగ్రి ల్యాబ్ ను మంజూరు చేశారన్నారు. గత పాలకులు వ్యవసాయం దండుగా అంటూ మాట్లాడారని గుర్తు చేశారు. దానికి భిన్నంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం కొరకు నిరంతరం పనిచేస్తున్నారంటూ కొనియాడారు. గత రబీలో తడిచి, ముక్క అయిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సొమ్ములను రైతులకు నేరుగా వారి ఖాతాల్లోకి వారం రోజుల్లోనే జమ చేసినట్లు చెప్పారు. ప్రస్తుత రబీలో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసి, నగదు రెండు, మూడు రోజుల్లోనే జమ చేసే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, శెట్టి బలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గుబ్బల తమ్మయ్య, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు,




కార్యకర్తలు, ఆర్ బి కే, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని కొత్తపాడు గ్రామంలోని దివంగత నేత వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. స్థానికంగా ఒక రైతు ఫారంలో ఉన్న పుంగనూరు జాతి అవును పరిశీలించారు.

## రైతులకు బీమా పథకం కింద రూ 1.62 కోట్లు




నరసాపురం: ప్రభాతవార్త : రైతుల నేత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతి రోజు రైతుల దినోత్సవం సందర్భంగా వరుసగా నాలుగో ఏడాది 2022 ఖరీఫ్ లో పంటలు నష్ట పోయిన 2,922 రైతన్నలకు డా.వై యస్ ఆర్ ఉచిత పంటల బీమా పరిహారం రూ. 1.62 కోట్లు విడుదల చేశారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం నరసాపురం మండలం సరిపల్లి, లిఖితపూడి గ్రామ సచివాలయాల వద్ద జరిగిన "జగనన్న సురక్ష" కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వైయస్సార్ ఉచిత పంటల భీమా పథకం కింద జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 46.56 కోట్లు ప్రీమియంగా చెల్లించడం జరిగిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వమే కౌలు రైతులను గుర్తించి వారికి కౌలు కార్డులను జారీచేసి, వీరిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కౌలు రైతుల కుటుంబాలకు రూ. 13,500 లను రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేస్తున్నదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా వాలంటీర్లు కీలకపాత్ర వహిస్తున్నారని, జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలంటీరు వారి పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు ఏమీ అవసరం తెలుసుకొని అనుగుణంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా మీ కుటుంబానికి మేలు జరిగింది అని భావిస్తేనే ఈ ప్రభుత్వాన్ని ఆదరించండి అని ధైర్యంగా చెప్పగలుగుతున్నాము అంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పరిపాలన విధానమేనని ఆయన అన్నారు. గతంలో సర్టిఫికెట్ల కోసం ఆఫీసు కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ప్రభుత్వమే ఇంటింటికి అధికారులను, వాలంటీర్లను పంపించి ఏ కుటుంబమైనా అర్హత వుండి ఇంకనూ సంక్షేమ పథకాలు పొందని వారిని గుర్తించి అర్హులను చేస్తుందని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచితంగా 11 ప్రభుత్వ ధరఖాస్తులను అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆదాయం, రైతులకు సీసీఆర్సీ కార్డులు, రేషన్ కార్డులు, కుల ధ్రువీకరణ, తదితర పత్రాలను లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఎంపీడీవో శివప్రసాద్ యాదవ్, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు జగన్ చేసింది ఏమిటో చెప్పాలి

చాట్రాయి, జులై 8, ప్రభాతవార్త : జగన్ ప్రభుత్వం నిర్వహిస్తుంది రైతు దినోత్సవం నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్రబోయిన వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చాట్రాయి మండలం తుమ్మగూడెం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్నిశనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి రైతు ప్రభుత్వం అయితే పంట ప్రోత్సాహకాలు ఎందుకు నిలిపివేశారు. మూడు సంవత్సరాల పాటు బిందు సేద్యం వ్యవసాయ యాంత్రీకరణను ఎందుకు ఆపివేశారో చెప్పాలన్నారు. మామిడి రైతులకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలుపరిచిన వాతావరణ ఆధారిత పంటల బీమా ను ఎందుకు నిలిపివేశారని ఎరువుల ధరలు ఎందుకు పెంచారో చెప్పాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసి దాదాపు ఆరు నెలల నుంచి సంవత్సరం పాటు రైతులను ఆర్బికేల చుట్టూ తిప్పిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. చింతలపూడి ఫేస్ టు ఎత్తిపోతల పథకం ను ఎందుకు రద్దు చేశారో చెప్పాలన్నారు. రైతులకు ఇంత నష్టం జరుగుతుంటే స్థానిక శాసనసభ్యులు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. మామిడి రైతు నష్టపోతున్న ప్రశ్నించలేని శాసనసభ్యులు ఇక్కడ ఉండడం శోచనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే చింతలపూడి ఎత్తిపోతలను తిరిగి ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మొరంపుడి శ్రీనివాసరావు , చాట్రాయి మండల పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి పలగాని



దుర్గారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మందలపు రాజారావు, చల్లగుళ్ల వీర రాఘవయ్య,చీకటి చెన్నారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆఫీసులో వైయస్సార్ విగ్రహావిష్కరణ

నరసాపురం : ప్రభాత వార్త : దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు... శనివారం స్వర్గీయ డా వైయస్ రాజశేఖర రెడ్డి 74 వ జయంతి సందర్భంగా చీఫ్ విప్ వారి క్యాంపు కార్యాలయంలో, పట్టణ పరిధిలో స్టీమర్ రోడ్ లో ఉన్న విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన స్వర్గీయ డా. వై.యస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పురపాలక సంఘం భవనం నిర్మాణంకు నిధులు మంజూరు చేసుకొని భవనం నిర్మాణం చేసున్నమని గుర్తు చేసుకున్నారు. ఆయన స్మృతి గా ఈ కార్యాలయ ప్రాంగణంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఒక మంచి తరుణం అని అంటారు. ఆయన ముఖ్యమంత్రిగా పని చేసిన రోజులలో రాష్ట్రానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన అశాయలు సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నరని ఆయన అన్నారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండు సమపాలిన నడిపిస్తున్నారని అన్నారు. దివంగత నేత



వైయస్ రాజశేఖర్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజాప్రతినిధులు పని చేసి మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్, రైతు రుణమాఫీ, 104,108 ఇలాంటి పథకాలన్నీ రాజశేఖర్ రెడ్డి అమలు చేసి పేదప్రజల మన్నన పొందారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, రాష్ట్ర కనీస వేతనాలు చైర్ పర్సన్ బర్రె లీలా, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బంధన పూర్ణ చంద్ర రావు, సాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగ రాయుడు, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : మేయర్ నూర్జహాన్

**ప్రభాతవార్త–ఏలూరు :** దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు పిలుపునిచ్చారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక 50వ డివిజన్ పరిధిలో గల వివి.నగర్ ప్రాంతంలో బెయిలి బ్రిడ్జి ప్రక్కనే ఉన్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైయస్సార్ పాలన గురించి కొనియాడారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంత సుభిక్షంగా సుపరిపాలనతో నడిచిందన్నారు. వైయస్సార్ మరణానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా చీల్చి తెలుగు ప్రజలను ప్రాంతీయ వాదాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం విభజించి ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను మంట గలిపారన్నారు. వైయస్సార్ తదనంతరం ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తూ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. పేద ప్రజల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉండి పెద్దపీట వేస్తుందని నూర్జహాన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అంతరాష్ట్ర రవాణా శాఖ చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడి

జీలుగుమిల్లి, జూలై–08, ప్రభాతవార్త: మండలంలోని తాటి ఆకులగూడెం అంతరాష్ట్ర రవాణా చెక్ పోస్ట్ పై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడి చేశారు. శుక్రవారం అర్ధరాత్రి నుండి శనివారం ఉదయం 11 గంటల వరకు తనిఖీలు నిర్వహించినట్లు ఏసీబీ డీఎస్పీ శరత్ బాబు తెలిపారు. తనిఖీ సమయంలో విధుల్లో ఉన్న ఏ ఎం వి ఐ కళ్యాణి వద్ద అనధికారికంగా ఉన్న రూ 29,550 గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా అక్కడే విధుల్లో ఉన్న ప్రైవేటు వ్యక్తి నుండి మరో రూ. 1.63 లక్షలు స్వాధీనం



చేసుకున్నామని తెలిపారు. కళ్యాణి తో పాటు ప్రైవేట్ వ్యక్తిని అరెస్టు చేసి ఏలూరు తరలించామని అన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐలు, జంగారెడ్డిగూడెం ఆర్టిఓ ఎండి మధని పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న దివంగత నేత వైఎస్ఆర్
### –ఏలూరులో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**ప్రభాతవార్త–ఏలూరు :** మహానేత డా.వైయస్ రాజశేఖరరెడ్డి సుస్థిర పాలనతో ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే ఆళ్ల నాని గారు పేర్కొన్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాల ద్వారా పేదల జీవన ప్రమాణాల స్థాయిలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన నేత వైఎస్సార్ అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సుపరిపాలన అందించిన నాయకుడు వైఎస్సార్ అని, ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. వైఎస్సార్ ఆశయాలే స్ఫూర్తిగా వైఎస్ఆర్సీపీ ఆవిర్భవించిందని, వైఎస్సార్ ఆశయాలను ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నారని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం వైసీపీ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందని, సంక్షేమ పథకాల అమలు ద్వారా రాష్ట్రంలో అభివృద్ధిలో మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. ప్రజలఅండతో మరింత ఉత్సాహంతో ప్రజా సేవకు పునరంకితం అవుతామన్నారు.





తొలుత సెయింట్ ఆన్స్, మరియు వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలనాని పాల్గొని భారీ కేకును కట్ చేసి రక్తదాన శిబిరాన్ని నాని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు గుడిదేశీ శ్రీనివాస్, ఎన్ సుధీర్ బాబు, కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలపల్లిలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం

మొగల్తూరు జూలై 8 ప్రభాతవార్త :మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న తోట మల్లికార్జున గారి ఆవరణలో శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు పాల్గొని మాట్లాడారు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో దిశా నిర్దేశం చేసి పార్టీ యొక్క సందేశాలు వివరించి రోజు రోజుకూ నరసాపురం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ బలపడుతుందన్నారు ప్రతి నాయకుడు కార్యకర్తలు కష్టపడి పార్టీను గెలిపించి విజయం పతాకాన్ని ఎగురవెయ్యలన్నారు ఈ సమావేశానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, జోగి పండు అడ్డాల బాబ్జి, కొల్లాటి బాలకృష్ణ, ములస్వామి పెంటయ్య, బస్వాని ఏడుకొండలు, భోగరాజు, పాలరాంబాబు, జక్కం శివన్నారాయణ, డియస్, మామిడి శెట్టి సత్యనారాయణ, మాల్లడి మూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మోడీ గ్రామంలో పోస్టర్స్ ఫెలోషిప్ 6వ వార్షికోత్సవం



మొగల్తూరు జూలై 8 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో మండల రాజధాని పోస్టర్స్ ఫెలోషిప్ 6 వ వార్షికోత్సవ సహస కృతజ్ఞత కూడిక కార్యక్రమం సందర్భంగా శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు ను మండల పోస్టర్స్ అందరూ కలిసి ఎమ్మెల్యేకు సత్కరించారు ముందుగా ఆయనకు పార్దన చేసి మెడలో పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల పోస్టర్స్, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలు



పెనుమంట్ర, జులై-08, ప్రభాతవార్త: మండలం లోని మార్టేరు కూడలిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథరాజు కు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆయన వైకాపాశ్రేణులతో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి వృద్ధులకు బ్రెడ్, స్వీట్స్ దుప్పట్లను అందించారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ నిత్యం ప్రజలలో స్థిర స్థాయిగా గుర్తిండిపోయే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఆయనే మన రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన ను ఆదర్శంగా తీసుకుని వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా నవరత్నాల రూపంలో ప్రజలకు చేరువయ్యారని అన్నారు. అనంతరం శరవేగంగా జరుగుతున్న మార్టేరు బస్ షెల్డర్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతర%శీ% నెగ్గిపూడి వైఎస్ఆర్ సీపీ నాయకులు పాలసత్తి రామిరెడ్డి ఎంజి-కార్ ఎలక్ట్రికల్ నూతన వాహనాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమానికి, వివిధ హోదాల ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కర్రి గౌరి సుభాషిణి, ఎంపీపీ కర్రి వాసు రెడ్డి, మార్టేరు సర్పంచ్ మట్ట కుమారి రాము,ఓడూరు సర్పంచ్ బుర్ర రవి కుమార్, వెలగలేరు సొసైటీ ప్రెసిడెంట్ అల్లం భాస్కర రెడ్డి ,ఎంపీటీసీలు కర్రీ అనురాధ, పెనుగొండ లక్ష్మీ, గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి,కర్రీ జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో వైస్సార్ జయంతి వేడుకలు



పెనుమంట్ర, జూలై-08, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంట్ర గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి, నిరుపేదలకు వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ సి చైర్మన్, వెలగల వెంకటరమణ, పెనుమంట్ర మండల ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు రెడ్డి), వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేవేంద్రుడు, ఎంపీటీసీలు గండి రామారావు, చింతపల్లి మంగాదేవి, అడ్వైజరీ కమిటీ చైర్మన్ కొవ్వూరు చిన్నారెడ్డి, ఎన్ రామిరెడ్డి, కె మోహన్ రెడ్డి, టి సాయి నారాయణ రెడ్డి, చిరంజీవి రెడ్డి, గోపిరెడ్డి, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలూరు ఎంపీ శ్రీధర్ బాబుకు సాధికాణాలు ముస్లింలతో ఆత్మీయ పలకరింపు



లింగపాలెం ప్రభాతవార్త జూలై 8.... యు సి సి కి వైసీపీ ప్రభుత్వం పూర్తి వ్యతిరేకం అని ఎంపీ శ్రీధర్ అన్నారు.షాది ఖానా లో ముస్లిం లతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో ఎంపి పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఎంపి కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు మైనారిటిలకు అండగా ఉంటుంది అనీ,యూసి సి కు ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రభుత్వం వ్యతిరేకం అని,పార్లమెంట్ లో యు సి సి కి వ్యతిరేకంగా ఓటు వేస్తామని ఎంపి తెలిపారు. ఎంపీ నిధులతో స్మశాన వాటిక గోడ నిర్మించి నందుకు చింతలపూడి జామియా మసీదు కమిటీ తరు పున కృతజ్ఞతలు తెలిపారు. షాదుఖానాలో డైనింగ్ హాల్ మంజూరు చేయాలనీ కమిటీ తరుపున వినతి అందజేయగ ఎంపీ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ అధ్యక్ష,కార్యదర్శి లు సయ్యద్ రహీమ్,ఎండీ జిలానీ,పెద్దలు ఎండీ అక్బర్,అజాద్,నవాబ్,హజి, ఎంపీపీ డా రాంబాబు, జెడ్పీటీసీ నీరజా,మార్కెట్ కమిటీ చైర్మన్ జానకి రెడ్డి,మాజీ చైర్మన్ మెడవరపు అశోక్, రాజేష్ నాయుడు,సర్పంచ్ రామారావు, బోగా రావు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా ఉంటా
### కొవ్వలి రామ్మోహన్ నాయుడు



మొగల్తూరు జూలై 8 ప్రభాతవార్త : ఇటీవల జరిగిన విద్యుత్ షాక్ తో మృతి చెందిన మొగల్తూరు మండలం మోళ్లపర్ గ్రామానికి చెందిన తిరుమాని వెంకటేశ్వరరావు, బందన నాగరాజుల మృతి చెందడం చాలా బాధాకరం అని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరరావు, నాగరాజు కుటుంబ సభ్యులకు శనివారం రూ 10 వేలు చొప్పున రూ 20 వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా వార్త ప్రతినిధి తో అమెరికా నుండి శార్వాణి లో మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తనవంతు సేవలు అందిస్తున్నానని, మత్స్యకారులకు అన్ని విధాలుగా ఆదుకుంటానని అన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం కూడా అన్ని రకాలుగా ఆదుకోవాలని అన్నారు అనంతరం అంగ్రాజు రామన్న మాట్లాడుతూ కొవ్వలి ఫౌండేషన్ ద్వారా రామ్మోహన్ నాయుడు సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆపదలో ఉన్న వారికి ఆపద్భాందవుడుగా ఆదుకోవడంలో రామ్మోహన్ నాయుడు ముందుండటం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో సత్తినేని సర్వేశ్వరరావు, వాతాడ ఉమా, లక్కు శ్రీను సంకు భాస్కర్ నాయుడు,లేవు పద్మారావు, రేవు పద్మారావు, అంగ్రాజు వెంకటేశ్వరరావు, నంద్యాల బాబు, భూపతీ బాబ్జీ, ముస్కుడి రవి, రాజబాబు, భోగిరెడ్డి ముత్యం, నంద్యాల హనుమంతు, పంజా దినేష్ తదితరులు పాల్గొన్నారు

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం.. రైల్వే ఎడిఈఎన్ శంకర్



భీమవరం జులై 8 ప్రభాతవార్త :రైల్వే ఉపాధి శిక్షణ శిబిరంలో శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో యోగ పోటీలు బహుమతులు ప్రశంసా పత్రాలను అందించే కార్యక్రమాన్ని భీమవరం రైల్వే జంక్షన్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. రైల్వే డివిజనల్ ఇంజనీర్ అందే శంకర్ రామాంజనేయులు మాట్లాడుతూ కోట్లాది అస్తులున్నా అంతస్తులున్నా సంపూర్ణ ఆరోగ్యం లేనిదే ఇవన్నీ శూన్యమని, ప్రాచీన కాలంలో ప్రకృతి సిద్ధమైన ఆహారం తీసుకుంటూ యోగ చేయడం ద్వారా నిండు నూరేళ్ళ ఆరోగ్యంగా జీవించే వారని, ప్రధాన మంత్రి మోది యోగాకు ప్రత్యేక స్థానం కల్పించారని అన్నారు. రైల్వే ఉపాధి శిక్షణ శిబిరంలో ఇటువంటి ఆరోగ్య ప్రదమైన కార్యక్రమాలను నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జంక్షన్ రైల్వే స్టేషన్లో రైల్వే ఉపాధి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారని, శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం ల నుంచి 80 మంది యువతీ యువకులు శిక్షణ పొందుతున్నారని, రైల్వే అధికారుల సహకారంతో యోగ సదస్సు, పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి రోటరీ క్లబ్ సహకారంతో బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించామని తెలిపారు. కార్యక్రమంలో రవి శంకర్ గురుజీ శిష్యులు కలిగోట్ల గోపాలశర్మ, రోటరీ క్లబ్ అధ్యక్షులు గమిని కిషోర్, పూర్వ అధ్యక్షులు సాయి దుర్గప్రసాద్, రోటరీయన్ ప్రసాద్, అష్మక్ లాల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**నిడమర్రు, జులై 8, ప్రభాతవార్త :** భీమడోలు సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం పరిధిలో అంగన్‌వాడీ సహాయకురాలి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రాజెక్టు అధికారిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెలం పేట బీసీ-డీ, ఈతకోటా వారి వీధి ఓసీ, ఆగడాల లంక ఎస్సీ కాలనీ ఎస్సీ, దుద్దేపూడి బీసీ-ఎ, ఉ ంగుటూరు-3 ఓసీ, కైకరం ఓసి దివ్యాంగురాలు, సీతారామపురం ఓసీ, తోకలపల్లి -3 బీసీ-ఈ, పెదనింద్రకొలను-4 ఓసీలకు రిజర్వు కాబడినట్లు వివరించారు. స్థానికులైన వివాహిత మహిళలు మాత్రమే అర్హులుగా పేర్కొన్నారు. 2023 జులై 1వ తేది నాటికి 21 నుంచి 35 ఏళ్ళ లోపు వయస్సు కలిగి, పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు.దివ్యాంగులు తమ పని తాము చేసుకునేలా అంగవైకల్యం కలిగిన వారు అర్హులుగా తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 15వ తేది సాయంత్రం 5 గంటల లోపు భీమడోలు ప్రాజెక్టు కార్యాలయానికి స్వయంగా అందజేయాలని, నిర్ణీత గడువు ముగిసిన తర్వాత అందిన దరఖాస్తులు పరిశీలించబడవని స్పష్టం చేశారు.

## జనహృదయనేత రాజశేఖర్ రెడ్డి...



ఉండి .జులై8. ప్రభాతవార్త : జన హృదయ నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు అన్నారు .నియోజకవర్గ కేంద్రమైన ఉండి లో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శనివారం నిర్వహించారు .రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ప్రధాత ,జనహృదయనేత రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు .రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో స్థిర స్థాయికి నిలిచి ఉంటారని గుర్తు చేశారు .రాజశేఖర్ రెడ్డి ఆసియాలను ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు తీసుకెళు న్నారని తెలిపారు .అనంతరం వృద్ధులకు, వికలాంగులకు ,వితంతువులకు, పారిశుద్ధ్య కార్మికులకు, చీరలు దుప్పట్లు, పండ్లు ,పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రణస్థల మహంకాళి కనకదుర్గ ,ఎంపీపీ ఇందుకురి శ్రీహరి నారాయణరాజు ,గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కమతం సౌజన్య బెనర్జీ ,గొట్టుముక్కల కళ్యాణ వర్మ ,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాటిపర్తి పెద్ద వీరప్ప ,నక్క చెన్నకేశవరావు ,మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయరాజు ,గల బిల్లి అచ్చారావు ,ఏడిద వెంకటేశ్వరరావు ,బడుగు బాలాజీ ,శేషాద్రి శ్రీను ,విజయరత్నం ,ప్రమీల, అనిత ,గుండా బత్తుల సుబ్బారావు ,కరీమేరక శివ నాగరాజు ,రామచంద్రరావు ,చిట్టూరి రత్నం రాజు ,బొచ్చ అచ్చారావు ,ఆకుల పైడియా ,రాయి సతీష్ ,ఎర్ర సుబ్బారావు ,తదితరులు పాల్గొన్నారు .

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైయస్సార్...
## తండ్రికి మించిన తనయుడు ముఖ్యమంత్రి జగన్
### ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం జులై 8 ప్రభాతవార్త :దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆనాడు ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకోవడానికి రాష్ట్రమంతా పాదయాత్ర చేశారని, ఆయన అధికారం చేపట్టిన వెంటనే విద్యుత్ బకాయిలను రద్దుచేసి రైతులకు మేలు చేయడంతో పాటు, పావలా వడ్డీకే బ్యాంకుల ద్వారా రుణాలు అందించి మహిళల ఆర్థిక అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి బడుగు ,బలహీన వర్గాల, పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు ఉన్నత చదువులు చదివే అవకాశాన్ని కల్పించి వారిని ఇంజనీర్లు, డాక్టర్లు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డిదేనని అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసిన రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహాలను కూడా నిర్మించారని అన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ఆనాడు ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో సువర్ణ పాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని ప్రజలు తమ గుండెల్లో చిరస్థాయిగా నింపుకున్నారని అన్నారు. ఆనాడు ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం రాజశేఖర్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేస్తే, నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు అడుగులు ముందుకేసి ప్రజలకు సువర్ణపాలన అందిస్తున్నారని, తండ్రికి మించిన తనయుడుగా ప్రజల్లో పేరు తెచ్చుకున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, తిరిగి నేడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం రాష్ట్రంలో అనేకమంది ఆయన మరణాన్ని తట్టుకోలేక మృతి చెందారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసి ప్రజల్లో రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో రాజన్న పదిలం

చాట్రాయి, జులై 8, ప్రభాతవార్త : ప్రజల గుండెల్లో రాజశేఖర్ రెడ్డి పదిలంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘు చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన చాట్రాయిలో వైయస్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా విశేష సేవలు అందించడం వల్లనే ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారని కొని ఆడారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువును అందించాలనే ఉద్దేశంతోనే ఫీజు రియంబర్స్మెంట్ కార్యక్రమాన్ని తీసుకువచ్చి ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకునేందుకు దోహదపడ్డ మహా నేతా అని చెప్పారు

## నిడమర్రు ఎంఈవో కార్యాలయానికి బీరువా బహూకరణ



**నిడమర్రు, జులై 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నిడమర్రు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి మందలపర్రు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు లలితకుమారి, విశ్రాంత ఉపాధ్యాయుడు జోషిబాబులు రూ.10వేలు విలువైన ఇనుప బీరువాను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఎంఈవో-1 పి.శేషు, ఎంఈవో-2 కె.రాంబాబు, ఉపాధ్యాయ సంఘ నాయకులు నిమ్మల జయప్రకాష్‌నారాయణ, మల్లేశ్వరరావు, రాధాకృష్ణలు అభినందనలు తెలిపారు.

## చలివేంద్రం దాతలను సన్మానించిన ఎమ్మెల్యే



**నిడమర్రు (భీమడోలు), జులై 8, ప్రభాతవార్త :** వేసవి కాలంలో భీమడోలు జంక్షన్‌లో మజ్జిగ, మంచినీరు పంపిణీ చేసినదాతలు రేవడ శ్రీను దంపతులను శనివారం నిడమర్రు మండలం బువ్వనపల్లి క్యాంపు కార్యాలయంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) సన్మానించారు. దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ పాలనలో ఆరోగ్యశ్రీ ద్వారా రేవడ శ్రీను - నాగమణి దంపతులకు గుండె, వెన్నుపూస శస్త్ర చికిత్స చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌కు కృతజ్ఞతగా వేసవిలో మజ్జిగ, మంచినీరు పంపిణీ చేస్తూ వచ్చారు. వారి సేవలను గుర్తించిన ఎమ్మెల్యే వాసుబాబు వైఎస్సార్ జయంతి సందర్భంగా సన్మానించారు. అనంతరం వారికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ స్ఫూర్తి గొప్పది



**నిడమర్రు, జులై 8, ప్రభాతవార్త :** పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన చేసిన దివంగత వైఎస్సార్ స్ఫూర్తి గొప్పదని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. గణపవరం ఇందిరమ్మ కాలనీలో దివంగత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని శనివారం నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్సార్ అందించిన సేవలను కొనియాడారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, స్వీట్లు పంచారు. వైసీపీ మండల అధ్యక్షుడు సంకు సత్యకుమార్, ఉపాధ్యక్షుడు సమయం వీరరాఘవులు, సంకు శేషు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారాహి విజయాత్రకు తరలిరావాలి



**నిడమర్రు (ఉంగుటూరు), జులై 8, ప్రభాతవార్త :** జనసేనాని పవన్ కళ్యాణ్ రెండో దఫా ఏలూరులో ఈ నెల 9వ తేదిన నిర్వహించనున్న వారాహి యాత్ర బహిరంగ సభలో జనసైనికులు, వీరమహిళలు పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పిలుపునిచ్చారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెండో దఫా వారాహి యాత్రను కూడా విజయవంతం చేయాలని కోరారు.

## దోమల నివారణతోనే వ్యాధులు కట్టడి




**నిడమర్రు, జులై 8, ప్రభాతవార్త :** దోమల నివారణతోనే వ్యాధులను కట్టడి చేయవచ్చని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు అన్నారు. శనివారం మండలంలోని పెదనింద్రకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పెదనింద్రకొలను-1 సచివాలయ పరిధిలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలన చేసి, వెక్టార్ కంట్రోల్, హైజీన్ కార్యక్రమాలను తనిఖీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ మురుగు ఉన్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. రాత్రి సమయాల్లో మనుషులపై దాడి చేసి, వ్యాధులకు గురి చేస్తాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి కె.సంజీవ, ఆరోగ్య విస్తరణాధికారి జి.వెంకటేశ్వరరావు, బాలికల సంక్షేమ వసతి గృహ అధికారి పి.కళ్యాణి, గ్రామ ఆరోగ్య కార్యకర్తలు హేమలత, ఆరోగ్య సహాయకులు జి.చంద్రరావు, కె.సత్యనారాయణ, ఆశాలు, వలంటీర్లు పాల్గొన్నారు.

## మార్టేరులో ఘనంగా రైతు దినోత్సవం



పెనుమంట్ర, జూలై-08, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో దివంగత నేత, మాజీ ముఖ్య మంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా "రైతు దినోత్సవం" గోదావరి మండల సహ పరిశోధనా సంచాలకులు డా.ఎం. భరతలక్ష్మి అధ్యక్షత శనివారం ఘనంగా జరిగింది. డా. ఎం.వి. కృష్ణాజీ, ప్రధాన శాస్త్రవేత్త (విస్తరణ విభాగం) సమన్వయకర్త వ్యవహరించారు. ముందుగా సమావేశానికి హాజరైన రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించారు. అనంతరం డా. భరతలక్ష్మి మాట్లాడుతూ. దివంగత నేత డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా జూలై 8 వ తేదీ న "రైతు దినోత్సవం" గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. రైతులకు లబ్ది చేకూర్చడానికి ఆయన ఉచిత విద్యుత్తు, రైతులకు పెట్టుబడి భారం తగ్గించడానికి రుణమాఫీ, విపత్కర పరిస్థితులలో ఇన్పుట్ సబ్సిడీ, పంటలకు నీటి సరఫరా కొరకు భారీ నీటిపారుదల ప్రాజెక్ట నిర్మాణం మొదలైన రైతుకు ఉపయోగకరంగా ఉండే ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. అభ్యుదయ రైతు నెక్కంటి సుబ్బారావు (ఆచంట) మాట్లాడుతూ మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం స్వర్ణోత్సవాల సందర్భంగా "స్వర్ణ" రకాన్ని విడుదల చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమం అనంతరం వివిధ ప్రాంతాలకు చెందిన అభ్యుదయ రైతులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఆచంటకు చెందిన అభ్యుదయ రైతు నెక్కంటి సుబ్బారావు, కె ఎస్ ఎన్ రమేష్ రాజు (గంటి పెదపూడి), నాచుకుంటకు చెందిన రామకృష్ణ రాజు, ఆచంటకు చెందిన వైట్ల గోపి, జడ్డు బద్రీనాథ్ ( గుంపర్రు) తదితర రైతులను సత్కరించారు.

## ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం కావాలి...
### ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్.



భీమవరం జులై 8 ప్రభాతవార్త : ప్రతి మహిళ కూడా ఆర్థికంగా బలోపేతం కావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక త్యాగరాజు భవనంలో మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు తయారుచేసిన వస్తువుల విక్రయాలకు సంబంధించి అర్బన్ మార్కెట్ ను ఏర్పాటు చేశారు. ఈ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి డ్వాక్రా సంఘాలను బలోపేతం చేశారని, పావలా వడ్డీకే రుణాలు ఇచ్చారని, మిగిలిన వడ్డీని ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే ఆ కుటుంబాలు అన్ని విధాలుగా ఉన్నత స్థితికి చేరుకుంటాయని ఆనాడు రాజశేఖరరెడ్డి భావించారని అన్నారు. నేడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ డ్వా క్రా మహిళలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా మహిళలు పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తయారు కావాలని, ఇటువంటి వ్యాపారాలు ద్వారా ఆర్థికంగా రోజువారి డబ్బులు సంపాదించుకోవచ్చు అని అన్నారు. తనకు కూడా వ్యాపారం అంటే చాలా ఇష్టమని ఆయన వెల్లడించారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తూ వారి చేత ఇటువంటి వ్యాపారాలు కూడా చేయిస్తూ ఆర్థిక భరోసాను ఒకపక్క కల్పించడంతో పాటుగా మరో ప్రక్క కుటుంబ అవసరాలకు కూడా ఆదాయం ఉపయోగపడే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. డ్వాక్రా మహిళలు బ్యాంకు రుణాలు తీసుకున్న తర్వాత ఆ డబ్బులను ఫ్రిడ్జ్ ల పైన టీవీల పైన వెచ్చించడం వల్ల ఉపయోగం లేదని, ఇటువంటి వ్యాపారాలను చేసుకోవడం వల్ల ఆదాయం తో పాటు మానసిక ఉల్లాసం కూడా ప్రతి ఒక్కరిలో ఉంటుందని ఆయన అన్నారు. ముందుగా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి వారిని అభినందించారు.

## పశువుల వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రామరాజు ...

ఉండి. జులై 8 ప్రభాతవార్త : వైయస్సార్ పశువుల వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను నియోజకవర్గంలోఉండి లో ఏర్పాటు చేయటం ఎంతో ఆనందదాయకమని స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు .ప్రయోగశాలను ఎమ్మెల్యే రామరాజు శనివారం ప్రారంభించారు . ఈ సందర్భంగా జరిగిన సభకు భీమవరం డివిజనల్ పశు వైద్య సంచాలకులు జవహర్ హుస్సేన్ అధ్యక్షత వహించారు .సభలో రామరాజు మాట్లాడుతూ పాడు రైతులకు ,వివిధ జాతుల పెంపుడు పశువులకు ఈ ప్రయోగశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పాడు రైతులు, పశువుల యజమానులు ఈ ప్రయోగశాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు .జవహర్ హుస్సేన్ మాట్లాడుతూ తమ సిబ్బంది నిరంతరం పశు వైద్య సేవలు అందించడానికి అందుబాటులో ఉంటారన్నారు .ఆకివీడు పశు వైద్య సహాయ సంచాలకులు కే. జనార్ధన్ మాట్లాడుతూ పశువుల రక్తపరీక్షలు, పేడ పరీక్షలు ,గర్భధార పరీక్షలు ఈ ప్రయోగశాలలో



చేయించుకో వచ్చునన్నారు. డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ పశువులు పట్ల రైతులు ఎంత శ్రద్ధ వహిస్తారో అంతే శ్రద్ధగా తమ వైద్య సేవలను కూడా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రణస్థల కనకదుర్గ మహంకాళి, ఎంపీపీ ఇందుకురి శ్రీహరి నారాయణరాజు, గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ ,ఎంపీటీసీలు గిరాడ రమణ, కునుకు శ్రీదేవి,వీరమల్లు సత్యవతి ,టిడిపి మండల అధ్యక్షులు కరిమేరకు నాగరాజు ,డాక్టర్స్ హేమ ,భార్గవ్ సత్య, రాజు, తదితరులు పాల్గొన్నారు .

## దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వై ఎస్ . రాజశేఖర రెడ్డి 74వ జయంతి

నూజివీడు జులై 8 ప్రభాతవార్త: దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వై ఎస్ . రాజశేఖర రెడ్డి 74వ జయంతి వేడుకలను నూజివీడు పట్టణం చిన్నగాంధీబొమ్మవద్ద కేక్ కట్ చేసి,స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే మేకా.వెంకట ప్రతాప్ అప్పారావు.ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ 2014 నుండి అధికారంలో ఉన్న టిడిపి రాష్ట్రానికి నూజివీడు నియోజకవర్గంకి చేసింది రెండు సున్నాలని అభివృద్ధి అంటే 2019 వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి చేసినదని ఆయన అన్నారు. టిడిపి ప్రభుత్వంలో ఎవరికి ఏమీ మేలు జరగలేదని వైయస్సార్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వెళుతున్నాయని ఆయన అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల మన్ననలు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పొందుతున్నారని ప్రజలు కూడా అదే విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి బ్రమరథం పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలు.


పాలకోడేరు :ప్రభాత వార్త ( జులై 8) : పాలకోడేరు మండలం కోరుకొల్లు గ్రామంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంతెన యోగేంద్ర బాబు గారి ఆధ్వర్యంలోచాలా ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి గారి జయంతుని పురస్కరించుకుని, వృద్ధులకు, వికలాంగులకు మరియు అనాథలకు పండ్లు,బ్రెడ్ లో దానం చేశారు. ఈ సందర్భంగా యోగేంద్ర బాబు మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రవేశపెట్టిన అనేక పథకాలను గుర్తు చేసుకున్నారు. అందులో ముఖ్యంగా ఆరోగ్యశ్రీద్వారా ఎంతోమంది నిరుపేదల కుటుంబాలలో



వెలుగు నింపారన్నారు. ఫీజు ఎంబర్స్మెంట్ ద్వారా బడుగు బలహీన వర్గాల వారు ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలోగౌరవంగా జీవిస్తున్నారని, కిలో బియ్యం ఒక రూపాయికే ప్రవేశపెట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారికి దక్కుతుందని ఈ సందర్భంగా యోగేంద్ర బాబు తెలిపారు. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తన తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభ్యున్నత స్థానానికి తీసుకెళ్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొరుకల్లు ఉప సర్పంచ్ చంటి రాజు, మైప గ్రామ పెద్దలు గొట్టుముక్కలతిరుపతి రాజు, కోరుకొల్లు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు మైప గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర రవాణా శాఖ చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడి

జీలుగుమిల్లి, జూలై-08, ప్రభాతవార్త: మండలంలోని తాటి ఆకులగూడెం అంతరాష్ట్ర రవాణా చెక్ పోస్ట్ పై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడి చేశారు. శుక్రవారం అర్ధరాత్రి నుండి శనివారం ఉదయం 11 గంటల వరకు తనిఖీలు నిర్వహించినట్లు ఏసీబీ డీఎస్పీ శరత్ బాబు తెలిపారు. తనిఖీ సమయంలో విధుల్లో ఉన్న ఏ ఎం వి ఐ కళ్యాణి వద్ద అనధికారికంగా ఉన్న రూ 29,550 గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా అక్కడే విధుల్లో ఉన్న ప్రైవేటు వ్యక్తి నుండి మరో రూ. 1.63 లక్షలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కళ్యాణి తో పాటు ప్రైవేట్ వ్యక్తిని అరెస్టు చేసి ఏలూరు తరలించామని అన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు



చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐలు, జంగారెడ్డిగూడెం ఆర్టిఓ ఎండి మథని పాల్గొన్నారు.

## ఏలూర ఎంపీ శ్రీధర్ బాబు లింగపాలెం. టి సి హెచ్ ఆర్ పాలెం. గ్రామాల్లో ప్రారంభోత్సవాలు

లింగపాలెం ప్రభాతవార్త జులై 8.... చింతలపూడి ఎత్తిపోతల పథకం 2024 తర్వాత వైసిపి ప్రభుత్వం రాగానే పూర్తి చేస్తామని సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి తనకు హామీ ఇచ్చారని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు అన్నారు. మండల కేంద్రమైన లింగపాలెం లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొనే ఆయన వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన లింగపాలెం ప్రధాన సెంటర్ లోని కొత్తపల్లి, లింగపాలెం రహదారి 40. లక్షలఎంపీ నిధులతో నిర్మించిన వంతెనను, అదేవిధంగా తోచలక రాయుడుపాలెం లోని పాలవకు సప్లై ఛానల్ 70 లక్షలతో నిర్మించిన ఆయుకట్టును ఆయన ప్రారంభించారు. నీ సప్లై ఛానల్ ద్వారా దిగున ఉన్న 2500 ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువు రైతులు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన పని చేసి చూపిస్తున్నారని అందుగురించి ప్రజలు తనను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తారని అన్నారు మార్కెట్ యార్డ్ చైర్మన్



జగ్గవరపు జానకి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కొటారు మోహన్ రావు, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డ్ వైస్ చైర్మన్ దయ్యాల నవీన్ బాబు స్టేట్, లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, వైసిపి నాయకులు ఇనుగంటి సతీష్ బాబు, కోటగిరి ధీరజ్ కృష్ణ ఇనుగంటి హరీష్ స్థానిక సర్పంచ్ త గరం హేమలత ఎంపీటీసీ భీమిరెడ్డి స్వరూప మోరంపూడి జగన్ ఓబిళ్ళనేని ప్రభాకర్ ఇనుగంటి బుచ్చినాయన భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వారాహి విజయ యాత్రకు ఏలూరులో సర్వం సిద్ధం..

### -మూడు రోజులు పాటు ఏలూరులో వారాహి యాత్రలో పాల్గొన్న పవన్ కళ్యాణ్

ప్రభాతవార్త-ఏలూరు :ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇటీవల కాలంలో వారాహి విజయ యాత్ర తో ప్రజల ముందుకు వస్తున్న పవన్ కళ్యాణ్ తూర్పుగోదావరి జిల్లా మీదుగా పశ్చిమగోదావరి జిల్లాలో ప్రవేశించి విజయవంతంగా తన యాత్ర పూర్తి చేసుకోగా ఏలూరు జిల్లా వాసులను ఆకట్టుకునేందుకు ఈ నెల 9వ తేదీ నుండి ఏలూరులో వారాహి విజయయాత్ర మూడు రోజులపాటు కొనసాగించనున్నారు. ఇందుకు సంబంధించి జనసేన నాయకులు రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. 9వ తేదీ ఉదయం ఏలూరు చేరుకోనున్న పవన్ కళ్యాణ్ కు టోల్గేట్ వద్ద ఘన స్వాగతం పలికేందుకు జనసేన నేతలు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం ఏలూరులోని మినీ బైపాస్ రోడ్ లో గల క్రాంతి కళ్యాణ్ మండపానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ర్యాలీగా చేరుకుంటారు. 9వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ఏలూరులో బహిరంగ సభ లో పవన్ కళ్యాణ్ పాల్గొంటారు. అనంతరం క్రాంతి కళ్యాణ మండపానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. తిరిగి 10వ తేదీ మధ్యాహ్నం 12 గం. జనవాణి కార్యక్రమం, సాయంత్రం 6 గం. ఏలూరు నియోజక వర్గం ముఖ్య నాయకులు, వీర మహిళలతో సమావేశం అవుతారు. అదేవిధంగా 11వ తేదీ ఉదయం దెందులూరు నియోజకవర్గం ముఖ్య నేతలు కార్యకర్తలు వీర మహిళలతో సమావేశం అనంతరం తాడేపల్లిగూడెం బయలుదేరి వెళతారు. పవన్ కళ్యాణ్ ఏలూరు చేరుకొని తిరిగి పశ్చిమగోదావరి జిల్లా చేరుకునే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జనసేన నాయకులు పటిష్ట చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలని గత రెండు రోజుల క్రితం పోలీసులకు జనసేన నేతలు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే ఏలూరు జిల్లాలో అంతగా ప్రాచుర్యంలో లేని జనసేన పార్టీకి పవన్ కళ్యాణ్ యాత్రతో నేతలు, కార్యకర్తలు ఉత్సాహాన్ని నింపుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. మొదట నుండి జనసేన పార్టీకి వెన్నుదన్నుగా తూర్పుగోదావరి జిల్లా తో పాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో డెల్టా ప్రాంతం ప్రముఖ పాత్ర పోషిస్తూ వస్తుంది. అయితే జిల్లాల విభజన అనంతరం డెల్టా ప్రాంతం పశ్చిమగోదావరి జిల్లాకి కేటాయించగా మైదాన, మెట్ట ప్రాంతాలు ఏలూరు జిల్లాలో కలిశాయి. దీంతో జిల్లాల విభజన అనంతరం తొలిసారిగా జనసేన అధినేత హోదాలో పవన్ కళ్యాణ్ ఏలూరు విచ్చేస్తున్నారు. ఈ తరుణంలో తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో లభించిన ఆదరణ ఏలూరు జిల్లాలో లభిస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. వాస్తవానికి ఏలూరు జిల్లాలో వైసిపి టిడిపి పార్టీలు పోటాపోటీగా ముందుకు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు పార్టీల మధ్యన జనసేన పార్టీ తనకంటూ ప్రత్యేకత చాటుకుంటుందా?



లేదా? అనే దానిపై సర్వత్ర చర్చనీయాంసమైంది. వీటితో పాటు ఏలూరు జిల్లాలో ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల్లో వైసిపి తన హవా కొనసాగిస్తుంది. అయితే వైసిపితో పోటీపడేందుకు అదే స్థాయిలో ఈ నియోజకవర్గాల్లో తెలుగుదేశం సైతం శక్తివంచ లేకుండా కృషి చేస్తుంది. ఇంతటి పోటాపోటీ గల నియోజకవర్గాల్లో జిల్లాల విభజన అనంతరం తొలిసారిగా పవన్ కళ్యాణ్ తన వారాహి యాత్ర కొనసాగించనున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ యాత్ర ఇటు ప్రజలను, అటు ఓటర్లను ఏ మేరకు ప్రభావితం చేస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏదేమైనప్పటికీ పవన్ కళ్యాణ్ పర్యటన అనంతరం ఏలూరు జిల్లాలో జనసేన పార్టీ ఏ మేరకు పుంజుకుంటుందనేది వేచి చూడాల్సిందే.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీఎం జగన్ : ఎమ్మెల్యే కొఠారు

ప్రభాతవార్త-ఏలూరు : రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. వైఎస్ఆర్ రైతు దినోత్సవం సందర్భంగా దెందులూరు మండలం గోపన్నపాలెంలో శనివారం ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ దేశానికీ అన్నం పెట్టే రైతన్న సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రైతు భరోసా, పంట రుణాలు, వడ్డీ లేని రుణాలు, ఎరువులు, విత్తనాలు అందించడం, ఉచిత విద్యుత్, ఉచిత పంటల భీమా పథకం వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. రైతులకు అన్నివిధాలా సహాయంగా ఉండే విధంగా గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కేంద్రాల ద్వారా రైతులకు సాగుకు సంబందించిన అన్ని సేవలు అందుతాయన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతీ నియోజకవర్గంలోనూ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నాదని, ఈ ల్యాబ్ ల ద్వారా విత్తనాలు, ఎరువుల నాణ్యతను పరిశీలించి రైతులకు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## చింతలపూడి మండలంలో జరుగు నిరాహార దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

లింగపాలెం (చింతలపూడి )ప్రభాతవార్త జూలై 8... ప్రభాతవార్త రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 11వ తేదీన రాష్ట్ర వ్యాప్త నిరాహార దీక్షలో భాగంగా చింతలపూడి మండలంలో జరుగు నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి దంతా కృష్ణ పిలుపునిచ్చారు ఎండపల్లి గ్రామ రైతు సంఘం సమావేశం మోరంపూడి శ్రీను అధ్యక్షుడు జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న కృష్ణా మాట్లాడుతూ తెలంగాణ తరగతుల్లోనే సాగు రైతులకు కౌలు రైతులకు పదివేల రూపాయలు పెట్టుబడి సాయం ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని ఎరువులు పురుగుమందులపై 90% సబ్సిడీతో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందజేయాలని కౌలు రైతులకు రైతు తో సంబంధం లేకుండా కౌలు కార్డులు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరాహార దీక్షలు భాగంగా ఈనెల 11వ తేదీన



చింతలపూడి లో జరిగే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో జిల్లెల్ల కృష్ణ తక్కిలిపాటి ప్రసాద్ తాడిగడప చెన్నారావు తదితరులు పాల్గొన్నారు

## జులై 10 ,11 తేదీలలో కలెక్టరేట్ల ఎదుట అంగన్వాడీల 36 గంటల ధర్నా గోడపత్రిక ఆవిష్కరణ..

లింగపాలెం (చింతలపూడి) ప్రభాతవార్త జూలై 8....ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్. సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగాఅన్ని కలెక్టరేట్ల వద్దఅంగన్వాడీల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు 36 గంటల ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చింతలపూడి ఐసిడిఎస్ ప్రాజెక్టుకు చెందిన యూనియన్ నాయకులు గోడపత్రిక అవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ గా ఇవ్వాలని,అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయాలని,300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్చాలని,సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని తదితర డిమాండ్లతో 36 గంటల ధర్నా కార్యక్రమం కలెక్టరేట్ల వద్ద జరుగుతున్నదనిప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లు పరిష్కరించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శుల, టీ. మాణిక్యం, జిల్లా నాయకులు బి .జె .ఎన్. జి..సరళ,అరుణ తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరు ఎంపీ శ్రీధర్ బాబుకు షాది ఖానా లో ముస్లింలతో ఆత్మీయ పలకరింపు.

లింగపాలెం ప్రభాతవార్త జూలై 8 :. యు సి సి కి వైసీపీ ప్రభుత్వం పూర్తి వ్యతిరేకం అని ఎంపీ శ్రీధర్ అన్నారు. షాది ఖానా లో ముస్లిం లతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో ఎంపి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎంపి కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు మైనారిటిలకు అండగా ఉంటుంది అనీ,యూసి సి కు ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రభుత్వం వ్యతిరేకం అని,పార్లమెంట్ లో యు సి సి కి వ్యతిరేకంగా ఓటు వేస్తామని ఎంపి తెలిపారు. ఎంపీ నిధులతో స్మశాన వాటిక గోడ నిర్మించి నందుకు చింతలపూడి జామియా మసీదు కమిటీ తరు పున కృతజ్ఞతలు తెలిపారు. షాదుఖానాలో డైనింగ్ హాల్ మంజూరు చేయాలనీ కమిటీ తరుపున వినతి



అందజేయగ ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ అధ్యక్ష,కార్యదర్శి లు సయ్యద్ రహీమ్,ఎండీ జిలానీ, పెద్దలు ఎండీ అక్బర్,అజాద్,నవాబ్,హాజి,

## ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులను కలిసిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు.

పాలకోడేరు :ప్రభాత వార్త( జూలై 7).: హొటల్ గేట్వే విజయవాడలో పొన్నమండ బాలకృష్ణ %ంష ర్% విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ..ఎస్సీ జాతీయ కమిషన్ నెంబర్ శ్రీ అంజుబాల గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న వివిధ ఎస్సీ ఎస్టీ కేసు గురించి ముఖ్యంగా పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామంలో విలువేత బాధితులకు, రావాల్సినటువంటి 110 మంది కామన్యుయేషన్ అలాగే వారికి రావాల్సినటువంటి రాయితీలను విడుదల చేయివిధంగా మాట్లాడటం జరిగింది. అలాగే అకివీడు,కుప్పనపుడి అనుకోడు పేటకు చెందిన మృతుడు బురగా నాగేశ్వరావు గారి కుటుంబానికి ఉద్యోగం మరియు రెండు ఎకరాల భూమి మూడు సెంట్లు స్థలం వారి పిల్లలకు పిజీ దాక ఉచిత విద్య ఇవ్వాలని అలాగే జిల్లాలోని ఎస్సీ ఎస్టీలకురావాలని కోరడం జరిగింది ఆమె వెంట జాతీయ స్టేట్ కమిషన్ మెంబర్ గద్దం సునీల్ కుమార్ గారిని కూడా కలిసి సమస్యలు విన్నపట్టించడం జరిగింది కార్యక్రమంలో జాతీయ దళిత నాయకులు డాక్టర్ కోరం ముసలయ్య గారు తదితరులు పాల్గొన్నారు.



## మొదటి నెంబర్ ప్లాట్ ఫారం పై గూడ్స్ వ్యాగిన్లతో ప్రయాణికుల ఇక్కట్లు

అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ ఫారం పై కొద్ది రోజులుగా గూడ్స్ వ్యాగిన్లు నిలిపివేసి ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు .నిడదవోలు వైపు వెళ్లే రైళ్లు మొదటి ప్లాట్ ఫారం లో ఆగాల్సి ఉండగా వ్యాగిన్ల నిలుపుదల చేసిన కారణంగా రెండో నెంబర్ ప్లాట్ ఫారం పై ఆగటం వలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు .రెండో నెంబర్ ప్లాట్ ఫారంపై విద్యుత్ సదుపాయం లేని కారణంగా రాత్రులందు ప్రయాణికులు ఇబ్బందులు తప్పటం లేదు. రైల్వే అధికారులు స్పందించి మొదటి ప్లాట్ ఫారం పై గల గూడ్స్ వ్యాగిన్లు తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. రెండో నెంబర్ ప్లాటుఫారం పై కనీస సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.




## భారీ వాహనాలను చెక్ పెట్టరా?

చాట్రాయి, జులై 8, ప్రభాతవార్త : అత్యధిక లోడుతో భారీ వాహనాలు చాట్రాయి వైపు తిరుగుతుండగా వాటికి చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యధిక లోడుతో ఈ రోడ్డులో ప్రయాణం చేయకూడదని నిబంధన ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ లోడు లారీల వల్ల రోడ్డు చిత్రమైపోతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు నాలుగు మాసాల క్రితం అధిక లోడుతో ఈ రోడ్లు తిరగటానికి వీలులేదని బ్రేక్ ఇన్స్పెక్టర్ ఆపి వేలాది రూపాయలు ఫైన్ వేసి ఇక తిరగవద్దు అని చెప్పినప్పటికీ మళ్లీ షరా మామూలే అయిపోయింది. భారీ వాహనాలు నిత్యం 50కు పైగా తిరుగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఫైన్ వేసిన మళ్లీ ఎందుకు తిరుగుతున్నాయని అధికారులు అమ్యామ్యాలు తీసుకుని అనుమతులు ఇచ్చారా అని ఆరోపిస్తున్నారు. అధిక లోడుతో పాటు అత్యధిక శబ్దం వచ్చే హారన్లు ఉపయోగించటం వల్ల సెంటర్లో చిన్నపిల్లలు పెద్దలు ఉలిక్కిపడి పోతున్నారు. అవసరం లేకపోయినా హారన్ కొట్టి ప్రజలుకు శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వాహనాలు తిరిగిన తర్వాత రోడ్లన్నీ గుంతలు పడి ఇబ్బందులు పడుతున్నామని పలువురు తెలియజేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే నెంబర్ ప్లేట్లు లేకుండా కూడా తిరుగుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు



స్పందించి ఈ భారీ వాహనాలను ఈ రోడ్లో నిలుపుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

## చేనేత వస్త్ర వ్యాపారులను హింసకు గురిచేసిన వ్యక్తిని శిక్షించాలి

తణుకు , అత్తిలి – ప్రభాత వార్త :ధర్మవరం చేనేత వస్త్ర వ్యాపారుల ను చిత్రహింసలకు గురి చేసిన అవినాష్ ను తక్షణమేహా అరెస్టు చేయాటమే కాకుండా వెంట నే శిక్షించాలని చేనేత నాయకులతో కలిసి మాజీ చేనేత కార్పొరేషన్ చైర్మన్ వావిలాల సరళా దేవి నిరసన కార్యక్రమం చేపట్టి తణుకు తాసిల్దార్ కు వినతిపత్రం అందచేశారు . ఈ సందర్భంగా వావిలాల సరళా దేవి గారు మాట్లాడుతూ బాకీ అడిగి నందుకు అవినాష్ గుప్తా, చేనేత వ్యాపారస్తులు అయిన గిరిరాజు శశి ని,కటకం ఆనంద్ ని తాళ్ళతో కట్టి ,బట్టలు తీసేసి,కర్రలతో కొట్టి హింసిచారని అన్నారు. అవినాష ని నడి రోడ్డు పై శిక్షించాలని అన్నివిధాల నష్టపోయిన చేనేత లకు నష్టపరిహారంగా 20 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈమె తో పాటు చేనేత నాయకులు వావిలాల వెంకట రమేష్, ఆకురాతి శ్రీనివాస, నక్క చంద్ర శేఖర,వావిలాల చిన్న, నక్క సతీష్,కాలుజారి శేఖర్ తదితరుల పాల్గొన్నరు.

## జగనన్న సర్వే కొనసాగుతోంది

తణుకు , అత్తిలి – ప్రభాత వార్త : తణుకు మండలం లో జగనన్న సురక్ష సర్వే నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. వేల్పూరు-3 లో 1808 గృహములుకు 1476 పూర్తయ్యాయని 2054 టోకెన్లు ఇచ్చామని 1702 సర్వీసెస్ అప్లోడ్ చేసామన్నారు దువ్వ-2 లో 1585 గృహములుకు 1288 పూర్తయ్యాయని 802 టోకెన్లు ఇచ్చామని 931 సర్వీసెస్ అప్లోడ్ చేసామన్నారు . వేల్పూరు-4లో 1638 గృహములుకు 944 పూర్తయ్యాయని 703 టోకెన్లు ఇచ్చామని 627 సర్వీసెస్ అప్లోడ్ చేసామన్నారు . లిదువ్వ-3 లో 1 627 గృహములుకు 937 పూర్తయ్యాయని 850 టోకెన్లు ఇచ్చామని 768 సర్వీసెస్ అప్లోడ్ చేసామన్నారు .లిమండపాక-1 లో1629 గృహములుకు 461 పూర్తయ్యాయని 50 టోకెన్లు ఇచ్చామని 50 సర్వీసెస్ అప్లోడ్ చేసామన్నారు .తేతలి-1లో 1397 గృహములుకు 390 పూర్తయ్యాయని 37 టోకెన్లు ఇచ్చామని 23 సర్వీసెస్ అప్లోడ్ చేసామన్నారు

